# వర్తమానసీజన్‌లో పాయింట్ అనే మాటను మూడురూపాలలో స్మృతి లేదా స్వరూపంలోకి తీసుకురావటమే - రక్షణకు సాధనం ... 10-1-94

మాయ యొక్క ఛాయ నుండి రక్షణగా ఉంచేటందుకు లైట్, మైట్ స్వరూపంలో స్థితులు చేసే సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

విశ్వకళ్యాణకారి బాప్‌దాదా తన యొక్క మాస్టర్ విశ్వకళ్యాణకారి పిల్లలందరినీ చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క ఈ బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యం చాలా శ్రేష్టమైనది. ప్రతి ఒక్కరు నెంబర్‌వన్ పురుషార్ధం చేయాలనే లక్ష్యం పెట్టుకుంటూ ముందుకు ఎగురుతూ వెళ్తున్నారు. లక్ష్యం అందరికీ నెంబర్‌వన్‌గా ఉంది కానీ లక్షణాలు నెంబర్‌వారీగా ఉన్నాయి. లక్ష్యం మరియు లక్షణాలు రెండింటిలో తేడా ఎందుకు వస్తుంది? జ్ఞానదాత కూడా ఒకరే, యోగం యొక్క విధి కూడా ఒకటే, దివ్యగుణాలను ధారణ చేసేటందుకు సహజ ప్రత్యక్ష రుజువు అయిన బ్రహ్మాబాబా కూడా ఒక్కరే, సేవాసాధనాలు మరియు సేవా విధిని నేర్పించేవారు కూడా ఒకరే. ముఖ్య విషయం - చదువు మరియు పాలన, రెండింటినీ ఇచ్చేవారు ఒకరే మరియు ఒకే నెంబర్ అయినప్పటికీ ప్రత్యక్షజీవితంలో లక్షణాలు తేడా ఎందుకు వస్తున్నాయి? లక్షణాలు ధారణ చేయటంలో నేను ఏ నెంబర్‌లో ఉన్నాను? అనేది అయితే అందరికీ బాగా తెలుసు. నెంబర్‌వారీ అవ్వడానికి విశేష ఆధారం - పాయింట్ అనే ఒకే మాట. 1. బిందు (పాయింట్) స్వరూపాన్ని అనుభవం చేసుకోవటం 2. ఏ సంకల్పం, మాట లేదా కర్మ అయినా వ్యర్ధం అయితే దానికి బిందువు (పాయింట్) పెట్టడం 3. జ్ఞానం యొక్క, ధారణ యొక్క అనేక పాయింట్స్‌ను మననం చేసి స్వయం పట్ల లేదా సేవ పట్ల కార్యంలో ఉపయోగించటం.

పాయింట్ అనే మాట ఒక్కటే కానీ మూడు రూపాలుగా పాయింట్‌ని సమయానుసారం స్మృతిలోకి, స్వరూపంలోకి తీసుకురావాలి. దీనిలో తేడా వచ్చేస్తుంది. స్మృతి అయితే అందరికీ ఉంటుంది కానీ స్మృతిని స్వరూపంలోకి తీసుకురావటంలో నెంబర్‌వారీ అయిపోతున్నారు. కొన్నిసార్లు బాప్‌దాదా చూస్తుంటే పిల్లలందరు స్మృతిలో చాలా బాగా ఉంటున్నారు. ఇలా అవ్వాలి - అని ఆలోచిస్తూ ఉంటారు కూడా ఇది సత్యం, ఇది అసత్యం అనే జ్ఞానం కూడా ప్రత్యక్షంగా ఉంటుంది. నాలెడ్జ్ ఈజ్ లైట్ (జ్ఞానం అంటే ప్రకాశం), నాలెడ్జ్ ఈజ్ మైట్ (జ్ఞానం అంటే శక్తి) అని అంటారు. ఎక్కడ ప్రకాశం మరియు శక్తి ఉంటాయో అక్కడ ఇలా అవ్వాలి కానీ అవ్వటం లేదు అని అనరు. ఏమి ఆలోచిస్తున్నారంటే - బాప్‌దాదా అయితే ఇలా చెప్తున్నారు, తయారవ్వాలి అనే జ్ఞానం అయితే ఉంది కానీ ఆ సమయంలో నాలో ఏముంది అని కావాలి, కావాలి అనే దానిలోనే ఉండిపోతున్నారు. దీని అర్ధం ఏమిటంటే జ్ఞానాన్ని ప్రకాశం మరియు శక్తి రూపంలో కార్యంలో ఉపయోగించలేకపోతున్నారు. స్మృతి ఉంది కానీ స్వరూపంలో తీసుకువచ్చే శక్తి తక్కువగా ఉంది అని దీనినే అంటారు. ఇది తప్పు-ఇది ఒప్పు, ఇది అంధకారం-ఇది ప్రకాశం, ఇది వ్యర్ధం-ఇది సమర్ధం అనే జ్ఞాన ప్రకాశం ఉన్నప్పుడు, ఇది అంధకారం అని తెలిసి ఉండి కూడా అంధకారంలోనే ఉంటే అటువంటి వారిని జ్ఞాని లేదా తెలివైనవారు అని అంటారా? జ్ఞాని కాదు, మరయితే

Created by Universal Document Converter

ఎవరు? భక్తులా లేక అర్ధ (సగం) జ్ఞానులా? తప్పు అని తెలిసి ఉండి కూడా తప్పు కర్మలకు లేదా సంకల్పాలకు లేదా స్వభావ సంస్కారాలకు వశీభూతం అయిపోతే అటువంటి వారిని ఏమంటారు? వారికి ఏ టైటిల్ ఉండాలి? బాప్‌దాదా సమయం యొక్క వేగాన్ని చూసి పిల్లలందరికీ మాటిమాటికీ ధ్యాస ఇప్పిస్తున్నారు – 'అటెన్షన్' (ధ్యాస) అనే మాటపై డబల్ అండర్‌లైన్ చేయిస్తున్నారు – ప్రకృతి యొక్క తమోగుణిశక్తి మరియు మాయ యొక్క సూక్ష్మ రాయల్ తెలివి యొక్క శక్తి తమ కార్యాన్ని చాలా వేగంగా చేస్తున్నాయి మరియు చేస్తూ ఉంటాయి. ప్రకృతి యొక్క వికారరూపాన్ని తెలుసుకోవటం సహజమే కానీ రకరకాల వికార అలజడులలో అచంచలంగా ఉండటం – దీనిపై చాలా ధ్యాస ఉండాలి. మాయ యొక్క అతిసూక్ష్మ స్వరూపాలను తెలుసుకోవటంలో కూడా మోసపోతారు. మాయ ఎంత సూక్ష్మ రూపాన్ని ధరిస్తుందంటే అసత్యాన్ని సత్యంగా అనుభవం చేయిస్తుంది. అది పూర్తిగా అసత్యం కానీ బుద్ధిని ఎలా మార్చేస్తుందంటే సత్యమైన తెలివిని, అనుభూతి శక్తిని మాయం చేసేస్తుంది. గారడీ మంత్రానికి ఎలా అయితే పరవశం అయిపోతారో అలాగే అనుభూతి శక్తిని మాయం చేసే రాయల్‌మాయ సత్యాన్ని అర్ధం చేసుకోనివ్వదు. అవ్వడానికి అది పూర్తిగా అసత్యం కానీ మాయ యొక్క ఛాయకు వశీభూతం అయిపోయిన కారణంగా అసత్యాన్ని సత్యంగా భావిస్తారు మరియు దానిని ఋజువు చేయడానికి మాయా సుప్రీంకోర్ట్ యొక్క న్యాయవాదులుగా అయిపోతారు. న్యాయవాదులు ఏమి చేస్తారు? అసత్యాన్ని సత్యంగా ఋజువు చేయటంలో తెలివైనవారిగా ఉంటారు. సత్యాన్ని సత్యంగా ఋజువు చేయటంలోను ఉంటారు కానీ అసత్యాన్ని సత్యంగా ఋజువు చేయటంలో తెలివైనవారిగా ఉంటారు, రెండింటిలో తెలివైనవారిగా ఉంటారు. అందువలన బాప్‌దాదా ' ధ్యాస ' అనేమాటపై అండర్‌లైన్ చేయిస్తున్నారు. అనుభూతి శక్తిని పరివర్తన చేసే సూక్ష్మ రూప మాయా ఛాయ నుండి స్వయం రక్షణగా ఉండండి. ఎందుకంటే మాయ విశేషంగా ఈ స్వరూపంలోనే తన కార్యం చేస్తుంది. అర్ధమైందా? ఇప్పుడు ఏమి చేస్తారు? కేర్‌ఫుల్‌గా (జాగ్రత్తగా) ఉండాలి. ఒకవేళ ఎవరైనా విశేషాత్మలు సైగ చేస్తే మాయ యొక్క ఈ ఛాయ నుండి మంచిగా తొలగి బాబా యొక్క ఛత్రఛాయలో స్వయాన్ని మరియు విశేషంగా మనస్సు, బుద్ధిని ఈ ఛత్రఛాయలోకి తీసుకురండి. ఎందుకంటే మనస్సులో అశుభ భావం మరియు భావనను కలిగించే రూపంలో మాయ యొక్క ప్రభావం విశేషంగా నడుస్తుంది, బుద్ధిలో యదార్ధ అనుభూతిని సమాప్తి చేసే కార్యం మాయ ద్వారా ఇప్పుడు విశేషంగా జరుగుతుంది. ప్రకృతికి కూడా సీజన్స్ (ఋతువులు) ఉంటాయి కదా! ఆయా సీజన్‌ల నుండి రక్షించుకోవడానికి వాటి అనుసారంగా విశేష ధ్యాస పెట్టుకుంటారు. అంటే వర్షాకాలం వస్తే గొడుగు, రెయిన్‌కోట్ మొదలైన వాటి గురించి ధ్యాస పెట్టుకుంటారు, చలికాలం వస్తే వేడినిచ్చే దుస్తుల గురించి ధ్యాస పెట్టుకుంటారు కదా! అదేవిధంగా మనస్సు మరియు బుద్ధిపై కూడా ఈ మాయా ప్రభావం పడకూడదు – దీని కొరకు మొదట రక్షణా సాధనాన్ని పొందండి. ఆ విశేష రక్షణా సాధనం చాలా సహజమైనది, ఇంతకు ముందు కూడా చెప్పాను – 'పాయింట్' అనే ఒకే మాట. సహజమే కదా! పెద్దగా ఏమీ చెప్పలేదు. అంటూ ఉంటారు – అవును, నేను ఆత్మను, బిందుస్వరూపాన్ని అని కానీ దానిలో స్థిరం అవ్వటంలేదు. పెట్టాలనుకునేది బిందువు కానీ ప్రశ్నార్ధకం లేదా ఆశ్చర్యార్ధకం పడిపోతుంది. బిందువు పెట్టడం సహజమా లేదా ఆశ్చర్యార్ధకం, ప్రశ్నార్ధకం పెట్టడం సహజమా? ఏది సహజం? బిందువు పెట్టడం సహజం కదా! మరలా ప్రశ్నార్ధకంలోకి,

Created by Universal Document Converter

ఆశ్చర్యార్ధకంలోకి ఎందుకు వెళ్ళిపోతున్నారు? ఈ విధిని అనుసరించండి. ఇప్పుడు ఇది అసత్యం యొక్క సీజన్, మరియు సత్యం రుజువు రుజువు అయ్యే సీజన్ కానీ అసత్యం అనేది సత్యం కంటే కూడా స్పష్టంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. ఈరోజుల్లో ఫ్యాషన్ కదా - అసత్య వస్తువులు ఎంత ఆకర్షణీయంగా ఉంటున్నాయి! వాటి ముందు సత్యమైనవాటి విలువ తగ్గిపోతుంది. స్వచ్ఛమైన వెండి చూడండి మరియు తెల్ల వెండి (వైట్ సిల్వర్) చూడండి, ఏది బావుందనిపిస్తుంది? సత్యమైన వెండి నల్లగా అయిపోతుంది మరియు తెల్ల వెండి సదా మెరుస్తూ ఉంటుంది. అప్పుడు తెల్ల వెండి ఆకర్షిస్తుందా లేదా స్వచ్ఛమైనది ఆకర్షిస్తుందా? కనుక ఈ సీజన్‌ని గ్రహించండి, మాయా స్వరూపాన్ని తెలుసుకోండి, ప్రకృతి యొక్క భిన్న భిన్న తమోగుణి రంగుల్ని తెలుసుకోండి. 1. తెలుసుకోవటం 2. గ్రహించటం. చాలా తెలుసుకుంటున్నారు కానీ గ్రహించడంలో అప్పుడప్పుడు పొరపాటు చేస్తున్నారు, అప్పుడప్పుడు సరిగ్గా చేస్తున్నారు. ఇప్పుడేమి చేస్తారు? రక్షణగా ఉంటారు కదా! మేము అర్ధం చేసుకోలేదు, ఇలా కూడా ఉంటుందా?...అని అనకండి. ఇలా అవునా! ఉంటుందా! ఇవేమీ నడవవు. ఇప్పుడు అయితే బాబా కొద్దికొద్దిగా దయ చూపిస్తున్నారు, అడుగు వేయిస్తున్నారు. కానీ తర్వాత ఏమి జరిగిందంటే, ఎందుకు జరిగిందంటే... ఇలాంటివి ఏమీ వినరు. ఇలా కాదు, అలా... ఇలాంటి వాదనలు వినరు. న్యాయమూర్తి అవ్వండి, మాయ యొక్క న్యాయవాదులుగా అవ్వకండి. వాదించేటప్పుడు చాలా మజా వస్తుంది. అందరూ అనుభవీలే కదా! అనుభవం ఉంటుంది కదా! వినీ వినీ సాక్షి అయ్యి హర్షిస్తూ ఉన్నారు. బాగా అర్ధం అయ్యిందా? పాండవులు, శక్తులు అర్ధమైందా? టీచర్స్, అర్ధమైందా? అందరు అవును, అర్ధమైంది అంటున్నారు, అవును అంటున్నట్లుగా ఫోటో తీస్తున్నారు. మూడవ సీజన్ - విశేషంగా బలహీన స్వభావ, సంస్కారాలు, సంబంధ, సంపర్కాలలోకి రావటం. దీని యొక్క విస్తారం కూడా చాలా పెద్దది. అది ఈరోజు చెప్పను. కొంతమంది పిల్లలు అంటున్నారు - మొదట్లో లేదు, ఇప్పుడు ఏమైందో తెలియటంలేదు అంటున్నారు. ఈ సంస్కారం నాలో ఉండేది కాదు, ఇప్పుడు వచ్చేసింది అని. దీనికి కారణం మరియు విధి యొక్క విస్తారం మరలా ఎప్పుడైనా చెప్తాను. మంచిది.

బాప్‌దాదా యొక్క మహావాక్యాలు వినే మరియు ధారణ చేసే నలువైపుల ఉన్న ఛాత్రకులకు, అన్ని సబ్జక్టులను స్మృతితో పాటు స్వరూపంలోకి తీసుకువచ్చే సమీప ఆత్మలకు, సదా జ్ఞానం యొక్క ప్రతి విషయాన్ని లైట్ మరియు మైట్ స్వరూపంగా కార్యంలో ఉపయోగించే శ్రేష్టాత్మలకు, సదా లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకునే జ్ఞాని ఆత్మలైన బాబా పిల్లలకు, సదా బాబా యొక్క ఛత్రఛాయలో ఉండేవారికి, మాయ యొక్క ఛాయ నుండి రక్షణగా ఉండేవారికి, తెలుసుకోవటం మరియు గ్రహించడం రెండింటి విశేషతలను జీవితంలోకి తీసుకువచ్చే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# బ్రాహ్మణ జన్మ యొక్క ఆది వరదానం – స్నేహశక్తి ... 18-1-94

## స్నేహశక్తి యొక్క వరదానం ద్వారా అసంభవాన్ని సంభవం చేయించే స్నేహసాగరుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలందరి యొక్క స్నేహపూర్వక స్మృతులు సమర్ధ బాప్‌దాదా వద్దకు స్నేహసాగరం వలె చేరుకున్నాయి. ప్రతి ఒక్క బిడ్డ మనస్సులో మనోభిరాముడు ఇమిడి ఉన్నారు మరియు మనోభిరాముని మనస్సులో స్నేహి పిల్లలందరు ఇమిడి ఉన్నారు. స్నేహం చాలా గొప్ప శక్తి.

స్నేహశక్తి కష్టాన్ని సహజం చేస్తుంది. ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ ఉండదు. శ్రమ మనోరంజనంగా అయిపోతుంది. శ్రమ ఆటగా అనిపిస్తుంది.

స్నేహశక్తి దేహం మరియు దేహప్రపంచాన్ని సెకనులో మరిపింపచేస్తుంది. స్నేహంలో ఏది మర్చిపోవాలనుకుంటే అది మర్చిపోగలరు, ఏది స్మృతి చేయాలనుకుంటే దానిలో లీనం అయిపోతారు.

స్నేహశక్తి సహజ సమర్పణ చేయిస్తుంది.

స్నేహశక్తి బాబా సమానంగా తయారు చేస్తుంది.

స్నేహం ప్రతి సమయం పరమాత్మ తోడుని అనుభవం చేయిస్తుంది.

స్నేహం సదా స్వయంపై బాబా ఆశీర్వాదాల చేయి ఛత్రఛాయ సమానంగా అనుభవం చేయిస్తుంది.

స్నేహం అసంభవాన్ని ఎంత సహజంగా సంభవం చేస్తుందంటే ఆ కార్యం జరిగి తీరుతుంది.

స్నేహం ప్రతి సమయం నిశ్చింతస్థితిని అనుభవం చేయిస్తుంది.

స్నేహం ప్రతి కర్మలో విజయం యొక్క నిశ్చితస్థితిని అనుభవం చేయిస్తుంది.

ఈవిధంగా స్నేహశక్తిని అనుభవం చేసుకుంటున్నారు కదా? బాప్‌దాదాకి తెలుసు – అనేక జన్మలు అనేకరకాలుగా శ్రమ చేసి అలసిపోయిన ఆత్మలుగా ఉన్నారు. రకరకాల బంధనాలలో బంధీ అయిన ఆత్మలు కనుక శ్రమ చేస్తూ ఉన్నారు. అందువలన ఆ శ్రమ నుండి ముక్తులు అయ్యేటందుకు బాప్‌దాదా సహజవిధిని అనగా స్నేహశక్తిని పిల్లలందరికీ వరదానంగా ఇస్తున్నారు. మీ బ్రాహ్మణజీవితం యొక్క ఆదిసమయాన్ని స్మృతి చేస్కోండి. జన్మతోనే స్నేహశక్తియే అందరికీ క్రొత్తజీవితాన్ని ఇచ్చింది. స్నేహం యొక్క అనుభూతి కోసం శ్రమించారా? శ్రమ చేయవలసి వచ్చిందా? సహజంగా అనుభవం చేసుకున్నారు కదా! కనుక ఈ ఆది జన్మ యొక్క అనుభూతియే వరదానం. ప్రేమలోనే లీనమైపోయారు. ఈ స్నేహ వరదానాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. శ్రమ చేయవలసిన సమయంలో ఈ వరదానం ద్వారా శ్రమను పరివర్తన చేసుకోగలరు. పిల్లలు శ్రమను అనుభవం చేసుకోవటం బాప్‌దాదాకి ఇష్టమనిపించదు. స్నేహశక్తి యొక్క విస్మృతియే శ్రమను అనుభవం చేయిస్తుంది.ఎంత పెద్ద ఎటువంటి పరిస్థితి అయినా కానీ ప్రేమతో,స్నేహంతో పరిస్థితి రూపీ పర్వతం కూడా పరివర్తన అయ్యి నీరు వలె తేలికగా అయిపోతుంది, రాయిని కూడా నీరుగా చేసుకోగలరు. మాయ ఎంత విరాట్రూపంతో, సూక్ష్మరూపంలో ఎదుర్కొన్నా సెకనులో

Created by Universal Document Converter

స్నేహసాగరంలో ఇమిడిపోండి అప్పుడు ఎదుర్కునే మాయాశక్తి కూడా సమాప్తి అయిపోతుంది. మీ ఇముడ్చుకునేశక్తి ఛూ మంత్రంగా కాదు కానీ శివమంత్రం అయిపోతుంది. అందరి దగ్గర శివమంత్రం యొక్క శక్తి ఉంది కదా లేక పోగొట్టుకుంటున్నారా? శివుని స్నేహంలో లీనం అయిపోండి కేవలం మునకలు వేసి వచ్చేయకండి. మధురమైన బాబా! ప్రియమైన బాబా! అని కొద్ది సమయం స్మృతిలో ఉంటున్నారు అంటే మునకలు వేసి మరలా తిరిగి వచ్చేస్తున్నారు అప్పుడు మాయా దృష్టి పడుతుంది. లీనం అయిపోతే మాయా దృష్టి నుండి దూరం అవుతారు. మరేమీ రాకపోయినా కానీ జన్మ యొక్క వరదానమైన స్నేహశక్తిలో ఇమిడిపోండి, లీనం అయిపోవటం రావటంలేదా? స్నేహం అయితే సహజమే కదా! అందరికీ అనుభవం ఉంది కదా! బ్రాహ్మణజీవితంలో ఆత్మికస్నేహం అనుభవం లేనివారు ఎవరైనా ఉన్నారా? ఉన్నారా ఎవరైనా? స్నేహమే సహజయోగం, స్నేహంలో లీనం అయిపోవటమే సంపూర్ణజ్ఞానం. ఈరోజు యొక్క గొప్పతనం కూడా స్నేహమే. అమృతవేళ నుండి విశేషంగా ఏ అలలలో తేలియాడుతున్నారు? బాప్‌దాదా యొక్క స్నేహంలోనే ఈదుతున్నారు కదా! సర్వాత్మలలో ఒక బాబా తప్ప మరేదైనా జ్ఞాపకం ఉందా? సహజస్మృతి ఉంది కదా లేదా శ్రమ చేయవలసి వచ్చిందా? సహజం ఎలా అయ్యింది? స్నేహం కారణంగా సహజం అయ్యింది. మరయితే కేవలం ఈరోజే స్నేహదినమా? సంగమయుగమే పరమాత్ముని స్నేహ యుగం. కనుక యుగం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని స్నేహం యొక్క అనుభూతులను అనుభవం చేసుకోండి. స్నేహసాగరుడు స్నేహం యొక్క వజ్రాలను, ముత్యాలను పళ్ళాలతో నింపి ఇస్తున్నారు. కనుక మిమ్మల్ని మీరు సదా నిండుగా చేసుకోండి. కొద్దిపాటి అనుభవంతో సంతోషపడిపోకండి, సంపన్నంగా అవ్వండి. భవిష్యత్తులో అయితే స్థూల వజ్రాలు, ముత్యాలతో అలంకరించుకుంటారు. పరమాత్ముని ప్రేమ యొక్క వజ్రాల, ముత్యాలు అమూల్యమైనవి. వీటితో సదా అలంకరించబడి ఉండండి. నలువైపుల ఉన్న పిల్లల యొక్క స్మృతి, స్నేహగీతం బాప్‌దాదా సదా వింటూ ఉంటారు. కానీ ఈరోజు విశేషంగా స్నేహస్వరూప పిల్లలకు స్నేహానికి బదులుగా సదా స్నేహీభవ! మరియు సదా స్నేహం యొక్క వరదానం ద్వారా సహజంగా ఎగిరేకళలో ఉండండి అని మరలా విశేషంగా వరదానం ఇస్తున్నారు. ఎలా అయితే చిన్న పిల్లలు ఏదైనా కష్టవిషయం లేదా పరిస్థితి వస్తే తల్లితండ్రుల ఒడికి చేరిపోతారు అలాగే మీరు కూడా సెకనులో స్నేహం యొక్క ఒడిలో ఇమిడిపోండి. అప్పుడు శ్రమ నుండి రక్షించబడతారు. సెకనులో ఎగిరేకళ ద్వారా బాప్‌దాదా దగ్గరికి చేరిపోండి అప్పుడు మాయ ఏ స్వరూపంలో వచ్చినా కానీ దూరం నుండే మిమ్మల్ని తాకలేదు. ఎందుకంటే పరమాత్మ ఛత్రఛాయలో ఉంటే ఆ ఛాయలోకే కాదు, దూరానికి కూడా మాయా ఛాయ పడలేదు. కనుక పిల్లలుగా అవ్వటం అంటే మాయ నుండి రక్షించుకోవటం. పిల్లలుగా అవ్వటం ఇష్టం కదా! పిల్లలుగా అవ్వటం అంటేనే స్నేహంలో ఇమిడిపోవటం. మంచిది.

మనోభిరాముని మనస్సులో ఇమిడిపోయిన నలువైపుల ఉన్న పిల్లలకు, సదా శ్రమను ప్రేమలోకి పరివర్తన చేసుకునే శక్తిశాలి ఆత్మలకు, సదా పరమాత్మ స్నేహం యొక్క సంగమయుగాన్ని మహాన్‌గా అనుభవం చేసుకునే శ్రేష్టాత్మలకు, సదా స్నేహశక్తి ద్వారా బాబా యొక్క తోడు మరియు ఆశీర్వాదాల చేతిని అనుభవం చేసుకుని ఇతరులకు కూడా అనుభవం చేయించే విశేషాత్మలకు, సదా స్నేహసాగరంలో ఇమిడి ఉండే సమాన పిల్లలకుస్నేహసాగరుడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# విశేషత యొక్క సంస్కారమే బ్రాహ్మణుల సంస్కారం, దీనిని స్వతహా స్మృతిస్వరూపంగా చేసుకోండి ... 25-1-94

భాగ్యం యొక్క శ్రేష్ఠరేఖను గీసుకునే కలం ఇచ్చే భాగ్యవిధాత బాబా, భాగ్యవాన్ విశేషాత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా విశ్వంలో తన యొక్క విశేషాత్మలను చూస్తున్నారు. డ్రామానుసారం ఆత్మలైన మీకు ఎంత విశేషమైనపాత్ర నిర్ణయించబడి ఉందో! ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క విశేషతలను చసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డను చూసి ఓహో పిల్లలూ! అనే స్నేహగీతం మనస్సులోకి వస్తుంది. వెనువెంట పిల్లల మనస్సు నుండి ఓహో! ఓహో!! అనే పాట సదా వస్తుందా? అని కూడా చూస్తున్నారు. ప్రతి కర్మలో, ప్రతి అడుగులో, ప్రతి సంకల్పంలో ఈ శ్రేష్ఠఅనుభవం అవుతుందా లేదా అప్పుడప్పుడు అవుతుందా? సాధారణజీవితం నుండి విశేషజీవితం సదా స్వతహాగా ఉంటుందా లేదా స్మృతిలోకి తెచ్చుకోవటం ద్వారా అనుభవం అవుతుందా? జీవితం అంటున్నారు, జీవితం అంటే సదా మరియు స్వతహాగా ఉండేది అని అర్థం. స్మృతిలోకి తీసుకువస్తే అనుభవం చేసుకోవటం, మరియు స్మృతిలోకి తీసుకురాకపోతే విశేష జీవితానికి బదులు సాధారణజీవితాన్ని అనుభవం చేసుకోవటం - ఇది విశేషాత్మలైన మీ విశేషత కాదు. బ్రాహ్మణ జన్మయే విశేషజన్మ. ఎవరి జన్మయే విశేషమో వారి జీవితం కూడా ఎలా ఉంటుంది? విశేషంగా ఉంటుందా లేదా సాధారణంగా ఉంటుందా? బ్రాహ్మణ జన్మ కూడా శ్రేష్ఠం, బ్రాహ్మణ కర్మ కూడా శ్రేష్ఠం, బ్రాహ్మణ ధర్మం కూడా శ్రేష్ఠం.ఎందుకంటే బ్రాహ్మణ జన్మదాత, బ్రాహ్మణ ధర్మస్థాపకులు - సర్వశ్రేష్ఠ పరమాత్మ మరియు ఆది ఆత్మ అయిన బ్రహ్మాబాబా. ఎలా అయితే రచయిత సర్వశ్రేష్ఠమో అలాగే రచన కూడా సర్వశ్రేష్ఠం అంటే విశేషం. బ్రాహ్మణుల కర్మ విశేషమైనది, ఎందుకు? ఎందుకంటే కర్మలో అనుసరించడానికి మీ అందరి ఎదురుగా ఆదిఆత్మ బ్రహ్మాబాబా ఉదాహరణగా ఉన్నారు. కర్మలో సాకార బ్రహ్మాబాబానే అనుసరిస్తున్నారు అందువలన భాగ్యవిధాత అంటే కర్మ ద్వారా భాగ్యరేఖను శ్రేష్ఠంగా చేసేవాడు బ్రహ్మా అని మహిమ చేయబడింది. భాగ్యరేఖను గీసుకునే కలం - కర్మ. శ్రేష్ఠకర్మకు సహజగుర్తు - బ్రహ్మాబాబా. అందువలనే మీరందరు విశేషంగా పురుషార్థం అంటే బాబా సమానంగా అవ్వటం అని వర్ణన చేస్తారు.

ఈ అవ్యక్త సంవత్సరంలో అందరి లక్ష్యం ఏమిటి? నిరాకారి స్థితిలో నిరాకార తండ్రి సమానంగా అశరీరిస్థితిని అనుభవం చేసుకున్నారా? సాకార కర్మలో బ్రహ్మాబాబా సమానంగా అవ్వటంలో నెంబర్‌వారీగా అనుభవం చేసుకున్నారా? కనుక విశేష జీవితానికి ఆధారం - విశేషజన్మ, ధర్మం మరియు శ్రేష్ఠకర్మ. ఎలా అయితే లౌకిక జీవితంలో కూడా ఏ ఆత్మ అయినా రాజకుటుంబంలో రాజకుమారి లేదా రాజకుమారుడుగా జన్మ తీసుకుంటే ఆ జన్మ యొక్క విశేషత కారణంగా వారికి ప్రతి సమయం సదా మరియు స్వతహాగానే నేను రాజకుమారి లేదా కుమారుడను అనే స్మృతి ఉంటుందా లేక మాటిమాటికీ నేను రాజకుమారిని అని స్మృతిలోకి తెచ్చుకుంటారా? సహజంగా గుర్తు ఉంటుంది కదా! దాని కోసం పురుషార్థం చేస్తారా ఏమిటి? తమ అభిరుచి వలన కర్మ ఎంత సాదారణమైనది అయినా కానీ తమ జన్మ యొక్క విశేషతను మర్చిపోతారా? ఆ

Created by Universal Document Converter

స్మృతి స్వతహాగా మరియు సంస్కారంగా అయిపోతుంది. బ్రాహ్మణాత్మలైన మీ సంస్కారం ఏమిటి? విశేషమైనదా లేక సాధారణమైనదా? ఇప్పుడు కూడా కొంతమంది పిల్లలు ఏదైనా సాధారణకర్మ చేసినప్పుడు బాప్‌దాదా ముందు తమని తాము నిర్దోషిగా రుజువు చేసుకునేటందుకు ఏమంటారు? నేను ఈ కర్మ చేయాలి అనుకోలేదు కానీ ఇది నా సంస్కారం అందువలన అలా జరిగిపోయింది అంటారు. నిజానికి ఇలా అనటం లేదా ఆలోచించటం యదార్ధమేనా? నేనెవరు? బ్రాహ్మణజీవితం కలిగినవారు కదా! బ్రాహ్మణ జీవితం కలిగిన ఆత్మ ఇది నా సంస్కారం అని ఆలోచించవచ్చా? ఇలా అనటం సరైనదా? మరయితే ఆ సమయంలో ఎందుకు అంటున్నారు? ఆ సమయంలో బ్రాహ్మణ ఆత్మ మాట్లాడటం లేదు, మాయ మాట్లాడుతుంది అంటే ఈ సాధారణ సంస్కారం లేదా మాయా సంస్కారం స్వతహాగా పనిచేసేస్తుంది కదా అందువలనే అనుకోలేదు కానీ అయిపోయింది అని అంటారు. అలాగే బ్రాహ్మణ సంస్కారం అంటే విశేషత యొక్క సంస్కారం కూడా స్వతహాగా ఉండాలి. స్వతహా వస్తువు సదా ఉంటుంది. విశేషజీవితం యొక్క స్మృతి సంస్కార రూపంలో స్వతహాగా ఉండాలా లేదా అప్పుడప్పుడు మర్చిపోయి అప్పుడప్పుడు స్మృతి చేయాలా? సదా స్మృతిస్వరూపంలో ఉండండి. స్మృతిలోకి తీసుకురావటం కాదు, స్మృతిస్వరూపంగా ఉండాలి. అందువలన బాప్‌దాదా చూస్తున్నారు - సమయాన్ని అనుసరించి అవ్యక్తసంవత్సరం సమాప్తి అయిపోయింది కానీ బాప్‌దాదా సమానంగా స్వయాన్ని సంపన్నం చేసుకున్నారా? ఈ అవ్యక్త సంవత్సరం యొక్క విశేషలక్ష్యం ఏమి పెట్టుకున్నారు - అవ్యక్తంగా అంటే ఫరిస్తా స్వరూపంగా అవ్వాలి మరియు తయారుచేయాలి. అందరు ఇదే లక్ష్యం పెట్టుకున్నారు కదా మరయితే ఫలితం ఏమి వచ్చింది? మిమ్మల్ని మీరు పరిశీలించుకున్నారా? ఫరిస్తా భవ! అనే వరదానం కూడా వరదాత నుండి లభించింది కనుక వరదానం మరియు లక్ష్యం - రెండింటి స్మృతి ద్వారా ఎంత వరకు సఫలతను అనుభవం చేసుకున్నారు? ఈ సూక్ష్మపరిశీలన స్వయంలో చేసుకున్నారా! లేదా అవ్యక్తసంవత్సరం సమాప్తి అయిపోయింది కదా, శక్తిననుసరించి ఏదైతే అనుభవం చేసుకున్నారో డ్రామానుసారం అది సరి అని అనుకుంటున్నారా? సంవత్సర పరివర్తనతో పాటు వెనువెంట స్వపరివర్తన యొక్క వేగం ఎలా ఉంది - ఈ విధితో పరిశీలించుకున్నారా? ఎలా అయితే సంవత్సరం సమాప్తి అయిపోయిందో అలాగే స్వయం లక్ష్యం మరియు లక్షణాలలో సంపన్నంగా అయ్యారా లేదా ఈ సంవత్సరంలో మరికొంత తయారవుతాము అని ఆలోచిస్తున్నారా? సమయం మరియు స్వయం యొక్క వేగం సమానంగా ఉందా? వాస్తవానికి సమయం కంటే స్వయం యొక్క వేగం తీవ్రంగా ఉండాలి ఎందుకంటే సమాప్తి సమయం తీసుకువచ్చేటందుకు విశేషాత్మలైన మీరే నిమిత్తులు. తీవ్రవేగంతో సంవత్సరం అయితే సంపన్నం అయిపోయింది. సంవత్సరం ఎలా అయిపోయిందో తెలిసిందా? కనుక పరిశీలించుకోండి - విశేషాత్మనైన నా యొక్క పరివర్తనా వేగం తీవ్రంగా ఉందా లేదా అప్పుడప్పుడు తీవ్రంగా, అప్పుడప్పుడు మధ్యమంగా ఉందా?

ఫరిస్తా అంటే పాతసంస్కారాలు మరియు పాతప్రపంచంతో సంబంధం ఉండదు. కనుక పరిశీలించుకోండి - పాత ప్రపంచం యొక్క ఏ ఆకర్షణ అయినా అంటే సంబంధ రూపంలో లేదా మీ దేహం యొక్క ఆకర్షణ రూపంలో లేదా ఏ దేహధారి వ్యక్తిపై ఆకర్షణ రూపంలో, ఏ వస్తువుపై అయినా ఆకర్షణ రూపంలో అయినా ఎంత శాతంలో ఉంది? అని. అదేవిధంగా పాతసంస్కారాల ఆకర్షణ సంకల్ప రూపంలో, వృత్తి రూపంలో, వాణీ రూపంలో, సంబంధ,

Created by Universal Document Converter

సంపర్కాలు అంటే కర్మ రూపంలో ఎంత శాతంలో ఉంది?అని. ఫరిస్తా అంటే డబల్‌లైట్. మరయితే నిజమైన లైట్‌స్వరూపం స్మృతి స్వరూపంలో ఎంత వరకు ఉంది? మెనువెంట లైట్ అంటే తేలికతనం, స్వపరివర్తనా పురుషార్ధంలో ఎంత వరకు లైట్ అంటే తేలికగా ఉన్నారు? మనస్సు అంటే సంకల్పశక్తిలో వ్యర్ధాన్ని సమర్ధంలోకి పరివర్తన చేయటంలో అంటే వ్యర్ధ బరువుని తేలిక చేసుకోవటంలో ఎంత వరకు సఫలులు అయ్యారు? ఇదేవిధంగా సమయం వ్యర్ధం మరియు వ్యర్ధసాంగత్యం, వ్యర్ధ వాతావరణం వీటన్నింటిని పరివర్తన చేయటంలో ఎంత వరకు తేలికగా ఉన్నారా? బ్రాహ్మణపరివారం యొక్క సంబంధంలో, సేవాసంబంధంలో ఎంత వరకు తేలికగా ఉన్నారు? దీనినే ఫరిస్తాస్థితి యొక్క తీవ్రవేగవంత స్థితి అని అంటారు. ఈ విధితో పరిశీలించుకోండి మరియు భవిష్యత్తు కొరకు మార్పు అంటే పరివర్తన చేసుకోండి. మీ బ్రాహ్మణజన్మ యొక్క విశేషతను సహజ సంస్కారంగా చేసుకోవాలి; దీనినే సహజపురుషార్ధం అని అంటారు. నేను ఒక విశేషాత్మను అని కేవలం ఈ స్మృతి స్వరూపంలో స్థితులవ్వండి అప్పుడు బాబా సమానంగా అవ్వడాన్ని చాలా సహజంగా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే స్మృతిస్వరూపం నుండి సమర్ధస్వరూపంగా అయిపోతారు. సంవత్సరం అయితే పూర్తి అయిపోయింది. బాప్‌దాదా అయితే ఫలితం చూస్తారు కదా! ఫలితంలో ఎక్కువమంది శక్తిననుసరించి ఉన్నారు మరియు సదా శక్తిశాలిగా అయితే శక్తిననుసరించి ఉన్నవారి కంటే తక్కువమంది ఉన్నారు.

స్మృతిదినోత్సవం కూడా చాలా స్నేహంతో జరుపుకున్నారు. ఇప్పుడు ఎలా అయితే విశేషంగా స్నేహంతో జరుపుకున్నారో అలాగే స్నేహానికి రుజువుగా బాబా సమానంగా స్మృతిస్వరూపంగా అవ్వవలసిందే. విన్నారా ఫలితం? ఇక ముందు ఏమి చేయాలి? శక్తిననుసరించి ఉంటారా లేదా సదా శక్తిస్వరూపంగా ఉంటారా? ఈ సంవత్సరంలో ఎక్కువమంది సదా శక్తిశాలి యొక్క రుజువు ఎంత వరకు ఇస్తారో చూస్తాను? టీచర్స్ ఏమని భావిస్తున్నారు? ఏ వరసలోకి వస్తారు? సదా శక్తిశాలి. అందరి ఫోటో టి.విలో వచ్చేస్తుంది. ఏమైపోయినా కానీ, ఎలాంటి పరిస్థితి వచ్చినా కానీ సదా శక్తిశాలిగా ఉండాలి. ఎవరెవరు ఏ గ్రూప్‌లో వచ్చారో పేర్లు నోట్ అవుతాయి కదా? ఇప్పుడు టీచర్స్ యొక్క సమ్మేళనం జరగనున్నది కదా! అప్పటి వరకు టీచర్స్ అందరి ఫలితం ఎలా ఉంటుంది? ఎవరైతే చేయాలను కుంటారో వారు ఎప్పుడో చేస్తాం అని ఆలోచించరు. ధృడసంకల్పం అంటే ఇప్పుడే అని అర్ధం. సాధారణ సంకల్పం అంటే ఎప్పుడో అవుతాము అని అర్ధం. ఎప్పుడో అనేవారా లేదా ఇప్పుడే అనేవారా? శక్తిసేన చాలా పెద్ద సేన. ఎప్పుడో అనేవారా లేదా ఇప్పుడే అనేవారా? పాండవులు ఏమనుకుంటున్నారు? అందరి పేర్లు నోట్ అవుతున్నాయి. ఇప్పుడు పేర్లు చెప్పటంలేదు చివరికి ఆ సమయం కూడా వస్తుంది అప్పుడు పేర్లు కూడా చెప్తారు. అర్ధమైందా!

అందరి కంటే ఎక్కువమంది ఏ జోన్‌వారు వచ్చారు? పంజాబ్ –ఇండోర్ వారు ఏమి అద్భుతం చూపిస్తారో చూస్తాను! టీచర్స్ కూడా ఎక్కువమంది వస్తున్నారు, సంఖ్య ఎక్కువగా ఉంటే టీచర్స్ కూడా ఎక్కువమంది ఉంటారు. పంజాబ్‌వారు మొదటి నెంబర్ తీసుకుంటారా లేదా రెండవనెంబర్ తీసుకుంటారా? ఇండోర్ వారు కూడా నెంబర్‌వన్ తీసుకుంటారా? కర్ణాటక వారు ఏమి చేస్తారు? ఏ నాటకం చూపిస్తారు? కర్ – నాటక్ అయితే హీరో నాటకాన్ని చూపించాలి, మామూలు నాటకం చూపించటం కాదు. ఇక మహారాష్ట్ర వారైతే మహాన్‌గానే అవుతారు కదా? మరియు యు.పి (ఉత్తరప్రదేశ్) ని ఏమంటారు? యు.పిలో నదులు ఉన్నాయి అంటే యు.పి

Created by Universal Document Converter

వారు పతితులను పావనం చేసేవారు. పావనంగా అవ్వటం మరియు చేయటంలో నెంబర్‌వన్. యు.పి వారు కూడా నెంబర్‌వన్ అవుతారు. ఈ సమయంలో అయితే ఎవరు రెండవనెంబర్ అని అనరు. రాజస్థాన్‌కి అయితే చాలా అదృష్టం. రాజస్థాన్‌లోనే చరిత్రభూమి ఉంది. ముఖ్య కేంద్రం రాజస్థాన్‌లోనే ఉంది కదా! ఎక్కడ ముఖ్య కేంద్రం ఉంటుందో అది ఏమౌతుంది? ముఖ్యస్థానం అవుతుంది కదా! మేము నెంబర్‌వన్ అని అందరు సంతోషంగా చెప్తున్నారు కానీ మరలా అక్కడికి వెళ్ళి ఏం చేయము...చేయలేక పోతున్నాము...అనుకోవటంలేదు కానీ అయిపోతుంది....అని అనకూడదు మరియు ఇలాంటి భాష ఆలోచనలో కూడా రాకూడదు. మంచిది, డబల్‌విదేశీయులు కూడా సేవలో బాగా పరుగు పెడుతున్నారు మరియు పరుగుపందెంలో నెంబర్‌వన్ రావాలి కదా! దేశీయులకు ధైర్యం ఇప్పించడంలో విదేశీయులు మంచిగా నిమిత్తం అయ్యారు. ఇలా ధైర్యం ఇప్పించినందుకు ఎగ్స్ట్రా సహాయం కూడా లభిస్తుంది. అర్థమైందా! దీనిని స్మృతిలో ఉంచుకుని సహజంగా ముందుకు వెళ్ళండి మరియు ముందుకు తీసుకువెళ్ళండి. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ విశేషాత్మలకు, సదా సాకార బ్రహ్మ యొక్క శ్రేష్టకర్మను అనుసరించే కర్మయోగి ఆత్మలకు, సదా విశేషతను సహజ సంస్కారంగా చేసుకునే కోట్లలో కొద్దిమంది ఆత్మలకు, సదా ధృఢ సంకల్పం ద్వారా విశేషజన్మ, ధర్మం మరియు కర్మ యొక్క స్మృతిస్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క విశేషతా సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## త్రికాలదర్శి స్థితి అనే శ్రేష్ట ఆసనం ద్వారా సదా విజయీ అవ్వండి ...1-2-94

**దివ్యబుద్ధి లేదా విశాలబుద్ధి యొక్క వరదానం ఇచ్చే బాప్‌దాదా తన యొక్క మాస్టర్ త్రికాలదర్శి పిల్లలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు త్రికాలదర్శి బాప్‌దాదా తన యొక్క మాస్టర్ త్రికాలదర్శి పిల్లలను చూస్తున్నారు. త్రికాలదర్శిగా అయ్యే సాధనం అయిన దివ్యబుద్ధి యొక్క వరదానాన్ని లేదా బ్రాహ్మణ జన్మ యొక్క విశేష బహుమతి బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు ఇచ్చారు. ఎందుకంటే దివ్యబుద్ధి ద్వారానే బాబాని, స్వయాన్ని మరియు మూడుకాలాలను స్పష్టంగా తెలుసుకోగలరు. దివ్యబుద్ధి లేదా స్మృతి ద్వారానే సర్వశక్తులను ధారణ చేయగలరు. అందువలన మొదటి వరదానం - దివ్యబుద్ధి. ఈ వరదానాన్ని బాప్‌దాదా పిల్లలందరికీ ఇచ్చారు. కానీ ఈ వరదానాన్ని ప్రత్యక్షజీవితంలో నెంబర్‌వారీగా కార్యంలో ఉపయోగిస్తున్నారు. దివ్యబుద్ధి - త్రికాలదర్శి స్థితిని అనుభవం చేయిస్తుంది. నాలుగు సబ్జక్టులను ధారణ చేయడానికి ఆధారం - దివ్యబుద్ధి. నాలుగు సబ్జక్టుల గురించి పిల్లలందరికీ బాగా తెలుసు మరియు వర్ణన కూడా చేస్తున్నారు; కానీ తెలుసుకోవటం, వర్ణన చేయటం అందరికీ వస్తుంది. క్రొత్తవారైనా, పాతవారైనా దీనిలో అందరూ తెలివైనవారే కానీ ధారణ చేయటంలో నెంబర్‌వారీగా అవుతున్నారు. దివ్యబుద్ధి యొక్క విశేషతలు - దివ్యబుద్ధి గల ఆత్మలు ఏ సంకల్పాన్ని అయినా

Created by Universal Document Converter

వారు పతితులను పావనం చేసేవారు. పావనంగా అవ్వటం మరియు చేయటంలో నెంబర్‌వన్. యు.పి వారు కూడా నెంబర్‌వన్ అవుతారు. ఈ సమయంలో అయితే ఎవరు రెండవనెంబర్ అని అనరు. రాజస్థాన్‌కి అయితే చాలా అదృష్టం. రాజస్థాన్‌లోనే చరిత్రభూమి ఉంది. ముఖ్య కేంద్రం రాజస్థాన్‌లోనే ఉంది కదా! ఎక్కడ ముఖ్య కేంద్రం ఉంటుందో అది ఏమౌతుంది? ముఖ్యస్థానం అవుతుంది కదా! మేము నెంబర్‌వన్ అని అందరు సంతోషంగా చెప్తున్నారు కానీ మరలా అక్కడికి వెళ్ళి ఏం చేయము...చేయలేక పోతున్నాము...అనుకోవటంలేదు కానీ అయిపోతుంది....అని అనకూడదు మరియు ఇలాంటి భాష ఆలోచనలో కూడా రాకూడదు. మంచిది, డబల్‌విదేశీయులు కూడా సేవలో బాగా పరుగు పెడుతున్నారు మరియు పరుగుపందెంలో నెంబర్‌వన్ రావాలి కదా! దేశీయులకు ధైర్యం ఇప్పించడంలో విదేశీయులు మంచిగా నిమిత్తం అయ్యారు. ఇలా ధైర్యం ఇప్పించినందుకు ఎగ్స్ట్రా సహాయం కూడా లభిస్తుంది. అర్ధమైందా! దీనిని స్మృతిలో ఉంచుకుని సహజంగా ముందుకు వెళ్ళండి మరియు ముందుకు తీసుకువెళ్ళండి. మంచిది.

**నలువైపుల ఉన్న సర్వ విశేషాత్మలకు, సదా సాకార బ్రహ్మా యొక్క శ్రేష్ఠకర్మను అనుసరించే కర్మయోగి ఆత్మలకు, సదా విశేషతను సహజ సంస్కారంగా చేసుకునే కోట్లలో కొద్దిమంది ఆత్మలకు, సదా ధృఢ సంకల్పం ద్వారా విశేషజన్మ, ధర్మం మరియు కర్మ యొక్క స్మృతిస్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క విశేషతా సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## త్రికాలదర్శి స్థితి అనే శ్రేష్ఠ ఆసనం ద్వారా సదా విజయీ అవ్వండి...1-2-94

**దివ్యబుద్ధి లేదా విశాలబుద్ధి యొక్క వరదానం ఇచ్చే బాప్‌దాదా తన యొక్క మాస్టర్ త్రికాలదర్శి పిల్లలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు త్రికాలదర్శి బాప్‌దాదా తన యొక్క మాస్టర్ త్రికాలదర్శి పిల్లలను చూస్తున్నారు. త్రికాలదర్శిగా అయ్యే సాధనం అయిన దివ్యబుద్ధి యొక్క వరదానాన్ని లేదా బ్రాహ్మణ జన్మ యొక్క విశేష బహుమతి బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకు ఇచ్చారు. ఎందుకంటే దివ్యబుద్ధి ద్వారానే బాబాని, స్వయాన్ని మరియు మూడుకాలాలను స్పష్టంగా తెలుసుకోగలరు. దివ్యబుద్ధి లేదా స్మృతి ద్వారానే సర్వశక్తులను ధారణ చేయగలరు. అందువలన మొదటి వరదానం - దివ్యబుద్ధి. ఈ వరదానాన్ని బాప్‌దాదా పిల్లలందరికీ ఇచ్చారు. కానీ ఈ వరదానాన్ని ప్రత్యక్షజీవితంలో నెంబర్‌వారీగా కార్యంలో ఉపయోగిస్తున్నారు. దివ్యబుద్ధి - త్రికాలదర్శి స్థితిని అనుభవం చేయిస్తుంది. నాలుగు సబ్జక్టులను ధారణ చేయడానికి ఆధారం - దివ్యబుద్ధి. నాలుగు సబ్జక్టుల గురించి పిల్లలందరికీ బాగా తెలుసు మరియు వర్ణన కూడా చేస్తున్నారు; కానీ తెలుసుకోవటం, వర్ణన చేయటం అందరికీ వస్తుంది. క్రొత్తవారైనా, పాతవారైనా దీనిలో అందరూ తెలివైనవారే కానీ ధారణ చేయటంలో నెంబర్‌వారీగా అవుతున్నారు. దివ్యబుద్ధి యొక్క విశేషతలు - దివ్యబుద్ధిగల ఆత్మలు ఏ సంకల్పాన్ని అయినా

Created by Universal Document Converter

కర్మ లేదా వాణీలోకి తీసుకువచ్చే ముందు ప్రతి మాట మరియు కర్మ యొక్క మూడుకాలాలను తెలుసుకుని ప్రత్యక్షంలోకి తీసుకువస్తారు. సాధారణ బుద్ధి గల ఆత్మలు వర్తమానం గురించి స్పష్టంగా తెలుసుకోగలరు కానీ భవిష్యత్తుని మరియు భూతకాలాన్ని స్పష్టంగా తెలుసుకోలేరు. కానీ దివ్యబుద్ధి ఆత్మలకు భవిష్యత్తు మరియు భూతకాలం కూడా వర్తమానం అంతగా స్పష్టంగా ఉంటాయి. మూడుకాలాలు వెనువెంట స్పష్టంగా అనుభవం అవుతాయి. మామూలుగా కూడా అందరూ అంటూ ఉంటారు – ఏది ఆలోచించినా, చేసినా, మాట్లాడినా ముందువెనుక ఆలోచించి, అర్ధంచేసుకుని చేయండి అని. కర్మ చేసే ముందు కర్మ యొక్క పరిణామాన్ని ఎదురుగా ఉంచుకోండి, పరిణామం అంటే భవిష్యత్తు. కనుక మొదటినెంబర్ త్రికాలదర్శిబుద్ధి. త్రికాలదర్శిబుద్ధి గలవారు ఎప్పుడూ అసఫలతను అనుభవం చేసుకోరు. కానీ పిల్లలలో మూడు రకాల బుద్ధి కలిగినవారు ఉన్నారు. 1. సదా త్రికాలదర్శి బుద్ధి 2. అప్పుడప్పుడు త్రికాలదర్శి, అప్పుడప్పుడు ఏకకాలదర్శి 3. సోమరితనపు బుద్ధి, వీరు సదా వర్తమానాన్ని చూస్తూ ఇదే ఆలోచిస్తారు – ఇప్పుడు ఏదైతే జరుగుతుందో లేదా లభిస్తుందో లేదా నడుస్తున్నామో దీనిలో మంచిగా ఉంటే చాలు, భవిష్యత్తు ఏమౌతుందో అని ఆలోచించటం ఎందుకు అనుకుంటారు. కానీ సోమరితన బుద్ధి కారణంగా, ఆది, మధ్య, అంత్యాలను ఆలోచించని కారణంగా సదా సఫలత పొందటంలో మోసపోతారు. కనుక త్రికాలదర్శిబుద్ధి కలిగినవారిగా అవ్వాలి. త్రికాలదర్శిస్థితి ఎటువంటి శ్రేష్టఆసనం అంటే ఈ ఆసనం అంటే స్థితి ద్వారా స్వయం కూడా సదా విజయిగా మరియు ఇతరులకు కూడా విజయిగా అయ్యే శక్తిని లేదా సహయోగాన్ని ఇచ్చేవారిగా కాగలరు. దివ్యబుద్ధి అంటే విశాలబుద్ధి. దివ్యబుద్ధి అంటే బేహద్‌బుద్ధి. కనుక స్వయం యొక్క బుద్ధి ఏ నెంబర్‌లో ఉంది? అనేది పరిశీలించుకోండి. బాప్‌దాదా పిల్లల ఫలితంలో ఏమి చూశారంటే జ్ఞానము, గుణాలు, శక్తుల ఖజానాలు పిల్లలందరి దగ్గర జమ అయ్యి ఉన్నాయి, జమ అయినప్పటికీ నెంబర్‌వారీగా ఎందుకు ఉన్నారు? ఎవరి దగ్గరా ఖజానా జమ అవ్వకుండా లేదు, ఇలా ఎవ్వరూ లేరు. అందరి దగ్గర జమ ఉంది కదా! అయినప్పటికీ నెంబర్‌వారీ ఎందుకు? ఒకవేళ ఎవరినైనా – స్వయం యొక్క జ్ఞానం, బాబా యొక్క జ్ఞానం, చక్రం యొక్క జ్ఞానం, కర్మలగతి యొక్క జ్ఞానం ఉందా? అని అడిగితే అందరి దగ్గర ఉంది. అందరి దగ్గర సర్వశక్తులు ఉన్నాయా లేక కొన్ని ఉండి, కొన్ని లేవా? జ్ఞానంలో అయితే అందరూ ఉంది అన్నారు, కానీ శక్తులు విషయంలో ఉన్నాయి అని ఎందుకు చెప్పటం లేదు? మంచిది, అన్ని గుణాలు ఉన్నాయా? సర్వగుణాలు బుద్ధిలో ఉన్నాయా? బుద్ధిలో జ్ఞానం కూడా ఉంది, శక్తులు కూడా ఉన్నాయి అయినప్పటికీ నెంబర్‌వారీ ఎందుకు? తేడా ఏమి ఉంటుంది? ఖజానాను విధిపూర్వకంగా కార్యంలో ఉపయోగించటం రావటంలేదు, సమయం అయిపోయిన తర్వాత; ఇలా చేసి ఉంటే, ఈ విధి ప్రకారం నడిచి ఉంటే సిద్ధి లభించి ఉండేది అని అనుకుంటున్నారు. సమయాన్ని తెలుసుకోవటం మరియు సమయప్రమాణంగా శక్తులను, గుణాలను లేదా జ్ఞానాన్ని కార్యంలో ఉపయోగించడం – దీనికొరకు దివ్యబుద్ధి యొక్క విశేషత అవసరం. జ్ఞానం యొక్క పాయింట్స్ అయితే చాలా ఆలోచిస్తూ ఉంటారు, వినిపిస్తూ కూడా ఉంటారు, పుస్తకాలు కూడా నిండిపోయి ఉంటాయి, అందరి దగ్గర ఎన్ని డైరీలు ఉన్నాయి, చాలా స్టాక్ అయిపోయింది కదా! బాబా గురించి మహిమ ఉంది కదా – నేనెవరో, ఎలా ఉంటానో అలా నన్ను కోట్లలో కొద్దిమందే తెలుసుకుంటారు అని. తెలుసుకోవటం అయితే అందరూ

Created by Universal Document Converter

తెలుసుకుంటారు కానీ అండర్‌లైన్ విషయమేమిటంటే – ఎవరు, ఎలాంటివారో అలా తెలుసుకోవటంలో తేడా వస్తుంది. అదేవిధంగా ఎటువంటి సమయమో మరియు ఆ సమయానికి జ్ఞానం యొక్క ఏ పాయింట్ లేదా గుణం లేదా శక్తి అవసరమో అలా కార్యంలో ఉపయోగించడంలో తేడా వచ్చేస్తుంది మరియు ఈ తేడా కారణంగానే నెంబర్ తయారవుతుంది. కనుక కారణం అర్థమైందా?

1. సమయానుసారంగా ఉపయోగించే విధిలో తేడా వస్తుంది 2. ఏ కర్మ లేదా సంకల్పాన్ని అయినా త్రికాలదర్శియై చేయటంలేదు అందువలనే నెంబర్ తయారవుతుంది. ఏ సంకల్పం అయినా బుద్ధిలోకి వస్తుందంటే సంకల్పం అనేది బీజం. వాచా మరియు కర్మణా అనేవి బీజం యొక్క విస్తారం, కనుక సంకల్పం అంటే బీజాన్ని త్రికాలదర్శి స్థితిలో స్థితులై పరిశీలించుకోండి మరియు శక్తిశాలిగా చేసుకుంటే వాణి మరియు కర్మలో స్వతహాగానే సహజ సఫలత లభిస్తుంది. సంకల్పాన్ని పరిశీలించుకోవటంలేదు అంటే బీజం శక్తిశాలిగా లేకపోతే వాణీ మరియు కర్మలో కూడా సిద్ధి యొక్క శక్తి ఉండటం లేదు. అందరి లక్ష్యం – సిద్ధిస్వరూపంగా అవ్వాలి అని కానీ సదా సిద్ధిస్వరూపంగా అయ్యే విధి ఏదైతే చెప్పానో దానిని పరిశీలించుకోండి. మధ్యమధ్యలో బుద్ధి సోమరిగా అయిపోతుంది అందువలన అప్పుడప్పుడు సిద్ధిని అనుభవం చేసుకుంటున్నారు మరియు అప్పుడప్పుడు శ్రమను అనుభవం చేసుకుంటున్నారు.

బాప్‌దాదాకి పిల్లలందరిపై ప్రేమకు గుర్తు – పిల్లలందరు సదా సహజంగా సిద్ధి స్వరూపులు అయిపోవాలి అని అనుకుంటారు. మీ జడచిత్రాల ద్వారా భక్తి ఆత్మలు సిద్ధిని పొందుతూ ఉన్నారు, చైతన్యంలో మీరు సిద్ధిస్వరూపులు అయ్యారు కనుకనే జడచిత్రాల ద్వారా కూడా ఇతరాత్మలు సిద్ధిని పొందుతూ ఉన్నారు. ఎవరైతే త్రికాలదర్శిస్థితిలో స్థితులవుతారో, త్రికాలదర్శిస్థితి అంటే సమర్థస్థితి. ఇటువంటి సమర్థస్థితి కలిగినవారు వ్యర్థాన్ని ఎంత సహజంగా సమాప్తి చేస్తారంటే కలలో కూడా వ్యర్థం అనేది సమాప్తి అయిపోతుంది. ఒకవేళ త్రికాలదర్శి బుద్ధి ద్వారా కర్మ చేయకపోతే వ్యర్థం యొక్క బరువు మాటిమాటికీ ఉన్నతనెంబర్‌కి అధికారిగా కానివ్వదు. కనుక దివ్యబుద్ధి యొక్క వరదానాన్ని ప్రతి సమయం కార్యంలో ఉపయోగించండి.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా సైగ చేసారు – జ్ఞాని, యోగి ఆత్మలుగా అయితే అయ్యారు కానీ ఇప్పుడు జ్ఞానాన్ని మరియు యోగాన్ని, శక్తిని ప్రయోగంలోకి తీసుకువచ్చే ప్రయోగశాలి ఆత్మలుగా అవ్వండి. విజ్ఞానశక్తి యొక్క ప్రయోగం కనిపిస్తుంది కదా కానీ విజ్ఞానశక్తి యొక్క ప్రయోగానికి కూడా ముఖ్య ఆధారం ఏమిటి? ఈరోజు విజ్ఞానం ఏవైతే ప్రయోగ సాధనాలు ఇచ్చిందో వాటన్నింటికీ ఆధారం ఏమిటి? విజ్ఞానశక్తి యొక్క ప్రయోగానికి ఆధారం ఏమిటి? ఎక్కువ వాటికి లైట్ (కరెంట్) కావాలి. లైట్ ద్వారానే ప్రయోగం జరుగుతుంది. కంప్యూటర్ అయినా కానీ దేని ఆధారంగా పనిచేస్తుంది? కంప్యూటర్ అనేది ఒక శక్తి కానీ దానికి ఆధారం లైట్ కదా! మీ శాంతిశక్తికి కూడా ఆధారం ఏమిటి? లైట్ కదా! వారు ప్రకృతి యొక్క ఒక్క లైట్ ఆధారంగా అనేక రకాల ప్రయోగాలను ప్రత్యక్షంలో చేసి చూపిస్తున్నారో మీ అవినాశి పరమాత్మ లైట్, ఆత్మిక లైట్ మరియు ప్రత్యక్ష లైట్ స్థితి ఆధారంగా జరగని ప్రయోగం ఏమి ఉంటుంది? మీ స్థితి కూడా లైట్ మరియు మీ స్వరూపం కూడా లైట్. కనుక ఎప్పుడైనా ఏదైనా ప్రయోగం చేయాలనుకున్నప్పుడు మీ ముఖ్య ఆధారాన్ని పరిశీలించుకోండి. ఏ విజ్ఞాన సాధనాన్ని అయినా

Created by Universal Document Converter

ఉపయోగించేటప్పుడు లైట్ ఉందా, లేదా అని పరిశీలించుకుంటారు కదా! అలాగే యోగం యొక్క, శక్తుల యొక్క, గుణాల యొక్క ప్రయోగం చేసేటప్పుడు ముందుగా పరిశీలన చేసుకోండి - ముఖ్య ఆధారమైన ఆత్మికశక్తి, పరమాత్మశక్తి లేదా లైట్‌స్థితి ( తేలికస్థితి) ఉందా? అని. స్థితి మరియు స్వరూపం డబల్‌లైట్‌గా ఉంటే సహజంగా ప్రయోగం యొక్క సఫలతను పొందుతారు. అన్నింటికంటే ముందు ఈ అభ్యాసాన్ని శక్తిశాలిగా చేసుకునేటందుకు మొదట మీపై ప్రయోగం చేసుకుని చూడండి. ప్రతి నెల లేదా ప్రతి 15 రోజులకు ఏదోక విశేషగుణం లేదా ఏదోక విశేష శక్తిని స్వయంలో ప్రయోగించి చూడండి. ఎందుకంటే సంఘటనలో లేదా సంబంధ, సంపర్కాలలో పరీక్షలైతే వస్తూనే ఉంటాయి కనుక మొదట మీపై ప్రయోగం చేసి పరిశీలించుకోండి. ఏ పరీక్ష వచ్చినా, ఏ శక్తి లేదా ఏ గుణం ప్రయోగించాలనే లక్ష్యం పెట్టుకున్నారో దానిలో ఎంత వరకు సఫలత వచ్చింది? మరియు ఎంత సమయంలో సఫలత వచ్చింది? అని చూసుకోండి. విజ్ఞానం యొక్క ప్రయోగం రోజురోజుకి కొద్ది సమయంలో ప్రత్యక్షరూపం యొక్క అనుభవం చేయించడంలో ముందుకి వెళ్తుంది సమయం కూడా తక్కువ చేసుకుంటూ వెళ్తున్నారు. కొద్ది సమయంలో సఫలత ఎక్కువ లభించాలి, విజ్ఞానం వారి యొక్క లక్ష్యం కూడా ఇదే. అలాగే మీరు కూడా ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో దానిలో సమయాన్ని కూడా పరిశీలించుకోండి మరియు సఫలతను కూడా పరిశీలించుకోండి. ఎప్పుడైతే స్వయం పట్ల ప్రయోగంలో సఫలం అవుతారో అప్పుడు ఇతరాత్మల పట్ల ప్రయోగించడం సహజం అవుతుంది మరియు ఎప్పుడైతే స్వయం పట్ల సఫలత అనుభవం చేసుకుంటారో అప్పుడు మీ మనస్సులో ఇతరుల పట్ల ప్రయోగం చేయాలనే ఉత్సాహ, ఉల్లాసాలు స్వతహాగానే పెరుగుతూ ఉంటాయి. ఇతరాత్మల సంబంధ, సంపర్కాలలో స్వయం యొక్క ప్రయోగం ద్వారా ఆ ఆత్మలపై కూడా మీ ప్రయోగం యొక్క ప్రభావం స్వతహాగానే పడుతుంది. ఒక ఉదాహరణ ఎదురుగా పెట్టుకోండి - నేను సహనశక్తిని ప్రయోగించాలి అని మీరు అనుకున్నప్పుడు ఎప్పుడైతే స్వయంలో సహనశక్తిని ప్రయోగిస్తారో అప్పుడు ఏ ఆత్మలైతే మీ సహనశక్తిని చలింపచేయడానికి ప్రయత్నిస్తారో వారు కూడా రక్షించబడతారు కదా, వారి లోపం కూడా తొలగిపోతుంది కదా! చిన్నచిన్న సంఘటనలలో ఉంటారు, సెంటర్స్‌లో ఉంటున్నప్పుడు ఆ సెంటర్స్‌లో చిన్న సంఘటన ఉంటుంది కదా, కనుక మొదట స్వయం పట్ల ప్రయత్నం చేయండి తర్వాత మీ చిన్న సంఘటనలో ప్రయత్నించండి. సంఘటనగా ఏదొక శక్తిని లేదా గుణాన్ని ప్రయోగించే ప్రోగ్రామ్ తయారు చేయండి. దాని ద్వారా ఏమౌతుంది? సంఘటనాశక్తి ద్వారా ఆ గుణం లేదా శక్తి యొక్క వాయు మండలం తయారవుతుంది, ఆ తరంగాలు వ్యాపిస్తాయి అప్పుడు ఆ వాయుమండలం యొక్క ప్రభావం, తరంగాల ప్రభావం అనేకాత్మలపై తప్పక పడుతుంది. ఇలా ప్రయోగశాలి ఆత్మలుగా అవ్వండి. మొదట స్వయంలో సంతుష్టతను అనుభవం చేసుకోండి తర్వాత ఇతరుల పట్ల సహజం అవుతుంది. ఎందుకంటే మీకు విధి వచ్చేస్తుంది. విజ్ఞాన సాధనాలను కూడా మొదట ఉదాహరణ రూపంలో ప్రయోగిస్తారు తర్వాత విశాలరూపంలో ప్రయోగిస్తారు.అలాగే మీరు కూడా మొదట స్వయంపై ఉదాహరణగా ఉపయోగించండి, అప్పుడు ప్రయోగం చేయాలనే ఆసక్తి పెరుగుతుంది మరియు మనస్సు, బుద్ధి దీనిలో బిజీగా ఉంటాయి. అప్పుడిక చిన్నచిన్న విషయాలలో ఏదైతే సమయం, శక్తులు ఉపయోగిస్తున్నారో అవి పొదుపు అవుతాయి కదా! అప్పుడు సహజంగానే అంతర్ముఖీ స్థితి తన వైపు ఆకర్షించుకుంటుంది. ఎందుకంటే దేని యొక్క ప్రయోగం లేదా

Created by Universal Document Converter

ప్రయోగం యొక్క సఫలత స్వతహాగానే ఇతర వైపుల నుండి తొలగిస్తుంది. ఈ ప్రయోగం అయితే అందరూ చేయగలరు కదా లేదా కష్టమా? ఈ సంవత్సరం ప్రయోగశాలి ఆత్మలుగా అవ్వండి. ఏమి చేయాలో అర్థమైందా? ఇలా ప్రతి ఒక్కరు స్వయంలో ప్రయోగం చేయటంలో నిమగ్నమైపోతే ప్రయోగశాలి ఆత్మల సంఘటన ఎంత శక్తిశాలిగా ఉంటుంది! ఆ సంఘటన యొక్క కిరణాలు అంటే తరంగాలు చాలా కార్యాలు చేసి చూపిస్తాయి. దీనిలో కేవలం నేను చేయాల్సిందే అనే ధృఢత కావాలి. ఇతరుల సోమరితనం యొక్క ప్రభావం మనపై పడకూడదు. మీ ధృడత యొక్క ప్రభావం ఇతరులపై పడాలి. ఎందుకంటే ధృడతాశక్తి శ్రేష్టమైనదా లేదా సోమరితనం యొక్క శక్తి శ్రేష్టమైనదా? బాప్‌దాదా యొక్క వరదానం - ఎక్కడ ధృఢత ఉంటుందో అక్కడ సఫలత తప్పక ఉంటుంది. మరయితే ఏవిధంగా అవుతారు? ప్రయోగశాలి, త్రికాలదర్శి ఆసనధారి అవ్వాలి. ఇక మూడవది ఏమి చేస్తారు? ఎలాంటి సమయమో అలాంటి విధి ద్వారా సిద్ధిస్వరూపంగా అవ్వాలి. ఇది ఈ సంవత్సరానికి హోమ్‌వర్క్. ఈ హోమ్‌వర్క్ స్వతహాగానే బాబాకి సమీపంగా తీసుకువస్తుంది, బ్రహ్మాబాబాను చూసారు కదా - ఏదైనా కర్మ చేసేముందు ఆది, మధ్య, అంత్యాలను ఆలోచించి, అర్థం చేసుకుని కర్మ చేసారు మరియు చేయించారు. ఎలా జరిగినా మంచిదే, నడవండి, నడవాల్సిందే... ఇలా సోమరిగా లేరు; కనుక బ్రహ్మాబాబాను అనుసరించండి. అనుసరించడం సహజమే కదా! కాపీ చేయాలి కదా! కాపీ చేసే తెలివైతే ఉంది కదా!

మంచిది, ఈ గ్రూప్ అవకాశం తీసుకునే గ్రూప్. ఎగ్స్ట్రా లాటరీ లభించింది. ఎవరికైతే అకస్మాత్తుగా లాటరీ లభిస్తుందో వారికి చాలా ఎక్కువ సంతోషం ఉంటుంది. ఈ గ్రూప్ లక్కీ గ్రూప్ అయ్యింది కదా! అవకాశం తీసుకునే లక్కీ గ్రూప్. ఇతరులు ఇంకా ఎప్పుడు వెళ్దాము అని ఆలోచిస్తున్నారు కానీ మీరు వచ్చేశారు. ఇప్పుడు డబల్ విదేశీయుల టర్న్ ప్రారంభం అవుతుంది. భారతవాసీయులు తమ లాటరీ తీసుకున్నారు. నలువైపుల డబల్ విదేశీపిల్లలు ఏదైతే రీట్రీట్ యొక్క ప్రోగ్రామ్ తయారుచేసారో దానిలో మంచి శ్రమ చేసారు. విశేష నిమిత్త ఆత్మలను సమీపంగా తీసుకువచ్చే విధి బావుంది. మరియు ఎంతగా ధైర్యం పెట్టుకుని ముందుకు వెళ్తూ ఉన్నారో అంతగా సఫలత అనేది ప్రతి సంవత్సరం శ్రేష్టాతి శ్రేష్టంగా లభిస్తుంది. ఇలా అనుభవం అవుతుంది కదా! ఒకానొక సమయంలో అయితే నిమిత్త విశేషాత్మలతో సంపర్కంలోకి రావటం కూడా కష్టం అనిపించేది కానీ ఇప్పుడేమనిపిస్తుంది? మీరు ఎంత అనుకుంటున్నారో అంత కంటే ఇంకా ఎక్కువ వస్తున్నారు కదా! ఇది ధైర్యానికి ప్రత్యక్షఫలం. భారతదేశంలో కూడా సంపర్కం పెరుగుతుంది. మొదట్లో మీరు ఆహ్వానించడానికి శ్రమ పడేవారు మరియు ఇప్పుడు వారే స్వయం రావడానికి ఆఫర్ చేస్తున్నారు. తేడా వచ్చింది కదా! వారు అంటున్నారు- మేము వెళ్తాము అని మీరు అంటున్నారు - సంఖ్య చాలదు అని. ఇది 'ధైర్యవంతులైన పిల్లలకు బాబా సహాయం చేస్తారు' అనే దానికి ప్రత్యక్షస్వరూపం. మంచిది.

**నలువైపుల ఉన్న మాస్టర్ త్రికాలదర్శి ఆత్మలకు, సదా సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని మరియు సమయప్రమాణంగా ఖజానాలను కార్యంలో ఉపయోగించే దివ్యబుద్ధి గల ఆత్మలకు, సదా అంతర్ముఖత యొక్క ప్రయోగశాలలో ప్రయోగం చేసే ప్రయోగశాలి ఆత్మలకు, సదా ధైర్యం ద్వారా బాబా యొక్క సహాయాన్ని ప్రత్యక్షంగా అనుభవం చేసుకునే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# స్వమానం యొక్క స్మృతి అనే స్విచ్ ఆన్ చేయుటం ద్వారా దేహాభిమానం యొక్క అంధకారం సమాప్తి అయిపోతుంది ... 18-2-94

కిరీటం, సింహాసనం మరియు తిలకం యొక్క స్మృతిని ఇప్పించి ఫరిస్తాస్వరూపంలో స్థితులు చేసే అకాలమూర్తి బాప్‌దాదా తన అకాలసింహాసనాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు అకాలమూర్తి బాబా అకాలసింహాసనాధికారి, విశ్వకళ్యాణ కిరీటధారి, మస్తకంలో మెరిసే బిందువు యొక్క తిలకధారి పిల్లలందరినీ చూస్తున్నారు. ప్రతి ఒక్కరు కిరీటధారులు కూడా, సింహాసనాధికారులు కూడా, అందరి తిలకం కూడా మెరుస్తూ ఉంది. అందరి మస్తకం మధ్యలో ఆత్మ బిందువు నక్షత్రం వలె కనిపిస్తూ ఉంది. మీరందరు కూడా మీ సింహాసనం, కిరీటం మరియు తిలకాన్ని చూసుకుంటున్నారా! సభ అంతా కిరీటధారులుగా, సింహాసనాధికారులుగా మరియు తిలకధారులుగా బాప్‌దాదాకి కనిపిస్తుంది. ఈ అలౌకికసభ, కలియుగి రాజ్యసభ మరియు సత్యయుగి రాజ్యసభ కంటే ఎంత అతీతమైనది మరియు ప్రియమైనది! అటువంటి సభకి అధికారులైన ఆత్మలు ఎంత ప్రియమైనవారు! మీ అందరికీ కూడా మీ ఈ కిరీటం, సింహాసనం మరియు తిలకధారి స్వరూపం ప్రియంగా అనిపిస్తుంది కదా! అకాలసింహాసనాధికారి, అకాలమూర్తి శ్రేష్ఠ ఆత్మను అనే స్థితిలో స్థితులై సింహాసనంపై కూర్చుంటే ఆ స్థితి ఎంత శ్రేష్ఠంగా ఉంటుంది! అందరి శ్రేష్ఠస్థితి యొక్క మెరుపు ముఖాన్ని ఫరిస్తాగా చేస్తుంది. సాధారణ ముఖం కాదు, ఫరిస్తా ముఖం ఉండాలి. ఫరిస్తా ముఖం ఎంత ప్రియమైనది! ఫరిస్తా అందరికీ చాలా ఇష్టమనిపిస్తుంది. ఫరిస్తా అంటే అందరికీ చెందినవారు, ఒకరిద్దరి వారు కాదు. ఫరిస్తా అంటే బేహద్ దృష్టి, బేహద్ వృత్తి, బేహద్ స్థితి కలిగినవారు. ఫరిస్తా అంటే సర్వాత్మలకు పరమాత్మ యొక్క సందేశవాహకం. ఫరిస్తా అంటే సదా ఎగిరేకళలో ఉండేవారు. ఫరిస్తా అంటే సర్వసంబంధాలు ఒకే బాబాతో జోడించేవారు. ఫరిస్తా అంటే డబల్‌లైట్. దేహం మరియు దేహసంబంధాలకు అతీతంగా, తేలికగా ఉంటారు. ఫరిస్తా అంటే స్వయం యొక్క నడవడిక మరియు ముఖం ద్వారా సర్వులను బాబా సమానంగా తయారుచేసేవారు. ఫరిస్తా అంటే సహజంగా మరియు స్వతహాగా అనాది, ఆది సంస్కారాలను ప్రత్యక్షస్వరూపంలో చూపించేవారు. ఫరిస్తా అంటే నిమిత్తభావం, నిర్మానస్వభావం మరియు సర్వులపట్ల కళ్యాణకారి శ్రేష్ఠభావన కలిగినవారు. ఇటువంటి ఫరిస్తాలే కదా? నిశ్చయంతో చెప్పండి - మేము కాకపోతే ఇంకెవరు అవుతారు అని. నిశ్చయం ఉంది కదా! బాప్‌దాదా ఆవిధమైన ఫరిస్తాల సభను చూస్తున్నారు. కేవలం ఈ స్వమానం యొక్క స్మృతిలో ఉండటం ద్వారా దేహాభిమానం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. బాబా చూస్తున్నారు - పిల్లలు దేహాభిమానం వదలడానికి చాలా శ్రమ చేస్తున్నారు. దేహాభిమానం యొక్క ఒక రూపాన్ని వదిలేస్తుంటే రెండవది వస్తుంది, మరలా రెండవది వదిలేస్తుంటే మూడవది వచ్చేస్తుంది. కానీ వదలటం సదా కష్టమనిపిస్తుంది మరియు ధారణ చేయటం సహజమనిపిస్తుంది. కనుక బాప్‌దాదా చెప్తున్నారు - సదా స్వమానంలో ఉండండి. ఎక్కడ స్వమానం ఉంటుందో అక్కడ దేహాభిమానం రాలేదు. వదలడానికి శ్రమ పడకండి కానీ స్వమానంలో స్థితులయ్యే ధ్యాస పెట్టుకోండి. సంగమయుగంలో బాబా ద్వారా ఎన్ని మంచి మంచి స్వమానాలు లభించాయి!

Created by Universal Document Converter

పొందవలసిన అవసరంలేదు, లభించే ఉన్నాయి. మీ స్వమానాల జాబితాను తీయండి. కల్పమంతటిలో ఎన్ని స్వమానాలు, ఎన్ని టైటిల్స్! ఎంత ప్రసిద్ధ ఆత్మలు అయినా కానీ, రాజకీయవేత్తలు అయినా, అభినేతలు అయినా, దర్మాత్మలైనా, మహాన్‌ఆత్మ అయినా కానీ వారి యొక్క టైటిల్స్ లెక్కపెడితే మీ స్వమానాల జాబితా కంటే ఎక్కువ ఉంటాయా? ప్రతి రోజూ ఉదయమే బాప్‌దాదా స్వమానం యొక్క స్మృతి ఇప్పిస్తున్నారు, స్వమానంలో స్థితులు చేస్తున్నారు. రోజూ ఒక క్రొత్త స్వమానాన్ని స్మృతిలో ఉంచుకుంటే స్వమానం ముందు దేహాభిమానం ఎలా తొలగిపోతుందంటే ఎలా అయితే వెలుగుకి చీకటి పారిపోతుందో అలా తొలగిపోతుంది. సమయం పట్టదు, శ్రమ అనిపించదు. మాటిమాటికీ రకరకాలైన దేహాభిమానాలను తొలగించుకోవడానికి ఎందుకు శ్రమ చేస్తున్నారు? స్వమానం యొక్క స్విచ్‌ని ఆన్ చేయటం రావటం లేదా ఏమిటి? ఎంత గాఢమైన నల్లని మేఘాలు సూర్యుని వెలుగుని దాచేసేవి అయినా కానీ మీ దగ్గర స్వతహసిద్ధమైన డైరెక్ట్ పరమాత్మ లైట్ యొక్క కనక్షన్ ఉంది. డైరెక్ట్ లైన్ కదా! లైన్ స్పష్టంగా ఉందా లేదా లీకేజ్ ఉందా? కొంతమందికి లింక్ ఉంటుంది కానీ లీకేజ్ ఉంటుంది. డైరెక్ట్ లైన్ ఎంత శక్తివంతంగా ఉంటుంది! ప్రత్యక్ష కనెక్షన్ ఉందా లేక పరోక్ష కనెక్షన్ ఉందా? అందరికీ డైరెక్ట్ లైన్ ఉంది కదా? అందరికీ డైరెక్ట్ లైన్ లభించిందా? అప్పుడిక ఒక మేఘం ఏమిటి, మేఘాలన్నీ వచ్చేసినా కానీ చీకటి చేయగలవా? స్మృతి అనే స్విచ్‌ని డైరెక్ట్ లైన్‌తో ఆన్ చేస్తే ఎంత లైట్ వస్తుందంటే స్వయం కూడా ప్రకాశంలో ఉంటారు మరియు ఇతరులకు కూడా లైట్‌హౌస్ అయిపోతారు. ఇలా జరుగుతుంది కదా? అనుభవీలే కదా? కానీ అప్పుడప్పుడు అనుభవాన్ని తొలగించేస్తున్నారు. తోడు లభించింది కానీ అప్పుడప్పుడుచ, తోడుగా ఉండడానికి బదులు వేరు అయిపోతున్నారు. శ్రమ అనిపిస్తుందా ఏమిటి? సదా అనిపించడంలేదు కానీ అప్పుడప్పుడు అనిపిస్తుంది. స్విచ్ ఆన్ చేయటం మర్చిపోతున్నారా?వాస్తవానికి మాస్టర్ సర్వశక్తివాన్ అనే ఒక స్వమానం స్మృతి ఉన్నా కూడా శ్రమ ఏమీ ఉండదు. మార్గం శ్రమతో కూడినది కాదు కానీ హైవేకి బదులు సందులలోకి వెళ్ళిపోతున్నారు లేదా గమ్యం యొక్క గుర్తు కంటే ఇంకా ముందుకు వెళ్ళిపోతున్న కారణంగా మరలా తిరిగి రావాల్సిన శ్రమ చేయవలసి వస్తుంది. బాప్‌దాదా సదా తన యొక్క స్నేహం మరియు సహయోగం యొక్క ఒడిలో కూర్చోపెట్టుకుని గమ్యానికి తీసుకువెళ్తున్నారు. ఒడిలో కూర్చుని గమ్యానికి చేరుకోవడానికి శ్రమ ఎందుకు అనిపిస్తుంది? ఒకొక్కసారి స్నేహం మరియు సహయోగం అనే ఒడి నుండి దిగిపోయి మరే ఆకర్షణ అయినా ఆకర్షిస్తే తిరగడానికి వెళ్ళిపోతున్నారు. అప్పుడు అలసిపోతున్నారు కూడా మరియు శ్రమను కూడా అనుభవం చేసుకుంటున్నారు. అయితే ఈ సంవత్సరం ఏం చేస్తారు? శ్రమను సమాప్తి చేయాలి. ప్రేమలో లీనం అయిపోండి, లవలీనమై ప్రతి కార్యం చేయండి. లీనం అయిపోయిన వారికి మరేదీ కనిపించదు, ఆకర్షించదు. అయితే ప్రేమలో ఉంటున్నారా! నాకు బాబాపై ప్రేమ లేదు అనేవారు ఎవరైనా ఉంటారా! అందరికీ ప్రేమ ఉంది కదా! కానీ అప్పుడప్పుడు ప్రేమలో ఉంటున్నారు, అప్పుడప్పుడు ప్రేమలో లీనం అయిపోతున్నారు. మనస్సు, బుద్ధి ద్వారా బాబాతో సర్వ సంబంధాలతో తోడుగా ఉన్నారు, తోడుగా ఉన్నారు మరియు సేవలో కూడా బాబా ప్రతి సమయం తోడు. స్థితిలో కూడా తోడు మరియు సేవలో కూడా తోడు. ఎక్కడ సదా తోడు అయిన బాబా తోడుగా ఉంటారో అక్కడ కష్టం అనేది ఉంటుందా? పరమాత్మ యొక్క సహాయము కష్టాన్ని

Created by Universal Document Converter

సహజం చేసేవారు అని. అటువంటి తండ్రి మీ తోడుగా ఉన్నారు ఇక మీకు కష్టం అనిపిస్తుందా? మరలా కష్టంగా ఎందుకు చేసుకుంటున్నారు?

సర్వసంబంధాలను అన్ని సమయాల అనుసారంగా బాబా ప్రతి బిడ్డకు ఆఫర్ చేస్తున్నారు. ఎలాంటి సమయమో అలాంటి సంబంధంతో వెంట ఉండండి మరియు తోడుగా చేసుకోండి. కొన్ని సమయాలలో సంబంధంతో తోడు చేసుకుంటున్నారు మరియు కొన్ని సమయాలలో తోడుని వదిలేస్తున్నారు. తిరిగి మరలా ఒంటరితనం అనిపిస్తుంది అంటున్నారు. నడుస్తూ నడుస్తూ ఒంటరితనం అనిపిస్తుంది. ఒంటరితనం అనిపించటం వలన ఏమౌతుంది? శ్రేష్టజీవితం సాధారణజీవితంగా అనుభవం అవుతుంది. జీవితం బోర్ అయిపోయింది, కొంచెం మార్పు కావాలి అని అంటున్నారు. ఒకవైపు బాబాని సంతోషపెడుతూ ఉంటారు - మేము కంబైండ్‌స్వరూపం అని. కంబైండ్ ఉన్నవారు ఎప్పుడైనా ఒంటరి వారు అవుతారా? చాలా మంచి మంచి విషయాలు చెప్తారు - బాబా, మేమైతే కంబైండ్ అని. మరలా 15-20 సంవత్సరాలు గడిచిన తర్వాత మార్పు కావాలి, ఒంటరిగా అయిపోయాము అంటారు. మామూలుగా ప్రాపంచికంగా కూడా ఎవరైనా మార్పు కావాలనుకుంటే కొంతమంది సాగరం ఒడ్డుకి వెళ్ళి నిద్రపోతారు, కొంతమంది మనోరంజనంలోకి వెళ్ళిపోతారు, నాట్యం చేస్తారు, కొన్ని పాటల యొక్క మజా జరుపుకుంటారు, కొంతమంది ఎవరొక సాంగత్యాన్ని లేదా సహచరిని తోడుగా తీసుకుంటారు. ఇవే చేస్తారు కదా! ఆట ఆడుతున్నారా? ఆటల ప్రపంచంలోకి, తోటలోకి వెళ్ళిపోతున్నారు. ఇక్కడ జ్ఞానసాగరం యొక్క ఒడ్డు ఉంది అనేది మర్చిపోతున్నారు. ఒకవేళ మీకు సాగరం ఇష్టమనిపిస్తే సాగరుని ఒడ్డున కూర్చోండి. బాబా జ్ఞానసాగరుడు కదా! బాబా మీ తోడు కాదా? బాబాతో మజా రావటంలేదా? బిందువుతో ఏమి ఆనందం వస్తుంది అనుకుంటున్నారా? మిమ్మల్ని అందరినీ సదా సంతోషపరచడానికే బ్రహ్మాబాబా కూడా అవ్యక్తం అయ్యారు. కానీ ఇక్కడైతే సదా తోడు కావాలి కదా! ఎప్పుడైనా మీకు ఒంటరితనం అనుభవం అవుతుంటే ఆ సమయంలో బిందురూపాన్ని జ్ఞాపకం చేయకండి. అది అయితే కష్టంగా ఉంటుంది, బోర్ అనిపిస్తుంది. మీ బ్రాహ్మణజీవితం యొక్క అనేక సమయాలలో కలిగిన రమణీయ అనుభవాల కథలను స్మృతిలోకి తెచ్చుకోండి. అనుభవాల కథల పుస్తకం అందరి దగ్గర ఉంది కదా! ఎప్పుడైనా బోర్‌గా అనిపించినప్పుడు నవలలు చదువుతారు కదా! కనుక మీరు మీ కథల పుస్తకాన్ని తెరవండి మరియు దానిని చదవటంలో బిజీ అయిపోండి. మీ స్వమానాల జాబితాను ఎదురుగా తెచ్చుకోండి, మీ ప్రాప్తుల జాబితాను ఎదురుగా తెచ్చుకోండి. బ్రాహ్మణజీవితం యొక్క విచిత్ర ప్రత్యక్ష కథలను స్మృతిలోకి తెచ్చుకోండి. మార్పు కోసం వార్తాపత్రికలను కూడా ఆధారంగా తీసుకుంటారు కదా అలాగే బ్రాహ్మణ ప్రపంచంలో ఆది నుండి ఇప్పటి వరకు ఎన్ని అలౌకిక వార్తలు చూసారో మరియు విన్నారో! అంటే వార్తాపత్రికలు కూడా మీ దగ్గర ఉన్నాయి కొందరికి పేపర్ చదవకపోతే శాంతి ఉండదు. మీ దగ్గర పేపర్ కూడా ఉంది, పేపర్ చదవండి. నాట్యం మరియు పాటలు గురించి అయితే తెలుసు కదా! అలసట లేకుండా నాట్యం చేస్తారు. మన్మనాభవ అవ్వటమే అన్నింటికంటే గొప్ప మనోరంజనం. ఎందుకంటే సర్వసంబంధాల రసన లేదా అనుభూతులు చేసుకోవటమే మన్మనాభవ. కేవలం తండ్రిరూపంలో లేదా విశేష మూడు రూపాల సంబంధాలతోనే అనుభవం చేసుకోవటం కాదు కానీ సర్వసంబంధాల స్నేహాన్ని అనుభవం చేసుకోగలరు. సంబంధాల స్మృతి అయితే చేస్తున్నారు కానీ తేడా ఏము

Created by Universal Document Converter

వస్తుంది? 1. బుద్ధితో జ్ఞానం ఆధారంగా సంబంధాన్ని స్మృతి చేయటం మరియు 2. మనస్సుతో ఆ సంబంధం యొక్క స్నేహంలో, ప్రేమలో లీనం అవ్వటం. సగం అయితే చేస్తున్నారు కానీ మిగతా సగం ఉండిపోతుంది. అందువలన కొద్ది సమయం సరిగ్గా ఉంటున్నారు మరికొద్ది సమయం తర్వాత కేవలం బుద్ధి ద్వారానే సంబంధాన్ని స్మృతి చేసారు కనుక బుద్ధిలో మరో విషయం రావటం ద్వారా హృదయం మారిపోతుంది. మరలా శ్రమ చేయవలసి వస్తుంది. మరలా ఏమంటున్నారు - మేము స్మృతి చేసాము, బాబా నా తోడు, కానీ తోడు నిలుపుకోలేదు, ఏమీ అనుభవం కాలేదు అంటున్నారు, దీనికి కారణం ఏమిటంటే బుద్ధితో స్మృతి చేశారు. మనస్సులో స్నేహాన్ని నింపుకోలేదు. ఎప్పుడైనా ఏ విషయం అయినా బుద్ధిలోకి వస్తే అది త్వరగా తొలగిపోతుంది కానీ మనస్సులో ఇమిడిపోతే దానిని ప్రపంచం అంతా కలిసి మనస్సు నుండి ఆ విషయాన్ని తొలగించాలి అనుకున్నా కానీ తొలగించలేరు. సర్వసంబంధాలను సమయ ప్రమాణంగా ఏ సమయంలో ఏ సంబంధం అవసరమో అంటే స్నేహితుని సంబంధం అవసరం అయినప్పుడు తండ్రి రూపంలో జ్ఞాపకం చేస్తే మజా రాదు. అందువలన ఏ సమయంలో ఏ సంబంధం యొక్క అనుభూతి కావాలో ఆ సంబంధాన్ని స్నేహంతో, మనస్సుతో అనుభవం చేసుకోండి. అప్పుడు శ్రమ అని కూడా అనిపించదు మరియు బోర్‌గా అనిపించదు, సదా మనో రంజనంగా ఉంటుంది. అయితే ఈ సంవత్సరం ఏం చేస్తారు?

శ్రమ నుండి తొలగిపోవాలి. ప్రతి నెల కేవలం ఓ.కె అని వ్రాయాలి, ఇంకేమీ వ్రాయకూడదు. ఓ.కె అని వ్రాస్తే శ్రమ నుండి తొలగిపోయారు అని తెలుస్తుంది. పెద్ద పెద్ద ఉత్తరాలు వ్రాయకూడదు. ఉత్తరం వ్రాసాం కానీ జవాబు రాలేదు అంటారు. మీ ఉత్తరాలు చేరకపోవటం అనేది ఉండదు. ఉత్తరం వ్రాయటం ప్రారంభించగానే అక్కడి కంప్యూటర్‌లోకి ముందే వచ్చేస్తుంది, పోస్ట్ ద్వారా తర్వాత వస్తుంది. మామూలుగా కూడా బాప్‌దాదా ఇంత పెద్ద ఉత్తరాలకు రోజూ మురళీలో జవాబు ఇస్తారు. రోజూ ఉత్తరం వ్రాస్తున్నారు. ఇంత పెద్ద ఉత్తరం ఎవరైనా వ్రాస్తారా! మీ స్వమానాన్ని చూస్కోండి - మీ అందరిపై పరమాత్మకు ఎంత ప్రేమ ఉందో చూడండి! పరమాత్మకు ప్రేమ ఉంది కనుకే ఉత్తరం వ్రాస్తున్నారు అంటే మురళీలో జవాబు కూడా ఇస్తారు మరియు ప్రియస్మృతులు కూడా ఇస్తారు. ఒకవేళ ఏ ప్రశ్న వచ్చినా లేదా ఏదైనా సమస్య వచ్చినా మురళి ద్వారా జవాబు లభిస్తుంది. కనుక జవాబు రాలేదు అని ఫిర్యాదు చేయకండి. చాలా మంచిపని చేస్తున్నారు, మనస్సులో విషయం రాగానే అది బాబా ముందు పెట్టడం అంటే మనస్సు నుండి ఆ విషయాన్ని తీసేయటం. కనుక తప్పక వ్రాయండి కానీ చిన్నగా వ్రాయండి. ఉత్తరం వ్రాస్తే ఆ సమయంలోనే మనస్సు తేలిక అయిపోతుంది కదా! ఎందుకంటే బాబాకి ఇచ్చేసారు కదా! మరలా రెండవరోజు మురళిని ఈ విధితో వినండి - నేను ఏదైతే ఉత్తరం వ్రాసానో దానికి జవాబు ఏమిటి? అని. జవాబు అయితే లభిస్తుంది కదా! బేహద్ తండ్రి కనుక ఉత్తరం కూడా బేహద్‌గా వ్రాస్తారు కదా! లేదా కొద్దిగానే వ్రాస్తారా!

బాప్‌దాదా చూసారు - నలువైపుల ఉన్న డబల్ విదేశి పిల్లలు మంచి సంలగ్నతతో సేవలో నిమగ్నమై ఉన్నారు. ఒక్కొక్కరిని చూస్తుంటే ఒకరికంటే ఒకరు ప్రియంగా అనిపిస్తున్నారు. ఒకవేళ పేర్లు చెప్పాలంటే ఎంతమంది పేర్లు చెప్పాలి! అందువలనే అందరు తమతమ పేరున సేవకి బదులుగా విశేష శుభాకాంక్షలు స్వీకరించండి. పేర్లు చెప్పటం ప్రారంభిస్తే మాల

Created by Universal Document Converter

తయారుచేయవలసి ఉంటుంది. కానీ మాలలోని మణులందరు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. సమయానుసారం బేహద్ సేవ మరియు సఫలత సంపన్నం అవుతూ ఉంది. వర్తమాన సమయంలో విశేషంగా విదేశాలలో రెండు సేవల ఫలితం బాగా ప్రత్యక్షం అయ్యింది. అనేక రకాల సేవలు అయితే జరుగుతూ ఉంటాయి కానీ విశేషంగా 1. గ్లోబల్ బుక్ (పుస్తకం) చాలా శ్రమ చేసి తయారుచేసారు, దాని నిమిత్తంగా నలువైపుల ఉన్న విశేషాత్మల సంబంధ సంపర్కాలలోకి రావటం సహజం అయిపోయింది. కనుక ఏ పిల్లలైతే మనస్ఫూర్వకంగా లేదా ప్రాణపదంగా, దయ లేదా ప్రేమతో సమయం ఉపయోగించారో, సహయోగం ఇచ్చారో దానికి ప్రత్యక్షఫలంగా సేవకు నిమిత్తమైన ఆత్మలకు బాప్‌దాదా కోటానుకోట్ల శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు వెనువెంట ఇప్పుడు ఏదైతే డైలాగ్ లేదా రిట్రీట్ చేసారో దాని ఫలితం కూడా మొదటి నుండి చాలా మంచిగా ఉంది. మరియు అన్ని దేశాల వారు దీనిలో ఏదైతే సహయోగం ఇచ్చారో వారందరికీ కూడా శుభాకాంక్షలు. లక్ష్యం మంచిగా పెట్టుకున్నారు. నలువైపుల ఇప్పుడు ఈ రెండు రకాల సేవలు గొప్పగా, ఆర్భాటంగా జరుగుతున్నాయి మరియు ఇకముందు కూడా నడుస్తూ ఉంటాయి. బాప్‌దాదాకి గుర్తు ఉంది - మొదట్లో విదేశాల నుండి వి.ఐ.పిలను వదిలేయండి, ఐ.పి లను తీసుకురావటం కూడా కష్టంగా ఉండేది కానీ ఇప్పుడైతే సహజంగా అనిపిస్తుంది కదా! ఇది సేవ యొక్క ప్రత్యక్షఫలం. మరియు ఎంతమంది ఆశీర్వాదాలు లభించాయి! ఎవరి చేతులలోకి పుస్తకం వెళ్తుందో వారి ఆశీర్వాదాలన్నీ ఎవరి ఖాతాలో జమ అవుతాయి? నిమిత్తం అయినవారికే జమ అవుతాయి కదా! పుస్తకాన్ని ఇచ్చే సేవ చేసినా, తయారుచేసే సేవ చేసినా, సలహా ఇచ్చే సేవ చేసినా, వ్రాసే సేవ చేసినా - అందరికీ ఆశీర్వాదాలు లభిస్తాయి. మరయితే ఎన్ని ఆశీర్వాదాలు లభిస్తున్నాయి! చాలా ఆశీర్వాదాలు లభిస్తాయి వాటిని కేవలం మీరు స్వీకరించాలి అంతే. స్వయంలోనే బిజీ అయిపోయిన కారణంగా ఆశీర్వాదాలు స్వీకరించలేకపోతున్నారు. మరియు ఎవరైతే ఐ.పిలు, వి.ఐ.పిలు సంపర్కంలోకి వస్తారో వారు ఒకొక్కరు ఎంతమందికి అనుభవం చెప్తారు, వారందరి ఆశీర్వాదాలు బ్రాహ్మణాత్మలకు చాలా-చాలా ప్రాప్తిస్తాయి. ఇలా ఆశీర్వాదాలను స్వీకరించినా కానీ సంపన్నం అయిపోతారు. పుస్తకం కూడా చాలా బాగా తయారుచేశారు మరియు ఈ ప్రోగ్రామ్ కూడా చాలా బావుంది. ఇక భారతవాసీయులు అయితే విశేషంగా ఇప్పుడు కారుయాత్ర చేస్తున్నారు. (బిజినెస్‌వింగ్ అక్కయ్యలు, అన్నయ్యలు 11 కార్లలో రాజ్‌కోట్ నుండి బాంబే వరకు ఒక ర్యాలీ చేస్తున్నారు, దీనిలో అనేక రకాల సేవలు జరుగుతున్నాయి) వీటి ఫలితం కూడా చాలా బాగా వస్తుంది మరియు ఇక ముందు ఇలా ఒకరు నిమిత్తమైనా అనేకుల భాగ్యాన్ని మేల్కొల్పుతూ ఉంటారు. ఈ సేవాఫలితం కూడా బాగా కనిపిస్తుంది. ఎవరైతే ఈ సేవలో నిమిత్తం అయ్యారో, ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్తున్నారో వారందరికీ కూడా నలువైపుల ఉన్న భారతవాసీ పిల్లలకు, సహయోగి పిల్లలకు, నిమిత్త పిల్లలకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. శ్రమ అనేది నామమాత్రం మరియు సఫలత ఎక్కువ ఉండాలి, ఈవిధమైన సేవాప్లాన్ తయారుచేయండి. ఈ సేవలో కూడా శ్రమ తక్కువ, ఫలితం ఎక్కువ కనిపిస్తుంది. విదేశాల యొక్క రెండు ప్రోగ్రామ్‌లలో కూడా ఇలా మంచి ఫలితం ఉంది. మంచిది.

**దేశ,విదేశాలలో సేవలో ఉత్సాహ,ఉల్లాసాలతో ముందుకు వెళ్ళేవారికి, అలసిపోని వారిగా అయ్యి ఇతరులకు దానం-వరదానం ఇచ్చే ఆత్మలకు, బాబాతో సర్వసంబంధాల ప్రేమలో లవలీనమై**

Created by Universal Document Converter

ఉన్న నలువైపుల ఆత్మలకు, సదా సహజంగా అనుభవం చేసుకుని ఇతరులకు కూడా అనుభవం చేయించే సహజయోగి ఆత్మలకు, సదా స్వయాన్ని స్వమానం ద్వారా సహజంగా దేహాభిమానం నుండి ముక్తులు చేసుకునే జీవన్ముక్తి ఆత్మలకు, సదా బాబా యొక్క తోడు మరియు సహయోగాన్ని అనుభవం చేసుకునే సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## అతీతమైన-ప్రియమైన, అద్భుతమైన, స్నేహం మరియు సుఖభరిత అవతరణ – శివజయంతి ... 9-3-94

ప్రతము, జాగరణ మరియు బలి యొక్క యదార్థ స్వరూపంలో స్థితులు చేసే శివ భోళానాథుడు తన సాలిగ్రామ పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు త్రిదేవ రచయిత తండ్రి తన యొక్క పూజ్య సాలిగ్రామ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎలా అయితే జ్యోతిర్బిందు స్వరూపుడైన బాబాకి పూజ జరుగుతుంది మరియు స్మృతిచిహ్నాన్ని జరుపుకుంటున్నారో అలాగే బాబాతో పాటు వెనువెంట సాలిగ్రామ ఆత్మలైన మీకు కూడా పూజ జరుగుతుంది. త్రిమూర్తి శివతండ్రి ఒక్కరికే పూజ మరియు మహిమ జరుగుతుంది, కానీ సాలిగ్రామ ఆత్మలైన మీరు అనేకం. రెండింటికీ పూజ జరుగుతుంది. ఎందుకంటే బాబా పిల్లలందరినీ తన సమానంగా పూజ్యులుగా చేసారు. ఎప్పుడైనా సాలిగ్రామాలను చూస్తే ఏమి అనుభవం చేసుకుంటారు? ఈ సాలిగ్రామాలం మేమే అని అనిపిస్తుందా? బాబా పిల్లలను తన సమానంగా ఏమిటి; తన కంటే శ్రేష్ఠపూజ్యులుగా తయారుచేసారు. పిల్లల పూజ రెండు రూపాలలో జరుగుతుంది. తండ్రికి అయితే ఒక్క శివలింగం రూపంలోనే పూజ జరుగుతుంది. పిల్లలైన మీకు అయితే సాలిగ్రామ రూపంలో కూడా పూజ జరుగుతుంది మరియు దేవాత్మల రూపంలో కూడా జరుగుతుంది. తండ్రి కంటే ఎక్కువగా డబల్‌పూజకు అధికారి ఆత్మలు మీరు. డబల్‌విదేశీయులు అని ఎలా అయితే అంటున్నారో అలాగే డబల్‌పూజ్యులు కూడా! మీరు డబల్‌కిరీటధారులుగా కూడా అవుతున్నారు. నిరాకారి బాబా అవ్వటంలేదు. అక్కడక్కడ భక్తులు శివుని ప్రతిమకు కిరీటం పెడతారు ఎందుకంటే బాబా కిరీటధారులుగా తయారుచేసారు కనుక అక్కడక్కడ కిరీటం చూపిస్తారు. కానీ బాబా ఎప్పుడు కూడా రత్నజడిత, బంగారు లేదా వెండి కిరీటధారిగా అవ్వరు. ఎందుకంటే కిరీటాన్ని ప్రత్యక్షంగా మస్తకంపై పెట్టుకుంటారు. నిరాకార బాబాకి మస్తకం ఉందా? శరీరమే లేకపోతే కిరీటాన్ని ఎలా ధరిస్తారు! కానీ స్నేహం కారణంగా కిరీటం చూపిస్తారు. బాబా పిల్లలను తన కంటే కూడా ముందు ఉంచారు. ఇంత సంతోషం మరియు ఇంత శ్రేష్ఠ స్మృతి ఉంటుందా? బాప్‌దాదాకి తన జయంతి జరుపుకునే సంతోషం లేదు, కానీ ఇది మీ అందరి జయంతి కూడా అందువలన పిల్లల జయంతి యొక్క సంతోషం ఉంది. ఎందుకంటే బాబా ఒంటరిగా ఏమీ చేయలేరు మరియు మీరు కూడా ఒంటరిగా ఏమీ చేయలేరు. అక్కడక్కడ కొంతమంది పిల్లలకు – నేనే చేసేవాడిని అని కొద్దిగా వస్తుంది కానీ బాబా లేకుండా సఫలత లభించదు. కనుక బాబా

Created by Universal Document Converter

ఉన్న నలువైపుల ఆత్మలకు, సదా సహజంగా అనుభవం చేసుకుని ఇతరులకు కూడా అనుభవం చేయించే సహజయోగి ఆత్మలకు, సదా స్వయాన్ని స్వమానం ద్వారా సహజంగా దేహాభిమానం నుండి ముక్తులు చేసుకునే జీవన్ముక్తి ఆత్మలకు, సదా బాబా యొక్క తోడు మరియు సహయోగాన్ని అనుభవం చేసుకునే సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## అతీతమైన-ప్రియమైన, అద్భుతమైన, స్నేహం మరియు సుఖభరిత అవతరణ - శివజయంతి ... 9-3-94

వ్రతము, జాగరణ మరియు బలి యొక్క యదార్థ స్వరూపంలో స్థితులు చేసే శివ భోళానాథుడు తన సాలిగ్రామ పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు త్రిదేవ రచయిత తండ్రి తన యొక్క పూజ్య సాలిగ్రామ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎలా అయితే జ్యోతిర్బిందు స్వరూపుడైన బాబాకి పూజ జరుగుతుంది మరియు స్మృతిచిహ్నాన్ని జరుపుకుంటున్నారో అలాగే బాబాతో పాటు వెనువెంట సాలిగ్రామ ఆత్మలైన మీకు కూడా పూజ జరుగుతుంది. త్రిమూర్తి శివతండ్రి ఒక్కరికే పూజ మరియు మహిమ జరుగుతుంది, కానీ సాలిగ్రామ ఆత్మలైన మీరు అనేకం. రెండింటికీ పూజ జరుగుతుంది. ఎందుకంటే బాబా పిల్లలందరినీ తన సమానంగా పూజ్యులుగా చేసారు. ఎప్పుడైనా సాలిగ్రామాలను చూస్తే ఏమి అనుభవం చేసుకుంటారు? ఈ సాలిగ్రామాలం మేమే అని అనిపిస్తుందా? బాబా పిల్లలను తన సమానంగా ఏమిటి; తన కంటే శ్రేష్ఠపూజ్యులుగా తయారుచేసారు. పిల్లల పూజ రెండు రూపాలలో జరుగుతుంది. తండ్రికి అయితే ఒక్క శివలింగం రూపంలోనే పూజ జరుగుతుంది. పిల్లలైన మీకు అయితే సాలిగ్రామ రూపంలో కూడా పూజ జరుగుతుంది మరియు దేవాత్మల రూపంలో కూడా జరుగుతుంది. తండ్రి కంటే ఎక్కువగా డబల్‌పూజకు అధికారి ఆత్మలు మీరు. డబల్‌విదేశీయులు అని ఎలా అయితే అంటున్నారో అలాగే డబల్‌పూజ్యులు కూడా! మీరు డబల్‌కిరీటధారులుగా కూడా అవుతున్నారు. నిరాకారి బాబా అవ్వటంలేదు. అక్కడక్కడ భక్తులు శివుని ప్రతిమకు కిరీటం పెడతారు ఎందుకంటే బాబా కిరీటధారులుగా తయారుచేసారు కనుక అక్కడక్కడ కిరీటం చూపిస్తారు. కానీ బాబా ఎప్పుడు కూడా రత్నజడిత, బంగారు లేదా వెండి కిరీటధారిగా అవ్వరు. ఎందుకంటే కిరీటాన్ని ప్రత్యక్షంగా మస్తకంపై పెట్టుకుంటారు. నిరాకార బాబాకి మస్తకం ఉందా? శరీరమే లేకపోతే కిరీటాన్ని ఎలా ధరిస్తారు! కానీ స్నేహం కారణంగా కిరీటం చూపిస్తారు. బాబా పిల్లలను తన కంటే కూడా ముందు ఉంచారు. ఇంత సంతోషం మరియు ఇంత శ్రేష్ఠ స్మృతి ఉంటుందా? బాప్‌దాదాకి తన జయంతి జరుపుకునే సంతోషం లేదు, కానీ ఇది మీ అందరి జయంతి కూడా అందువలన పిల్లల జయంతి యొక్క సంతోషం ఉంది. ఎందుకంటే బాబా ఒంటరిగా ఏమీ చేయలేరు మరియు మీరు కూడా ఒంటరిగా ఏమీ చేయలేరు. అక్కడక్కడ కొంతమంది పిల్లలకు - నేనే చేసేవాడిని అని కొద్దిగా వస్తుంది కానీ బాబా లేకుండా సఫలత లభించదు. కనుక బాబా

Created by Universal Document Converter

కూడా ఒంటరిగా ఏమీ చేయలేరు మరియు పిల్లలు కూడా ఒంటరిగా ఏమీ చేయలేరు. ఒకవేళ బాబా సాకారంలో అయినా, ఆకారంలో అయినా పిల్లలను కలుసుకోవాలంటే బ్రహ్మాబాబాను ఆధారం తీసుకోవలసే ఉంటుంది. బ్రహ్మ లేకుండా కూడా ఏమీ చేయలేరు. మాధ్యమం లేకుండా సాకారమిలనం చేసుకోలేరు. మరయితే తండ్రికి పిల్లలపై మరియు పిల్లలకు తండ్రిపై ఎంత ప్రేమ ఉంది! ఒకరు లేకుండా ఒకరు ఏమీ చేయలేరు. ఒకవేళ బాబాని వేరు చేసేసి, బాబాని తోడు పెట్టుకోకపోతే ఒంటరిగా ఏమైనా చేయగలరా! బాబా చేయగలరా? బాబా కూడా చేయలేరు. కనుక తండ్రి మరియు పిల్లలు వెనువెంట దివ్యజన్మ తీసుకోవటం, వెనువెంట విశ్వపరివర్తన చేయటం మరియు వెనువెంట ఇంటికి వెళ్ళటం అనేది అవినాశి డ్రామా యొక్క నిర్ణయం. దీనిని ఎవరూ మార్చలేరు. ఈ నిర్ణయం బావుంది కదా, ప్రియంగా అనిపిస్తుంది కదా? ఈరోజు అందరూ బాబా యొక్క పుట్టినరోజు జరుపుకునేటందుకు వచ్చారా లేదా మీ పుట్టినరోజు జరుపుకునేటందుకు వచ్చారా? పిల్లలతో బాబా అంటారు - మీ పుట్టినరోజు జరుపుకునేటందుకు అని, పిల్లలు బాబాతో అంటారు - మీ పుట్టినరోజు జరుపుకునేటందుకు అని.

ఈ దివ్యఅవతరణ దీనినే శివజయంతి లేదా శివరాత్రి అని అంటారు. ఎంతమంది ఆత్మలకు ఇది స్నేహంతో నిండిన, సుఖంతో నిండిన అవతరణ. సత్యయుగంలో కూడా ఈవిధమైన పుట్టినరోజు జరుపుకోరు. ఆత్మలు, ఆత్మల పుట్టినరోజు జరుపుకుంటారు కానీ ఈ సమయంలో ఆత్మలు పరమాత్మ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. కల్పమంతటిలో ఈవిధమైన అతీతమైన మరియు ప్రియమైన, అద్భుతమైన పుట్టినరోజు, అది కూడా ఒకే సమయంలో తండ్రి మరియు పిల్లల పుట్టినరోజు ఎప్పుడైనా జరుగుతుందా? ఒకవేళ తేదీ ఒకటే అయినా సంవత్సరం లేదా నెల తేడా ఉంటుంది, లేదా తేదీ తేడా ఉంటుంది కదా! కానీ ఈ అవతరణా దినోత్సవం ఎంత అద్భుతమైనదంటే తండ్రి మరియు పిల్లల జన్మ వెనువెంటే జరుగుతుంది.

ఈ స్మృతిచిహ్నా రోజుని భక్తులు కూడా విశేషంగా రెండు విశేషతలతో జరుపుకుంటారు. ఆ రెండు విశేషతలు ఏమిటి? 1. విశేషంగా వ్రతాన్ని ధారణ చేస్తారు మరియు 2. స్వయాన్ని సమర్పితం చేసుకోకుండా వేరే దానిని బలి ఇస్తారు. ఈరోజు యొక్క విశేషతలు - బలి ఇవ్వటం మరియు వ్రతం ధారణ చేయటం. అనేకరకాల వ్రతాలను ధారణ చేస్తారు. కొంతమంది భోజనం యొక్క వ్రతం, కొంతమంది జాగరణ యొక్క వ్రతం, కొంతమంది దూరదూరాల నుండి నడిచి వచ్చే వ్రతం పెట్టుకుంటారు. ఎంత అలసిపోయినా కానీ తమ వ్రతాన్ని పూర్తి చేస్తారు. ఎన్ని రోజులు పట్టినా, ఎంత సమయం పట్టినా కానీ వ్రతాన్ని వదలరు. ఈ స్మృతిచిహ్నం ఎవరి నుండి కాపీ చేసారు? మీది బ్రాహ్మణజీవితం యొక్క వ్రతం మరియు భక్తులది ఒకరోజు యొక్క వ్రతం. మీరు కూడా ఎప్పుడైతే బ్రాహ్మణజన్మ లేదా దివ్యజన్మ తీసుకున్నారో అప్పుడు ఏ వ్రతం తీసుకున్నారు? సదా అజ్ఞాననిద్ర నుండి మేల్కొని ఉండే జాగరణా వ్రతాన్ని తీసుకున్నారు కదా లేక కొద్దికొద్దిగా నిద్రపోతాము అని తీసుకోలేదు కదా! లేదా కొద్దికొద్దిగా గుటకలు మ్రింగే విధంగా చేయలేదు కదా! మీరందరు కూడా శివజయంతి లేదా దివ్య జన్మదినాన జాగరణా వ్రతాన్ని తీసుకున్నారు అందువలన భక్తులు కూడా స్మృతిచిహ్నా రూపంలో జాగరణ చేస్తున్నారు. మరియు మీరందరు కూడా శుద్ధభోజనం యొక్క వ్రతం తీసుకున్నారు అందువలన భక్తులు కూడా ఏది ఏమైనా కానీ, అనారోగ్యం వస్తున్నా కానీ అన్నం యొక్క వ్రతాన్ని ఉల్లంఘించరు. మీరందరు కూడా

Created by Universal Document Converter

మనస్సుకి, లేదా తనువుకి ఏవైనా పరిస్థితులు వస్తే వ్రతాన్ని ఉల్లంఘిస్తారా? అప్పుడప్పుడు కొద్దిగా కల్తీవి తినేస్తున్నారా? ఎవరూ చూడటం లేదు కదా, తినేద్దాం అనుకుంటున్నారా? మీ నియమాన్ని పక్కాగా ఉంచుకుంటున్నారా లేక పచ్చిగా ఉన్నారా? అప్పుడప్పుడు వాటిని చూసి నప్పుడు తినాలనిపిస్తుందా? ఒకేవిధమైన ఆహారం తినీ తినీ అప్పుడప్పుడు వేరేది కూడా తినాలని మనస్సుకి అనిపిస్తుందా? మంచిది, దీనిలో అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్, ఆసియా, రష్యా అందరూ పక్కాయేనా లేదా కొద్దికొద్దిగా పచ్చిగా ఉన్నారా?

అయితే డబల్ విదేశీయులందరు పాస్ అయిపోయారు మరియు భారతవాసీయులైతే ఎప్పుడో పాస్ అయిపోయారు కదా! అయినా కానీ భారతవాసీయులకి అయితే సహజం. డబల్ విదేశీయులకు ఈ విషయంలో డబల్ శ్రమ కూడా ఉంది. అయినా కానీ పాస్ అయ్యారు, శుభాకాంక్షలు. 1. జన్మదిన శుభాకాంక్షలు 2. పాస్ అయినందుకు శుభాకాంక్షలు మరియు 3. ఎప్పుడు కూడా అలజడిలోకి రాకూడదు, సదా అచంచలంగా ఉండాలి, దీనిలో పాస్ అయ్యారా? దీనిలో ఏమి చేయము, అప్పుడప్పుడు... అని అంటున్నారు. ఈరోజు బాప్‌దాదా డబల్‌విదేశీయుల చాలా రమణీయ భాష ఒకటి ప్రత్యక్షం చేసారు ఎందుకంటే డబల్‌విదేశీయులు ఎంజాయ్ చేయడాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. ఏదోకటి చేయాలి, ఏదోకటి ఎంజాయ్ చేయాలి, ఇలా పూర్తి శాంతిగా ఎలా ఉంటాము అని అంటారు. కనుక బాప్‌దాదా ఈ శివరాత్రికి ఈ మాటలకు అందరితో ధృఢవ్రతం చేయిస్తున్నారు. వ్రతం తీసుకోవడానికి తయారుగా ఉన్నారా? లేదా వినిన తర్వాత ఇది కొద్దికొద్దిగా కష్టం అని అంటారా! మొదట కష్టం అనే మాటను సంకల్పంలోకి కూడా తీసుకురాము అనే వ్రతాన్ని తీసుకోవడానికి తయారేనా? బాప్‌దాదా చూసారు - ఎంత వరకు సంకల్పంలో ధృఢత ఉండదో అంత వరకు సఫలత ఉండదు, సంకల్పం ఉంటుంది కానీ ధృఢంగా ఉండటం లేదు కనుక బలహీనత వస్తుంది. ఎక్కువమంది ఏమి చేయము? అనే బలహీన మాట మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఏమిటి అని అనకూడదు, ఏమిటి అనే దానికి బదులు ఏమంటారు? ఫ్లై (ఎగరాలి) అనండి. ఎప్పుడైనా ఏమిటి అనే మాట వస్తే బ్రాహ్మణుల డిక్షనరీలో ఏమిటి అనేమాటకి బదులు ఫ్లై (ఎగరాలి) అనాలి. రెండవ మాట ఏమి మాట్లాడుతున్నారు? ఎందుకు? అని అంటున్నారు. ఎందుకు అనే దానిని ఏమి చేస్తారు? వై అనే దానికి బై, బై (వీడ్కోలు)చెప్పాలి. సదాకాలికంగా బై అంటారా లేదా అల్పకాలానికే అంటారా? మూడవ మాట ఏమి మాట్లాడుతున్నారు? హౌ అంటే ఎలాగ? అని అంటున్నారు. హౌ అనే దానికి బదులు నో (తెలుసు) అని అనండి. అంటే ఎలా చేయాలి అని అనకండి, ఎలా చేయాలో తెలిసినవారిగా అవ్వండి. త్రికాలదర్శిగా, అన్నీ తెలిసినవారిగా అయినప్పుడు ఎలా? అని అంటారా? ఎలా అన్నారు అంటే బూచి (మాయ) వచ్చేస్తుంది. బూచి అంటే ఇష్టమా? ఈ మాటలే బలహీనతను తీసుకువస్తాయి. ఈ మాటలే వ్యర్థసంకల్పాల ద్వారాన్ని తెరుస్తాయి. వ్యర్థ సంకల్పాల వరుస మొదలైనప్పుడు చూడండి, ఏ మాటలతో వరుస మొదలవుతుంది? ఈ మాటలతోనే మొదలవుతుంది కదా! ఎందుకు జరుగుతుంది, ఏమి జరుగుతుంది, ఎలా జరుగుతుంది, ఇది ఎలా జరిగింది, ఇది ఎలా అన్నారు, ఇలా ఎందుకు అన్నారు, ఇప్పుడు ఏమి చేయాలి, ఎలా చేయాలి.... ఇలా బలహీనతకు మరియు వ్యర్థ సంకల్పాలకు ఈ మాటలే ద్వారాలు. వీటిని డిక్షనరీలో మార్చుకోండి. అప్పుడేమౌతుంది? మీరు కూడా మారిపోతారు కదా! భక్తులు మిమ్మల్ని కాపీ చేస్తున్నారు. మీది

Created by Universal Document Converter

బేహద్‌విషయం మరియు వారు హద్దు రూపంలో స్మృతిచిహ్నం పెట్టుకున్నారు. ఈ ధృఢవ్రతం పెట్టుకోవడమే - శివజయంతి లేదా శివరాత్రి జరుపుకోవటం. జరుపుకోవటం అంటే తయారవ్వటం. కేవలం కేక్ కట్ చేసాము, దీపాలు వెలిగించాము, ఇదే జరుపుకోవటం కాదు. ఈ మనోరంజనం కూడా అవసరమే కానీ దీనితో పాటు కొన్ని కట్ చేయాలి మరియు కొన్ని అంటించాలి కూడా!

1. దీపాలు లేదా క్రొవ్వొత్తులు వెలిగిస్తారు 2. కేక్ కట్ చేస్తారు 3. జెండా ఎగురవేస్తారు 4. పాటలు పాడతారు 5. నాట్యం కూడా చేస్తారు. ఇంకేమి చేస్తారు? 6. స్వీట్ పంచిపెడతారు మరియు తింటారు. ఇప్పుడు ఈ 6 విషయాలే చేయాల్సి ఉంటుంది. 1. మొదట మీ మనస్సులో ధృఢసంకల్పం అనే దీపాన్ని వెలిగించండి - ఇప్పటి నుండి ధృడత ద్వారా సఫలత పొందవలసిందే అని. చూస్తాము, తెలియదు, తెలియదు అని అనకూడదు. అవ్వవలసిందే, చేయాల్సిందే. 2. ఏ కేక్ కట్ చేస్తారు? కేక్ అంతటినీ తినేయరు, కట్ చేసి తింటారు. అంటే ఏమి కట్ చేస్తారు? సంపన్నంగా లేదా సంపూర్ణంగా అవ్వటంలో ఏవైతే సంకల్పమాత్రంగా అయినా విఘ్నంగా అవుతున్నాయో వాటిని ఇప్పటి నుండి కట్ చేయండి అంటే సమాప్తి చేయండి. మరియు ఏదైతే బలహీనత ఉందో దానికి బదులు శక్తిని ధారణ చేసే కేక్‌ని నోట్లో వేస్కోండి. మొదట కట్ చేయండి, తర్వాత తినండి. అర్ధమైందా! 3. ఏ జెండా ఎగురవేస్తారు? ఈ జెండాను అయితే స్మృతిచిహ్నరూపంలో ఎగురవేస్తున్నారు కానీ మీ మనస్సులో ప్రతి సంకల్పం, మాట మరియు కర్మ ద్వారా సదా బాబాని ప్రత్యక్షం చేసే జెండా ఎగురవేయండి. ఏ సంకల్పం, మాట మరియు కర్మ బాబాని ప్రత్యక్షం చేయనివిధంగా ఉండకూడదు. ఎందుకంటే అందరి మనస్సులో బాబాపై స్నేహం కారణంగా బాబాని ప్రత్యక్షం చేయాలి అనే సంకల్పం ఉంది. మరయితే ఎలా చేస్తారు? సదా మీ సంకల్పం, మాట మరియు కర్మ ద్వారా ప్రత్యక్షం చేసే జెండాను మనస్సులో ఎగురవేయండి 4. సదా సంతోషంలో ఉండే నాట్యం చేస్తూ ఉండండి. అప్పుడప్పుడు సంతోషంగా, అప్పుడప్పుడు ఉదాశీనంగా ఉండకూడదు. ఎప్పుడైనా ఉదాశీనం అయిప్పుడు ఒక ఫోటో తీసుకోండి మరియు సంతోషంగా ఉన్నప్పుడు ఒక ఫోటో తీసుకోండి. రెండు ఫోటోలు దగ్గర పెట్టి ఏ ఫోటో బావుందో చూసుకోండి. నేను ఇదా లేదా అదా? అని. సదా హర్షితంగా మరియు సంతోషంగా ఉండే నాట్యం చేయండి. ఏది ఏమైనా, ఎవరు ఎంతగా సంతోషాన్ని దొంగలించడానికి ప్రయత్నించినా, ఎందుకంటే మాయ ఎవరోకరి ద్వారానే చేయిస్తుంది కదా కనుక ఏది ఏమైపోయినా, ఎవరు ఎంతగా ఏరకంగా సంతోషం తక్కువ చేయడానికి లేదా సంతోషం మాయం చేయడానికి ప్రయత్నించినా కానీ ఎప్పటి వరకు జీవించి ఉంటామో అప్పటి వరకు సంతోషంగా ఉండాలి. ఈ వ్రతాన్ని పక్కాగా తీసుకున్నారు కదా! ఎందుకు చేయలేరు, మీ వద్ద విల్‌పవర్ ఉంది కదా? ఎవరి వద్ద విల్‌పవర్ (ఆత్మిక శక్తి) ఉంటుందో వారు చేయలేనిది ఏమి ఉంటుంది? మాస్టర్ సర్వశక్తివంతులైన మీరే చేయలేకపోతే ఇంకెవరు చేస్తారు! ఇంకా మరెవరైనా జన్మించాల్సిన వారు ఉన్నారా లేదా మీరేనా? మాలలో మణులుగా మీరే అవ్వాలా లేదా ఇతరుల ఎవరి కోసం అయినా ఎదురుచూస్తున్నారా? మొదటి తరగతిలోకి రావాలి కదా లేదా రెండవ తరగతి అయినా పర్వాలేదా? ఎంత వరకు జీవించి ఉంటామో అంత వరకు సంతోషంగా ఉంటాము అనే ధృఢసంకల్పం అంటే వ్రతం తీసుకోండి. మరియు ఎవరైతే సంతోషంగా ఉంటారో వారు సంతోషం యొక్క మిఠాయి

Created by Universal Document Converter

పంచిపెడుతూ ఉంటారు. 5. ఆ మిఠాయి ద్వారా కేవలం నోరు తీపిగా అవుతుంది కానీ దీని ద్వారా తనువు, మనస్సు, హృదయం అన్నీ సంతోషం అయిపోతాయి. ఈ మిఠాయిని పంచాలి. 6. ఇక సదా ఏ పాట పాడతారు? మధురమైన బాబా! ప్రియమైన బాబా! నా బాబా! ఇదే పాట పాడుతున్నారు కదా ఈ పాట స్వతహాగా వస్తూ ఉండాలి. బ్యాటరీ అయిపోతే పాట ఆగిపోకూడదు. బ్యాటరీ స్లో అవ్వకూడదు. బ్యాటరీ స్లో అయిపోయినప్పుడు పాట ఎలా పాడుతున్నారో తెలుసా? అందరికీ అనుభవం అయితే ఉంది కదా! బ్యాటరీ తగ్గిపోయినప్పుడు ఏమౌతుంది? నాకు బాబా ఒ...క్క...రే... కానీ అని అంటున్నారు. నా బాబా అని అనరు, నాకు బాబా ఒక్కరే, కానీ... అని అన్నారంటే కల్తీ వచ్చేసింది కదా! బ్యాటరీ స్లో అయిపోయినప్పుడు మాట కూడా స్లో అయిపోతుంది మరియు వేరే మాటలు కూడా కలిసిపోతాయి. నా బాబా అని ఒక్కసారిగా గట్టిగా, నషాగా అనరు, నాకు బాబా ఒక్కరే కానీ.... ఇలా సాగదీస్తూ అంటారు. శివరాత్రి జరుపుకోవటం అంటే ఈ ధృఢవ్రతాన్ని తీసుకోవటం. ఇటువంటి శివరాత్రి జరుపుకున్నారా? ఆలోచించి ఆ తర్వాత జవాబు చెప్తారా! మంచిది, చాలా తెలివైనవారు, ఇప్పుడిప్పుడే ఆలోచించేసారు. డబల్‌విదేశీయులు కనుక డబల్‌తెలివైనవారు. మంచిది.

డబల్‌విదేశీయులు మధువనంలో ఏ విశేషసేవ చేసారు? ఏమి చేసారు? బ్రహ్మాబాబాని ప్రత్యక్షం చేసారు. స్టాంప్ (బ్రహ్మాబాబా యొక్క స్టాంప్ తయారీ కార్యక్రమం) యొక్క ఫంక్షన్ చేసారు. విశేషయోగం కూడా పెట్టుకున్నారు కదా! శక్తిశాలి యోగం పెట్టుకున్నారు కనుక విఘ్నవినాశకులు అయిపోయారు కదా! మధువన నివాసీయుల యోగం లేదా డబల్ విదేశీయుల యోగం లేదా నలువైపుల ఉన్న బ్రాహ్మణాత్మల యోగం అద్భుతం చేసింది కదా! ఎందుకంటే నాలుగువైపుల ఒకే సంకల్పం - బ్రహ్మాబాబాను ప్రత్యక్షం చేయాల్సిందే. కొంతమంది తిరిగే సేవ చేసారు, కొంతమంది మనసాసేవ చేసారు, కొంతమంది వాచాసేవ చేసారు కానీ ఎవరైతే యోగ యుక్తంగా అయ్యి ఏ సేవ చేసినా అటువంటి సేవాధారులకు సఫలత యొక్క శుభాకాంక్షలు. ఎంత సంతోషం అయ్యారు! ఎందుకంటే బ్రహ్మాబాబా అంటే అందరికీ అతి సూక్ష్మప్రేమ ఉంది. అందరూ బ్రహ్మాబాబాను చూసారా లేదా తెలుసా? చూసారా లేదా తెలుసా అంటే ఏమంటారు? ఎవరైతే మేము చూసాము అంటారో వారు చేతులెత్తండి! ఎవరైతే తెలుసు కానీ ఇప్పుడు చూడాలి అంటారో వారు చేతులు ఎత్తండి! (కొద్దిమంది ఎత్తారు) మంచిది, అనుభవ చేసుకున్నారా? బ్రహ్మా మా తండ్రి అని అనుభవం చేసుకున్నారా? ఎందుకంటే అనుభవం అనేది కూడా ఒక నేత్రం. ఎలా అయితే స్థూల కన్నులతో చూస్తారో అలాగే అన్నింటికంటే పెద్ద నేత్రం - అనుభవం. అనుభవం అనే నేత్రంతో చూసినా కానీ చూసినట్లే. ఒకవేళ అనుభవం చేసుకోకపోతే మరియు అవ్యక్త రూపంతో, అవ్యక్త స్థితి ద్వారా చూడకపోతే మీ పేర్లు దాదీలకు ఇవ్వండి, వారు అనుభవం చేయిస్తారు. అనుభవం లేకుండా ఉండిపోకూడదు. ఎందుకంటే స్టాంప్ ద్వారా ఇతరులకు బ్రహ్మాబాబాను అనుభవం చేయిస్తున్నారు మరి స్వయం చేసుకోకపోతే బావుండదు కదా! బ్రహ్మాబాబా చిత్రం ఎదురుగా కూర్చున్నప్పుడు ఆ చిత్రం ద్వారా చైతన్య కలయిక యొక్క, అనుభవం యొక్క అనుభూతి అవ్వటంలేదా? ఆత్మిక సంభాషణకు బదులు లభించడం లేదా? లభిస్తుంది కదా! ఆయన మీ తండ్రి కనుకనే వింటారు మరియు జవాబు ఇస్తారు. అయినప్పటికీ ఈ అనుభవం నుండి వంచితంగా ఉండిపోకూడదు, అర్థమైందా! అందరూ ఏ సేవ అయితే చేసారో, విశేషంగా

Created by Universal Document Converter

భారతవాసీయులు సేవ యొక్క ఎక్కువ అవకాశం పొందారు, బాప్‌దాదా పేర్లు చెప్పటంలేదు కానీ అందరూ చేసిన సేవకి ఫలితంగా మీ మీ పేరు పేరున శుభాకాంక్షలు స్వీకరించండి. డబల్ విదేశీయులకు కూడా సేవా అవకాశం లభించింది. మంచిగా అనిపించింది కదా! నాట్యం చేస్తున్నారు కదా! మంచిది.

**నలువైపుల ఉన్న బ్రాహ్మణ జన్మ యొక్క దివ్యజన్మ యొక్క అధికారి ఆత్మలకు, సదా బాబా మరియు మీరు కలిసి వెనువెంట ఉండే సమీపాత్మలకు, సదా డబల్ పూజ్యస్వరూపం యొక్క స్మృతిలో ఉండే సమర్థ ఆత్మలకు, సదా ధృడ సంకల్పం లేదా ధృడ వ్రతాన్ని నిలుపుకుని సఫలత యొక్క అధికారి ఆత్మలకు, సదా సంతోషంగా ఉండే మరియు ఇతరులను కూడా సంతోషం చేసే అదృష్టవంతులైన పిల్లలకు, త్రిదేవ రచయిత అయిన బాబా యొక్క మరియు బ్రహ్మాబాబా యొక్క విశేషం జన్మదిన శుభాకాంక్షలు కూడా మరియు ప్రియస్మృతులు కూడా మరియు వెనువెంట సర్వశ్రేష్టాత్మలకు నమస్తే.**

# సంతుష్టతకు ఆధారం – సంబంధం, సంపత్తి మరియు ఆరోగ్యం ... 3–4–94

### సంతుష్ట స్థితి ద్వారా పరిస్థితులను పరివర్తన చేసుకునే విధిని చెప్పే బాప్‌దాదా తన సంతోషి పిల్లలతో మాట్లాడుతున్నారు –

ఈరోజు మనోభిరాముడైన బాబా సదా సంతుష్టంగా ఉండేటువంటి తన సంతుష్ట ఆత్మలను లేదా సంతుష్టమణులను చూస్తున్నారు. ఈ ఆత్మిక మణుల యొక్క మెరుపు మొత్తం సభను మెరిపింపచేస్తుంది. సంతోషి ఆత్మలు స్వయానికి కూడా ప్రియం మరియు సర్వులకు కూడా ప్రియం మరియు బాబాకి కూడా ప్రియమైనవారే. అయితే ఇలా ఉన్నారు కదా? ఎందుకంటే ఈ శ్రేష్ట బ్రాహ్మణ జీవితంలో అప్రాప్తి అనే పేరే లేదు. సర్వప్రాప్తి సంపన్న ఆత్మలు! ఎక్కడ సర్వప్రాప్తులు ఉంటాయో అక్కడ సంతుష్టత స్వతహాగా మరియు స్వాభావికంగా ఉంటుంది. వారి స్వతహా స్వభావమే సంతోషం యొక్క స్వభావం మరియు సంతుష్టత యొక్క స్వరూపం లేదా స్వభావం, మీ నిజసంస్కారం ఎంత శ్రేష్టమైనదంటే అసంతుష్ట ఆత్మ యొక్క అసంతుష్ట తరంగాలు, వాయుమండలాన్ని కూడా సంతోషం యొక్క వాయుమండలంలోకి మార్చేస్తుంది. ఈ సంగమయుగంలో బాప్‌దాదా యొక్క విశేష బహుమతి – సంతుష్టత. సంతుష్టత అనే ఒక విశేషత మిగిలిన విశేషతలన్నింటినీ సహజంగానే మీ సమీపంగా తీసుకువస్తుంది. కానీ సదా సంతుష్టంగా ఉండాలి. పరిస్థితి ఎంత మారినా కానీ సంతుష్టతా స్థితిని పరిస్థితి మార్చలేదు. పర–స్థితియే మారేది. కానీ స్వ సంతుష్ట స్థితి సదా ప్రగతిశీలంగా ఉంటుంది. ఎంత చలింపచేసే పరిస్థితి మీ ముందు వచ్చినా కానీ అది కీలుబొమ్మలాట (పపెట్ షో) చూస్తున్నట్లు అనిపిస్తుంది. అన్నీ ఉంటాయి కానీ అది కీలుబొమ్మ. మరయితే ఏ పరిస్థితి అయినా కీలుబొమ్మలాటగా

Created by Universal Document Converter

భారతవాసీయులు సేవ యొక్క ఎక్కువ అవకాశం పొందారు, బాప్‌దాదా పేర్లు చెప్పటంలేదు కానీ అందరూ చేసిన సేవకి ఫలితంగా మీ మీ పేరు పేరున శుభాకాంక్షలు స్వీకరించండి. డబల్ విదేశీయులకు కూడా సేవా అవకాశం లభించింది. మంచిగా అనిపించింది కదా! నాట్యం చేస్తున్నారు కదా! మంచిది.

నలువైపుల ఉన్న బ్రాహ్మణ జన్మ యొక్క దివ్యజన్మ యొక్క అధికారి ఆత్మలకు, సదా బాబా మరియు మీరు కలిసి వెనువెంట ఉండే సమీపాత్మలకు, సదా డబల్ పూజ్యస్వరూపం యొక్క స్మృతిలో ఉండే సమర్థ ఆత్మలకు, సదా ధృఢ సంకల్పం లేదా ధృఢ వ్రతాన్ని నిలుపుకుని సఫలత యొక్క అధికారి ఆత్మలకు, సదా సంతోషంగా ఉండే మరియు ఇతరులను కూడా సంతోషం చేసే అదృష్టవంతులైన పిల్లలకు, త్రిదేవ రచయిత అయిన బాబా యొక్క మరియు బ్రహ్మాబాబా యొక్క విశేషం జన్మదిన శుభాకాంక్షలు కూడా మరియు ప్రియస్మృతులు కూడా మరియు వెనువెంట సర్వశ్రేష్ఠాత్మలకు నమస్తే.

## సంతుష్టతకు ఆధారం - సంబంధం, సంపత్తి మరియు ఆరోగ్యం ... 3-4-94

సంతుష్ట స్థితి ద్వారా పరిస్థితులను పరివర్తన చేసుకునే విధిని చెప్పే బాప్‌దాదా తన సంతోషి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు మనోభిరాముడైన బాబా సదా సంతుష్టంగా ఉండేటువంటి తన సంతుష్ట ఆత్మలను లేదా సంతుష్టమణులను చూస్తున్నారు. ఈ ఆత్మిక మణుల యొక్క మెరుపు మొత్తం సభను మెరిపింపచేస్తుంది. సంతోషి ఆత్మలు స్వయానికి కూడా ప్రియం మరియు సర్వులకు కూడా ప్రియం మరియు బాబాకి కూడా ప్రియమైనవారే. అయితే ఇలా ఉన్నారు కదా? ఎందుకంటే ఈ శ్రేష్ఠ బ్రాహ్మణ జీవితంలో అప్రాప్తి అనే పేరే లేదు. సర్వప్రాప్తి సంపన్న ఆత్మలు! ఎక్కడ సర్వప్రాప్తులు ఉంటాయో అక్కడ సంతుష్టత స్వతహాగా మరియు స్వాభావికంగా ఉంటుంది. వారి స్వతహా స్వభావమే సంతోషం యొక్క స్వభావం మరియు సంతుష్టత యొక్క స్వరూపం లేదా స్వభావం, మీ నిజసంస్కారం ఎంత శ్రేష్ఠమైనదంటే అసంతుష్ట ఆత్మ యొక్క అసంతుష్ట తరంగాలు, వాయుమండలాన్ని కూడా సంతోషం యొక్క వాయుమండలంలోకి మార్చేస్తుంది. ఈ సంగమయుగంలో బాప్‌దాదా యొక్క విశేష బహుమతి - సంతుష్టత. సంతుష్టత అనే ఒక విశేషత మిగిలిన విశేషతలన్నింటినీ సహజంగానే మీ సమీపంగా తీసుకువస్తుంది. కానీ సదా సంతుష్టంగా ఉండాలి. పరిస్థితి ఎంత మారినా కానీ సంతుష్టతా స్థితిని పరిస్థితి మార్చలేదు. పర-స్థితియే మారేది. కానీ స్వ సంతుష్ట స్థితి సదా ప్రగతిశీలంగా ఉంటుంది. ఎంత చలింపచేసే పరిస్థితి మీ ముందు వచ్చినా కానీ అది కీలుబొమ్మలాట (పపెట్ షో) చూస్తున్నట్లు అనిపిస్తుంది. అన్నీ ఉంటాయి కానీ అది కీలుబొమ్మ. మరయితే ఏ పరిస్థితి అయినా కీలుబొమ్మలాగా

Created by Universal Document Converter

అనిపిస్తుందా! ఈరోజుల్లో కార్టూన్ షో ఫ్యాషన్ కదా! కార్టూన్ షో ఇష్టం అనిపిస్తుంది కదా! ఆ కార్టూన్ షోలో సింహం కూడా ఉంటుంది, పిల్లి కూడా ఉంటుంది కానీ అవన్నీ ఏమిటి? కార్టూన్‌లు. కథ అంతా ఉంటుంది కానీ అది కార్టూన్ కథ, నిజమైనది కాదు. ఎప్పుడైనా, ఏదైనా పరిస్థితి వస్తే బేహద్ స్క్రీన్‌పై కార్టూన్‌షో జరుగుతుంది లేదా పపెట్‌షో జరుగుతుంది అనుకోండి. ఆ ఆటను చూసి అలజడి అవుతారా లేదా మనోరంజనం అనుభవం చేసుకుంటారా? షో చూడటం బావుంటుంది కదా! ఈ మాయ లేదా ప్రకృతి ఇది కూడా ఒక ఆట. ఈ ఆటని సదా సాక్షిస్థితిలో, సదా సంతుష్టతా స్వరూపంలో చూస్తూ ఉండండి. నేను సంతుష్టమణిని, సంతోష ఆత్మను - అని మీ గౌరవంలో ఉంటూ చూడండి. ఇది సంగమయుగి శ్రేష్టగౌరవం. గౌరవంలో స్థితులవ్వటం వస్తుంది కదా లేదా అలజడి అవ్వటం ఇష్టమనిపిస్తుందా? సదా సంతుష్టత అనే విశేషతను ప్రత్యక్షరూపంలో స్మృతిలో ఉంచుకోండి. ప్రాప్తులలో విశేషంగా సంబంధం మరియు సంపత్తి అవసరం. సంబంధంలో కూడా ఒకవేళ ఒక సంబంధం అయినా అప్రాప్తిగా (లోటు) ఉంటే సంపూర్ణ సంతుష్టత ఉండదు. సంబంధంలో అన్ని సంబంధాలు ఉండాలి మరియు అవినాశిగా ఉండాలి. ఏ సంబంధం అయినా వినాశి అయితే అప్రాప్తి మరియు అసంతుష్టత స్వతహాగా ఉంటాయి. కానీ ఈ ఒక్క వర్తమాన సంగమ యుగంలోనే సర్వ అవినాశి సంబంధాలను ఒకే బాబాతో అనుభవం చేసుకోగలరు. సత్యయుగంలో కూడా చాలా తక్కువ సంబంధాలు ఉంటాయి, అన్నీ ఉండవు కానీ ఈ సమయంలో ఏ సంబంధం యొక్క ఆకర్షణ ఉంటే, ఏ అనుభూతిని చేసుకోవాలనుకుంటే ఆ సంబంధాన్ని పరమాత్మ ద్వారా అనుభవం చేసుకోగలరు. జీవితంలో ప్రతి ఒక్కరికీ వేర్వేరు సంబంధాలు ఇష్టమనిపిస్తాయి. కొంతమందికి తండ్రి సంబంధం అంత మంచిగా అనిపించదు, స్నేహితుని సంబంధం ఇష్టమనిపిస్తుంది. కానీ ఒకే సమయంలో మరియు ఒకని ద్వారానే సర్వ సంబంధాలు ప్రాప్తిస్తాయా? సర్వప్రాప్తులు లభించాయా లేదా ఏమైనా ఉండి పోయాయా? వెనుక కూర్చున్నవారు ఏమనుకుంటున్నారు? ఈరోజు క్రొత్తక్రొత్త వారికి ముందు కూర్చునే అవకాశం ఇచ్చారు. మంచిది,

ఎవరైతే ఈ కల్పంలో మొదటిసారి వచ్చారో వారు చేతులు ఎత్తండి! భలే రండి, బాప్‌దాదా కూడా కోటానుకోట్ల స్నేహ సంపన్నంగా స్వాగతి స్తున్నారు. క్రొత్తవారు అయినప్పటికీ కల్పకల్పాల అధికారులు ఇలా అనుకుంటున్నారా? బాప్‌దాదా సదా చెప్తారు - పెద్దవారు పెద్దవారే కానీ చిన్నవారు తండ్రితో సమానం. అందువలన సదా మీ ఆత్మిక బేహద్ సంపూర్ణఅధికారం యొక్క నిశ్చయం మరియు నషాలో ఉండండి. బేహద్ నషాలో ఉండాలి, హద్దు నషా కాదు. చూడండి, ఎంత శ్రేష్ట అధికారులు అంటే స్వయం సర్వశక్తివంతుడైన బాబాపై అధికారం పెట్టేశారు. పరమాత్మ-అధికారి ఇంతకంటే ఉన్నత అధికారం ఇంకేదైనా ఉంటుందా! బీజం మీది అయినప్పుడు దానిలో వృక్షం అంతా ఇమిడే ఉంటుంది. సర్వసంబంధాల యొక్క అవినాశి అధికారం కూడా తీసుకున్నారు మరియు సంపత్తిలో కూడా ఒకవేళ స్థూలసంపత్తి ఉన్నా కూడా సదా సంతుష్టంగా ఉండలేరు. స్థూలసంపత్తితో పాటు సర్వగుణాల సంపత్తి, సర్వశక్తుల సంపత్తి మరియు శ్రేష్టసంపన్న జ్ఞాన సంపత్తి లేకపోతే సదా సంతుష్టంగా ఉండలేరు. కానీ మీ అందరి దగ్గర ఈ శ్రేష్టసంపత్తులు అన్నీ ఉన్నాయి. సంపత్తివంతులు కదా? ప్రపంచం వారు కేవలం స్థూలసంపత్తి గలవారికి సంపత్తి భవ! అనే వరదానం ఇస్తారు కానీ మీ అందరికీ పరమాత్మ బాబా సర్వశ్రేష్ఠ సంపత్తిభవ! అనే

Created by Universal Document Converter

వరదానం ఇస్తున్నారు. మరయితే సంపత్తులన్నీ ఉన్నాయి కదా లేక ఏమైనా తక్కువగా ఉన్నాయా? పూర్తిగా ఉన్నాయా? వెనుక ఉన్నవారిపై అందరికంటే ఎక్కువ ధ్యాస ఉంది. ముందు వారికి బాబాపై ఎక్కువ ధ్యాస ఉంది మరియు బాబా యొక్క ధ్యాస వెనుక ఉన్నవారిపై ఎక్కువగా ఉంది. ఎంత దూరంలో ఉన్నారో అంతగా నయనాలలో ఇమిడి ఉన్నారు.

సాకారవతనంలో సాకార విషయాలు ఉంటాయి. పరంధామంలో ఆత్మలైన మీరందరు ఎంత సమీపంగా ఉంటారో చూడండి! అందరూ కలిసి ఉంటారు కదా మరియు సూక్ష్మవతనం కూడా ఎంత బేహద్ అంటే ఎవరు ఎంత సమీపంగా రావాలంటే అంత సమీపంగా రావచ్చు. కానీ పిల్లల స్నేహం నిరాకారి మరియు ఆకారిని కూడా సాకారిగా చేస్తుంది. బాబా ఏమంటారు? అలాగే, చిత్తం ప్రభూ! అంటారు. పిల్లలు తండ్రికి కూడా యజమానులు కదా! యజమానిని ప్రభువు అని కూడా అంటారు మరియు పిల్లలను కూడా యజమాని అంటారు. మీరందరు ఎవరు? సంతుష్టమణులు. సంబంధంలో కూడా సంతుష్టం మరియు సంపత్తిలో కూడా సంతుష్టం. సంబంధం, సంపత్తి మరియు మూడవది స్వస్థత అనగా ఆరోగ్యం. మీరందరు ఆరోగ్యవంతులేనా లేక అనారోగ్యంగా ఉన్నారా? ఆత్మ అయితే ఆరోగ్యంగా ఉంది కదా, శరీరం గురించి అయితే ఏమీ పర్వాలేదు, ఆత్మ సదా శక్తిశాలిగా ఉండాలి. సంగమయుగంలో శ్రేష్ట ఆరోగ్యం – ఆత్మ యొక్క ఆరోగ్యం. ఈ సమయంలోని ఆత్మ యొక్క ఆరోగ్యం జన్మజన్మలకు శారీరక ఆరోగ్యాన్ని కూడా ఇప్పిస్తుంది. కానీ ఈ సమయంలో ప్రకృతి కూడా కొంచెం తన రూపం చూపిస్తుంది. ఇదేమీ గొప్ప విషయం కాదు. ఇది కూడా కార్టూన్ షో. అయితే సర్వప్రాప్తులు ఉన్నాయి కదా! సంబంధం కూడా, సంపత్తిభవ కూడా, సర్వసంబంధభవ కూడా మరియు సదా ఆరోగ్యవాన్ భవగా కూడా అయ్యారు. మూడు వరదానాలు వరదాత బాబా నుండి లభించాయి. కనుక వరదానాలను సమయానుసారంగా కార్యంలో ఉపయోగించండి. కేవలం వరదానం విని సంతోషపడిపోకండి – నాకు చాలా మంచి వరదానం వచ్చింది అని లేదా కేవలం నోట్ చేసుకుని ఉంచుకోవటం కూడా కాదు కానీ సమయానికి వరదానాన్ని కర్మలో ఉపయోగించటం ద్వారా వరదానం స్థిరంగా ఉంటుంది. వరదానాలను సమయానుసారం కార్యంలో ఉపయో గించకపోతే వరదానం ఫలించదు. వరదానం అనేది అవినాశి తండ్రి ఇచ్చినది, కానీ వరదానాన్ని ఫలీభూతం చేయాలి. బీజం అయితే ఉంది కానీ దాని ద్వారా ఎన్ని ఫలాలు పొందుతారో అది మీ చేతుల్లో ఉంది. కొంతమంది కేవలం వరదానం యొక్క బీజాన్ని చూసి సంతోషపడిపోతూ ఉంటారు – చాలా మంచిది, చాలా మంచిది లభించింది అని కానీ ఫలదాయకంగా చేసుకోండి. మాటిమాటికి స్మృతి అనే నీరు ఇవ్వండి, వరదాన స్వరూపంలో స్థితులయ్యే ఎండను ఇవ్వండి, అప్పుడు చూడండి వరదానం సదా ఫలీభూతం అవుతూ ఉంటుంది మరియు మిగిలిన వరదానాలను కూడా వెంట తీసుకువస్తుంది. అప్పుడు వరదానాల ఫలస్వరూపంగా అయిపోతారు. ఈరోజు ఈ త్రి (మూడు) వరదానాలను ఫలీభూతం చేసుకోవాలి మరియు సమయానికి తప్పక స్మృతిలో ఉంచుకోవాలి. సమయానికి మర్చిపోతున్నారు, ఆ తర్వాత ఈ వరదానం అయితే ఉంది అని చదువుకుంటూ ఉంటున్నారు. వరదానాలను ఎంతగా సమయానికి కార్యంలో ఉపయోగిస్తారో అంత ఆ వరదానం మరింత శ్రేష్టస్వరూపాన్ని చూపిస్తూ ఉంటుంది. అయితే అందరికీ వరదానం లభించింది కదా! మంచిది.

Created by Universal Document Converter

దూరంగా కూర్చున్నా మనస్సులో సమీపంగా ఉన్న నలువైపుల పిల్లలకు, నలువైపుల దేశ విదేశాలలో ఉన్న సంతోషి ఆత్మలందరికీ, సంతుష్టమణులకు, సర్వప్రాప్తి సంపన్న ఆత్మలకు, ఎవరైతే స్మృతి, కార్డులు, ఉత్తరాలు పంపారో వారందరికీ, విశేషంగా ఈరోజు గురించి పంపారో వారందరికి విశేషంగా ఈనాటి యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు స్వీకరించండి. దూరంగా కూర్చున్నా కానీ మనస్సులో జరుపుకుంటున్నా, సన్ముఖంగా జరుపుకుంటున్నా , కార్డులు లేదా ఉత్తరాలు మొదటే వతనానికి చేరుకుంటాయి. అందరి ఉత్తరాలు, కార్డులు మరియు శుభసంకల్పాల స్మృతి, శుభభావనల స్మృతికి బదులుగా బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు మరియు పిల్లల నుండి యజమానులుగా అయ్యేవారికి నమస్తే. మంచిది.

## స్నేహానికి బదులు ఇవ్వటం అంటే స్వయాన్ని పరివర్తన చేసుకోవటం ... 14-4-94

శుభసంకల్పాల గొప్పతనాన్ని చెప్పే, స్నేహి మరియు శక్తిమూర్తి బాప్‌దాదా తన స్నేహి పిల్లల సభను చూస్తూ మాట్లాడుతున్నారు -

ఈరోజు స్నేహ మరియు శక్తిమూర్తి బాప్‌దాదా నలువైపుల ఉన్న తన స్నేహిపిల్లలను చూస్తున్నారు. సాకారంలో ఎంత పెద్ద సభ ఉందో దానికంటే పెద్ద సభ ఆకారి రూపంలో ఉంది. సాకార రూపధారి మరియు ఆకార రూపధారి పిల్లలందరు బాప్‌దాదా యొక్క స్నేహ బాహువులలో ఇమిడిపోయారు. స్నేహ భుజాలు ఎంత పెద్దవి! నది సాగరంలో కలిసిపోయినట్లు నలువైపుల ఉన్న పిల్లలందరు స్నేహం భుజాలలో ఇమిడిపోయారు. స్నేహ భుజాలు మరియు స్నేహసాగరుడు బేహద్. పిల్లలందరు నెంబర్‌వారీగా ఉన్నా కానీ స్నేహంలో అందరూ బంధింపబడి ఉన్నారు. పిల్లలందరిలో బాప్‌దాదా యొక్క స్నేహం ఇమిడి ఉంది. స్నేహశక్తి ద్వారానే అందరు ముందుకు ఎగురుతూ వెళ్తున్నారు. స్నేహం అనే విమానం పిల్లలందరినీ తనువు ద్వారా, మనస్సు ద్వారా, హృదయం ద్వారా బాబాకి సమీపంగా తీసుకువచ్చింది. స్నేహం యొక్క విమానం వేగంగా సెకనులో బాబాకి సమీపంగా తీసుకువస్తుంది. జ్ఞానము, యోగము, ధారణ వీటిలో శక్తిననుసరించి నెంబర్‌వారీగా ఉన్నారు కానీ స్నేహంలో అందరు స్వయాన్ని నెంబర్‌వన్‌గా అనుభవం చేసుకుంటున్నారు. స్నేహం పిల్లలందరికీ బ్రాహ్మణజీవితం ప్రసాదించే ముఖ్య ఆధారం. నిరంతరయోగులేనా? నిరంతర జ్ఞానస్వరూపులేనా? జ్ఞాని కాదు జ్ఞాన స్వరూపులేనా? అని అడిగితే ఆలోచిస్తారు, అవును కానీ....అంటారు. నిరంతర ధారణా స్వరూపులేనా అని అడిగితే ఏమంటారు? లక్ష్యం అయితే ఉంది కానీ నిరంతర స్నేహీలేనా? అని అడిగితే అవును అంటారు. స్నేహంలో అందరు పాస్ అయిపోయారు. కొందరు పాస్‌విత్‌ఆనర్ మరియు కొందరు పాస్. పాస్ అయిపోయారు కదా? డబల్ విదేశీయులు, భారతవాసీయులు అందరూ పాస్ అయిపోయారా?

Created by Universal Document Converter

దూరంగా కూర్చున్నా మనస్సులో సమీపంగా ఉన్న నలువైపుల పిల్లలకు, నలువైపుల దేశ విదేశాలలో ఉన్న సంతోషి ఆత్మలందరికీ, సంతుష్టమణులకు, సర్వప్రాప్తి సంపన్న ఆత్మలకు, ఎవరైతే స్మృతి, కార్డులు, ఉత్తరాలు పంపారో వారందరికీ, విశేషంగా ఈరోజు గురించి పంపారో వారందరికి విశేషంగా ఈనాటి యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు స్వీకరించండి. దూరంగా కూర్చున్నా కానీ మనస్సులో జరుపుకుంటున్నా, సమ్ముఖంగా జరుపుకుంటున్నా , కార్డులు లేదా ఉత్తరాలు మొదటే వతనానికి చేరుకుంటాయి. అందరి ఉత్తరాలు, కార్డులు మరియు శుభసంకల్పాల స్మృతి, శుభభావనల స్మృతికి బదులుగా బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు మరియు పిల్లల నుండి యజమానులుగా అయ్యేవారికి నమస్తే. మంచిది.

## స్నేహానికి బదులు ఇవ్వటం అంటే స్వయాన్ని పరివర్తన చేసుకోవటం ... 14-4-94

శుభసంకల్పాల గొప్పతనాన్ని చెప్పే, స్నేహి మరియు శక్తిమూర్తి బాప్‌దాదా తన స్నేహి పిల్లల సభను చూస్తూ మాట్లాడుతున్నారు -

ఈరోజు స్నేహ మరియు శక్తిమూర్తి బాప్‌దాదా నలువైపుల ఉన్న తన స్నేహిపిల్లలను చూస్తున్నారు. సాకారంలో ఎంత పెద్ద సభ ఉందో దానికంటే పెద్ద సభ ఆకారి రూపంలో ఉంది. సాకార రూపధారి మరియు ఆకార రూపధారి పిల్లలందరు బాప్‌దాదా యొక్క స్నేహ బాహువులలో ఇమిడిపోయారు. స్నేహ భుజాలు ఎంత పెద్దవి! నది సాగరంలో కలిసిపోయినట్లు నలువైపుల ఉన్న పిల్లలందరు స్నేహం భుజాలలో ఇమిడిపోయారు. స్నేహ భుజాలు మరియు స్నేహసాగరుడు బేహద్. పిల్లలందరు నెంబర్‌వారీగా ఉన్నా కానీ స్నేహంలో అందరూ బంధింపబడి ఉన్నారు. పిల్లలందరిలో బాప్‌దాదా యొక్క స్నేహం ఇమిడి ఉంది. స్నేహశక్తి ద్వారానే అందరు ముందుకు ఎగురుతూ వెళ్తున్నారు. స్నేహం అనే విమానం పిల్లలందరినీ తనువు ద్వారా, మనస్సు ద్వారా, హృదయం ద్వారా బాబాకి సమీపంగా తీసుకువచ్చింది. స్నేహం యొక్క విమానం వేగంగా సెకనులో బాబాకి సమీపంగా తీసుకువస్తుంది. జ్ఞానము, యోగము, ధారణ వీటిలో శక్తిననుసరించి నెంబర్‌వారీగా ఉన్నారు కానీ స్నేహంలో అందరు స్వయాన్ని నెంబర్‌వన్‌గా అనుభవం చేసుకుంటున్నారు. స్నేహం పిల్లలందరికీ బ్రాహ్మణజీవితం ప్రసాదించే ముఖ్య ఆధారం. నిరంతరయోగులేనా? నిరంతర జ్ఞానస్వరూపులేనా? జ్ఞాని కాదు జ్ఞాన స్వరూపులేనా? అని అడిగితే ఆలోచిస్తారు, అవును కానీ....అంటారు. నిరంతర ధారణా స్వరూపులేనా అని అడిగితే ఏమంటారు? లక్ష్యం అయితే ఉంది కానీ నిరంతర స్నేహీలేనా? అని అడిగితే అవును అంటారు. స్నేహంలో అందరు పాస్ అయిపోయారు. కొందరు పాస్‌విత్‌ఆనర్ మరియు కొందరు పాస్. పాస్ అయిపోయారు కదా? డబల్ విదేశీయులు, భారతవాసీయులు అందరూ పాస్ అయిపోయారా?

Created by Universal Document Converter

పాస్ అవ్వకపోతే పాస్ అంటే సమీపంగా రాలేరు. సమీపంగా వచ్చారంటే పాస్ అయిపోయినట్లే. స్నేహం అంటే సమీపంగా ఉండాలి మరియు పాస్ అవ్వాలి మరియు ప్రతి పరిస్థితిని చాలా సహజంగా దాటేయాలి. అందరు మూడింటిలో పాస్ అయిపోయారు కదా? పాస్ చేయటం అంటే దాటటం కూడా సహజం కదా లేదా దాటడంలో అప్పుడప్పుడు కష్టంగా, అప్పుడప్పుడు సహజంగా అనుభవం చేసుకుంటున్నారా? సమీపంగా ఉండటంలో అయితే ఆనందమే ఆనందం మరియు దాటటంలో నెంబర్‌వారీగా ఉన్నారా లేదా నెంబర్‌వన్‌గా ఉన్నారా? నెంబర్‌వన్ అనటంలేదు, నిశ్శబ్దం అయిపోయారు అంటే ఏదో ఉంది. కానీ సమయానుసారం స్నేహశక్తి ద్వారా దాటడం కూడా సమీపంగా ఉండటం ఎంత సహజమో అంత సహజంగా అవుతుంది మరియు అవ్వవలసిందే మరియు ఎప్పుడైతే దాటడం సదా సహజం అయిపోతుందో అప్పుడు పాస్ అవ్వడం ఏమిటి, పాస్ అయ్యే తీరుతారు. పాస్ అవ్వాల్సిందే ఇది పక్కా నిశ్చయం. కేవలం రిపీట్ చేయాలి. ఇంత స్థిర నిశ్చయం ఉంది కదా? దూరంగా ఉన్నా కానీ అందరూ సమీపమే కదా! హృదయ సింహాసనంలో ఉన్నారు. కొందరు నయనజ్యోతులు, కొందరు హృదయ సింహాసనాధికారులు. అన్నింటికంటే సమీపమైనవి - నయనాలు మరియు హృదయం. మీరందరు ఓంశాంతి భవనంలో కూర్చోలేదు, బాప్‌దాదా యొక్క హృదయసింహాసనంపై లేదా నయనజ్యోతులుగా నయనాలలో ఇమిడి ఉన్నారు. ఇమిడి ఉన్నవారు ఎప్పుడూ దూరం అవ్వరు.

ఈ సంవత్సరం ఏమి చేస్తారు? ఈ సంవత్సరంలో ఇది అంతిమ కలయిక అని అనటం అయితే అంటారు కానీ అంత్యం, ఆది యొక్క స్మృతిని ఎక్కువ ఇప్పిస్తుంది. ఆది అనేది మధ్యను స్మృతి ఇప్పిస్తుంది కానీ అంత్యం ఆదిని స్మృతి ఇప్పిస్తుంది. కనుక ఇది అంత్యం కాదు, ఆది. తీవ్రవేగంతో ఎగరడానికి ఆది. అనాది స్వరూపం అంటే ఆత్మ స్వరూపం అయితే అనాది స్వరూపం యొక్క వేగం ఎంత? ఎంత తీవ్ర వేగం? ఈనాటి రకరకాల విజ్ఞానసాధనాల తీవ్ర వేగంకంటే తీవ్రవేగం. విజ్ఞానసాధనాల యొక్క వేగాన్ని విజ్ఞానం ద్వారా తగ్గించవచ్చు మరియు పట్టుకోవచ్చు కానీ ఆత్మ యొక్క వేగాన్ని ఇప్పటి వరకు ఎవరు పట్టుకోలేకపోయారు మరియు పట్టుకోలేరు. దీనిలోనే విజ్ఞానం ఫెయిల్ అయినట్లు భావిస్తారు. ఎక్కడ విజ్ఞానం ఫెయిల్ అయ్యిందో అక్కడ శాంతిశక్తి ద్వారా ఏది కావాలంటే అది చేయవచ్చు.ఆత్మశక్తి యొక్క విమానం యొక్క తీవ్రవేగాన్ని ఆరంభించండి. స్వ పరివర్తనలో లేదా ఎవరి వృత్తినైనా పరివర్తన చేయటంలో, వాయుమండలాన్ని పరివర్తన చేయటంలో, సంబంధ, సంపర్కాల పరివర్తనలో ఇప్పుడు తీవ్రవేగాన్ని తీసుకురండి. తీవ్రతకు గుర్తు - ఆలోచించగానే అయిపోవాలి. ఆలోచించాను... అయిపోతుంది...అని అనకూడదు. ఆలోచించగానే అయిపోవాలి, సంకల్పం, మాట మరియు కర్మ మూడూ వెనువెంట శ్రేష్టంగా ఉండాలి. వ్యర్థ లేదా వ్యతిరేక సంకల్పాలను పరిశీలిస్తే వాటి వేగం చాలా తీవ్రంగా ఉంటుంది. ఇప్పుడిప్పుడే సంకల్పం వస్తుంది, ఇప్పుడిప్పుడే మాట్లాడేశారు, ఇప్పుడిప్పుడే చేసేశారు కూడా! సంకల్పం, మాట, కర్మ మూడు కలిసి చాలా వేగంగా జరిగిపోతాయి. వాటి వేగం యొక్క ఆవేశం ఎంత తీవ్రంగా ఉంటుందంటే ఆ ఆవేశంలో శ్రేష్ఠ సంకల్పం, కర్మ, మర్యాద, బ్రాహ్మణజీవితం యొక్క మహానత యొక్క తెలివి సమాప్తి అయిపోతుంది. వ్యర్థం యొక్క ఆవేశం - సత్యత యొక్క స్మృహను, యదార్థత యొక్క తెలివిని సమాప్తి చేసేస్తుంది మరియు కొంచెం సమయం తర్వాత తెలివి వచ్చి - చేయాలనుకోలేదు, యదార్థం కాదు కానీ

Created by Universal Document Converter

అని ఆలోచిస్తున్నారు. కానీ ఆ సమయంలో ఆ ఆవేశంలో యదార్ధాన్ని గ్రహించకుండా అయదార్ధాన్ని యదార్ధంగా అనుభవం చేసుకుంటున్నారు. కనుక వ్యర్ధం యొక్క ఆవేశం తెలివిని సమాప్తి చేసేస్తుంది. ఈ సంవత్సరం పిల్లలందరు విశేషంగా వ్యర్ధం నుండి అమాయకులు అవ్వండి. మీరు ఎప్పుడైతే సత్యయుగీ రాజ్యంలో ఉండేవారో అప్పుడు వ్యర్ధం మరియు మాయతో అమాయకులుగా ఉండేవారు అందువలనే దేవతలను మహాన్ఆత్మలు అని, సాధుస్వభావం కలిగినవారు అని అంటారు అటువంటి మీ ఆ సంస్కారాన్ని వెలుపలికి తీయండి, వ్యర్ధం యొక్క అవిద్యా స్వరూపంగా అవ్వండి. సమయం, శ్వాస, మాట, కర్మ అన్నింటిలో వ్యర్ధం నుండి అవిద్య అంటే అమాయకులు అవ్వండి. ఎప్పుడైతే వ్యర్ధం నుండి అవిద్యాగా అవుతారో అప్పుడు దివ్యత స్వతహాగానే, సహజంగానే అనుభవం అవుతుంది మరియు అనుభవం చేయించగలరు. పురుషార్ధం అయితే చేస్తూనే ఉన్నాము..... అని ఇప్పటి వరకు ఇదే ఆలోచించకండి. పురుషుడు ఈ రథంపై సవారీ చేస్తున్నాడు అంటే పురుషుడిగా అయ్యి రథం ద్వారా చేయించాలి - దీనినే పురుషార్ధం అని అంటారు. పురుషార్ధం నడుస్తుంది అని అనటంకాదు కానీ పురుషార్ధి సదా ఎగురుతున్నారు అనాలి. వారినే యదార్ధపురుషార్ధి అని అంటారు. పురుషార్ధం అంటే ఒకసారి చేసిన పొరపాటు మాటిమాటికి చేయమని అర్ధం కాదు ఇలా పురుషార్ధాన్ని మీ సాకుగా చేసుకోకండి. యదార్ధ పురుషార్ధిగా ఉండాలి, స్వభావం కూడా స్వాభావికంగా, అతి సహజంగా ఉండాలి. ఇప్పుడు శ్రమను తొలగించుకోండి. అల్పకాలిక ఆధారాల తోడు, దీనిని వేరుగా పెట్టుకుని ఉంచారు ఈ అల్పకాలిక తోడు యొక్క ఒడ్డుని ఇప్పుడు వదిలేయండి. ఎప్పటి వరకు ఈ హద్దులు ఉంటాయో అప్పటి వరకు బాబా యొక్క తోడు అనుభవం అవ్వదు. మరియు బాబా యొక్క తోడు లేనప్పుడే హద్దు యొక్క ఒడ్డులను ఆధారంగా చేసుకుంటున్నారు. మీ స్వభావ, సంస్కారాల యొక్క, లేదా పరిస్థితుల యొక్క హద్దులు ఏవైతే తయారుచేసుకున్నారో అవన్నీ, అల్పకాలికంగా కనిపించేవన్నీ మోసం చేసేవి. మోసపోకండి. బాబా యొక్క తోడు మీ ఛత్రఛాయ. అల్పకాలిక విషయాలు మోసపూరితమైనవి. మాయ యొక్క మధురాతి మధుర విషయాలు చాలా వింటూ ఉంటారు, చాలా విన్నారు కూడా! ఎలా అయితే ద్వాపరయుగంలో శాస్త్రాలు తయారుచేసేవారు చాలా తెలివైనవారు, ఎంత మధురాతి మధుర విషయాలు తయారుచేసారో కదా! విషయాలు తయారుచేయటంలో ఒకరికంటే ఒకరు తెలివైనవారు. విషయాలు తయారుచేయకండి, విషయాలు చూడకండి, విషయాలు చేయకండి. మరి ఏమి చేయాలి? బాబాని చూడండి, బాబా సమానంగా చేయండి, బాబా సమానంగా తయారవ్వండి. ఏదైనా విషయం ఎదురుగా వస్తే విషయాలు తయారుచేయటం సెకనులో వస్తుంది ఎందుకంటే మాయ యొక్క వేగం కూడా తీవ్రంగా ఉంటుంది కదా! ఎంత సుందరమైన విషయాలు తయారు చేస్తున్నారంటే అవి విని బాబాకి కూడా నవ్వు వస్తుంది మరియు ఇతరులు అయితే వాటికి ప్రభావితం అయిపోతున్నారు - బాగా చెప్పారు, చాలా బావుంది, సరైన విషయం అని ఇతరులకు మరియు స్వయానికి కూడా మంచిగా అనిపిస్తుంది. కానీ సమయం యొక్క తీవ్రవేగాన్ని చూసి ఇప్పుడు ఈ హద్దుల నుండి తీవ్ర వేగంతో ఎగిరిపోవాలి. ఈ అనేకరకాల విషయాలు వ్యర్ధం యొక్క రోల్‌ని తయారుచేస్తూ ఉంటాయి. రోల్‌పై రోల్ తయారైపోతూ ఉంటుంది. అందువలన దీనితో అమాయకులు అవ్వండి. ఈ అమాయకస్థితి ద్వారా తయారైపోయిన సేవావేదిక మీ ఎదురుగా వస్తుంది. ఈ సంవత్సరం యొక్క యదార్ధ

Created by Universal Document Converter

పురుషార్థానికి ప్రత్యక్షఫలానికి గుర్తు - తయారుగా ఉన్న సేవ మీ ఎదురుగా వస్తుంది. వ్యర్థాన్ని ఎదుర్కోవడాన్ని సమాప్తి చేయండి అప్పుడు సేవా అవకాశం మీ ఎదురుగా వస్తుంది. మీరందరు అనేక సంవత్సరాలుగా సేవకు నిమిత్తం అయ్యారు, ఇప్పుడు ఇతరులను నిమిత్తంగా చేసే సేవకు నిమిత్తం అవ్వండి. వారు మైక్ మరియు మీరు మైట్. చాలా సమయం మీరు మైక్ అయ్యారు, ఇప్పుడు ఇతరులను మైక్‌గా చేయండి, మీరు మైట్ అవ్వండి. మీ మైట్‌తో మైక్ నిమిత్తం అవ్వాలి. దీనినే తీవ్రవేగవంత విమానం అని అంటారు. ఏమి చేయాలో అర్థమైందా? వేగవంతమైన విమానమే కదా! లేక అప్పుడప్పుడు వేగంగా, అప్పుడప్పుడు నెమ్మదిగా నడుస్తుందా? సదా తీవ్ర వేగవంత విమానంలో ఎగురుతూ ఉంటారు. మేఘాలను చూసి భయపడకండి, ఈ విషయాలే మేఘాలు, వీటిని సెకనులో దాటేయండి. విధిని తెలుసుకోండి మరియు ఆ విధి ద్వారా సిద్ధిని పొందండి. ఒకవైపు మంత్రతంత్రాల శక్తి కానీ మీది విధిసంపన్న సిద్ధి శక్తి. మంత్రతంత్రాలు అల్పకాలికమైనవి కానీ విధి ద్వారా సిద్ధి అనేది సదాకాలికం.

బాప్‌దాదా ఇప్పుడు ఈవిధమైన గ్రూపుని కోరుకుంటున్నారు - మనస్సులో, మాటలో, సంపర్కంలో సదా అర్జునుడిగా ఉండాలి. నేను ఏది చేస్తారో నన్ను చూసి ఇతరులు చేస్తారు (నేను అంటే దేహాభిమానంతో కూడినది కాదు, నేను అంటే నేను (శ్రేష్టాత్మను) ఇలా ఎవరు చేస్తారో వారే అర్జునులు. మొదటి నెంబరు - అర్జునుడు అనే మహిమ ఉంది కదా! అర్జునులు అనగా అలౌకిక జనులు. ఇటువంటి గ్రూపుని బాప్‌దాదా చూడాలనుకుంటున్నారు. విషయాలను చూడకండి, ఇతరులను చూడకండి, ఇతరుల వ్యర్థాన్ని వినకండి, కేవలం అలౌకికంగా ఉండాలి. సంకల్పం, మాట, కర్మ అన్నింటిలో అలౌకికత, దివ్యత యొక్క మెరుపు ఉండాలి. అటువంటి వారినే అర్జునులు లేదా అలౌకిక జనులు అని అంటారు. ఇటువంటి గ్రూప్‌ని ఆ సంవత్సరం తయారుచేస్తారా లేదా మరలా సంవత్సరం తయారుచేస్తారా? ఈ గ్రూప్‌లో రావాలి అనుకుంటున్నవారు చేతులెత్తండి! నేను తయారవ్వాలి, నేను అర్జునుడిని అనేవారు. ఏంచేయము.. అయిపోతుంది..పరిస్థితులు అలాంటివి..సహాయం లభించడంలేదు.. ఆశీర్వాదాలు లభించడంలేదు..తోడు లభించడంలేదు..అనే సమాచారం రాకూడదు. ఎవరికైతే కొంచెం సమయం కావాలో వారు చేతులు ఎత్తండి! ఒకటి, రెండు నెలలు కావాలా లేదా ఒక సంవత్సరం కావాలా? ఏ గ్రూప్ వచ్చినా వారిని అడిగి తర్వాత ఫలితం చెప్పండి. ముందు టీచర్స్, ఎందుకంటే ఎవరైతే నిమిత్తంగా అవుతారో వారి సూక్ష్మ వాయుమండలం, తరంగాలు తప్పక వెళ్తాయి. కోటానుకోట్ల రెట్లు పుణ్యం కూడా లభిస్తుంది మరియు కోటానుకోటి రెట్లు నిమిత్తంగా కూడా అవుతారు. మరే మాట లేదు కదా! టీచర్‌గా అవ్వటం చాలా మంచిది, గద్దె లభిస్తుంది కదా! దాదీ, దీదీ అనే టైటిల్ కూడా లభిస్తుంది కదా! కానీ బాధ్యత కూడా అంతగానే ఉంటుంది. ఈ సంవత్సరంలో ఏదోక నవీనత చూపించండి. చేతులైతే చాలాసార్లు ఎత్తాము, ప్రతిజ్ఞలు కూడా చాలా సంవత్సరాల నుండి చేస్తున్నాము అని అనుకోకండి, ఈవిధమైన సంకల్పాలు సూక్ష్మంగా కూడా రాకూడదు, ఇతరుల గురించి కూడా రాకూడదు. ఈ సంకల్పాలు కూడా ఢీలా చేస్తాయి. ఇది ఇలా నడుస్తూనే ఉంటుంది, ఇది ఇలా అవుతూనే ఉంటుంది...ఈ తరంగాలు కూడా బలహీనం చేసేస్తాయి. ధృఢసంకల్పం చేయండి, ధృడత సఫలతను తప్పక తీసుకువస్తుంది. బలహీన సంకల్పాలను ఉత్పన్నం చేయకండి. వాటి పాలనలో చాలా సమయం వ్యర్థం అయిపోతుంది. ఇవి చాలా త్వరగా ఉత్పన్నం అవుతాయి. ఒక

Created by Universal Document Converter

సెకనులో వంద పుడతాయి అప్పుడు వాటిని పాలన చేయటంలో ఎంత సమయం పడుతుంది! తొలగించు కోవడానికి శ్రమించవలసి వస్తుంది కూడా మరియు సమయం కూడా పడుతుంది మరియు బాప్‌దాదా యొక్క వరదానం లేదా ఆశీర్వాదాల నుండి కూడా వంచితం అయిపోతారు. శుద్ధసంకల్పాలతో ఎలా బంధించాలి లేదా ఆక్రమించాలి అంటే అది అందరి కొరకు ఒక ఛత్రఛాయ అవ్వాలి. ఎవరైనా కొద్దిగా బలహీనంగా ఉన్నా వారి కొరకు కూడా ఈ శుద్ధ సంకల్పాల ఆక్రమణ ఛత్రఛాయ వలె అవ్వాలి, రక్షణా సాధనం అవ్వాలి, కోట అవ్వాలి. శుద్ధసంకల్పాల శక్తిని ఇప్పుడు తక్కువగా గ్రహించారు. ఒక శుద్ధ లేదా శ్రేష్ట శక్తిశాలి సంకల్పం ఎంత అద్భుతం చేయగలదో ఆ అనుభూతిని ఈ సంవత్సరంలో చేసుకుని చూడండి. అభ్యాసం మొదట్లో యుద్ధం జరుగుతుంది, వ్యర్ధసంకల్పం, శుద్ధసంకల్పాన్ని కట్ చేస్తుంది. ఎలా అయితే కౌరవులు,పాండవుల బాణాలతో యుద్ధాన్ని చూపిస్తారు కదా! ఒక బాణం మరో బాణాన్ని దారిలోనే సమాప్తి చేసేస్తుంది, అలాగే సంకల్పం, సంకల్పాన్ని సమాప్తి చేయడానికి ప్రయత్నిస్తుంది మరియు చేస్తుంది కానీ ధృఢసంకల్పం ఉన్నవారికి తోడు బాబా. వారికి విజయీ తిలకం సదా ఉంటుంది. ఇప్పుడు దీనిని ప్రత్యక్షం చేయండి అప్పుడు వ్యర్ధం స్వతహాగా గుప్తం అయిపోతుంది. వ్యర్ధానికి సమయం ఇస్తున్నారు, కట్ చేయటంలేదు కానీ దాని రంగులోకి వచ్చేస్తున్నారు. సెకను కంటే తక్కువ సమయంలో కట్ చేయండి.

శుద్ధసంకల్పాలతో సమాప్తి చేయండి. సర్వుల శుభసంకల్పాల వాయుమండలం యొక్క ఆక్రమణ అద్భుతం చేసి చూపిస్తుంది. అవ్వటం లేదు, చేయటం అయితే చాలా చేస్తున్నాము, వినటం చాలా వింటున్నాము, చాలా మంచిగా కూడా అనిపిస్తుంది కానీ అవ్వటంలేదు అని ముందు నుండే ఇలా ఆలోచించకండి. ఈ వ్యర్ధవాయుమండలం కూడా బలహీనంగా చేసేస్తుంది. అవ్వవలసిందే అనే ధృడత పెట్టుకోండి, ఎగిరిపోండి. చేయలేనిది ఏముంది? కానీ మొదట స్వయంపై ధ్యాస పెట్టుకోండి. స్వయం యొక్క ధ్యాసయే ఒత్తిడిని సమాప్తి చేస్తుంది. ఏమి చేయాలో అర్ధమైందా? ఇది ఇలా అవుతూనే ఉంటుంది, ఇంతకు ముందు కూడా ప్రతిజ్ఞ చేసాము అని ఎవరైనా అంటే మీరు వినకండి. దీనిలో బలహీనులకి సహకరించకండి, వారిని మీ తోడుగా చేసుకోండి. ఒకవేళ ఎవరైనా ఇలా,అలా మాట్లాడుతుంటే ఒకరికొకరు శుభం మాట్లాడండి, శుభం ఆలోచించండి, శుభం చేయండి అని చెప్పండి. అందరు సంతోషంగా, సంతుష్టంగా ఉన్నారు కదా, అందరితో మాట్లాడాను కదా? ఇది కూడా బాబా యొక్క స్నేహం. స్నేహానికి గుర్తు – స్నేహి యొక్క లోపాన్ని చూడలేరు. స్నేహి యొక్క పొరపాటుని తమ పొరపాటుగా భావిస్తారు. బాబా కూడా ఎప్పుడైనా పిల్లల గురించి ఏ విషయం అయినా వింటే అది నా విషయం అనుకుంటారు. కనుక స్నేహిగా, సంపన్నంగా, సంపూర్ణంగా, సమానంగా చూడాలనుకుంటున్నారు. అందరు స్నేహంతో ఒక మాట బాప్‌దాదా ముందు మనస్సుతో, పాటలతో, మాటలతో, సంకల్పంతో తప్పక చెప్తున్నారు, బాప్‌దాదా అయితే అందరివీ వింటారు. అందరు ఒక విషయాన్ని మాటిమాటికి చెప్తున్నారు – బాబా యొక్క స్నేహానికి బదులు ఏమి ఇవ్వాలి? అని. ఎందుకంటే ఎలా ఉండేవారు ఎలా అయిపోయారో కదా! కోట్లలో కొద్దిమంది అయితే అయిపోయారు కదా! కానీ కొద్దిమందిలో కొద్దిమంది అవ్వలేదు. కోట్లలో కొద్దిమందిగా అయితే అయిపోయారు, దీనిలో అందరు పాస్ అయిపోయారు. బాబా బదులు ఏమి కోరుకుంటున్నారు? బాబాకి బదులు ఏమిటంటే – మిమ్మల్ని

Created by Universal Document Converter

మీరు పరివర్తన చేసుకోవాలి. అర్థమైందా? అంతే, ఇదే బదులు. ఇదైతే చేయగలరు కదా? స్నేహం కోసం ఇది కూడా చేయలేరా! పైపై స్నేహం కాదు కదా! స్నేహం కోసం త్యాగం చేయడానికి తయారేనా? బాబా ఏ ఆజ్ఞ ఇచ్చినా తయారేనా? స్నేహం అందరికీ వందశాతం ఉందా లేదా శాతం ఉందా? మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోవడానికి తయారేనా? స్నేహం దృష్టిలో ఇది త్యాగమా లేదా భాగ్యమా? భక్తులైతే తల తీసి ఇచ్చేయడానికి తయారుగా ఉన్నారు కానీ మీరు రావణుని తల తీసి ఇవ్వడానికి తయారేనా? శరీరం యొక్క తల తీసేయకండి, రావణుని తల తీసేయండి. ఐదు తలలను తీసేస్తారా లేక ఒకటి - రెండు ఉంచుతారా? బలహీనత యొక్క తలను ఏదైనా ఉంచుతారా? ఐదు కాదు కానీ మూర్ఖత్వ అనే ఆరవ తల చూపిస్తారు కదా! దానిని ఉంచుతారా? మంచిది.

**మనస్సు అనే విమానం ద్వారా ఎగిరే నలువైపుల ఉన్న మధువననివాసీ అవ్యక్తరూపధారి ఆత్మలకు మరియు వెనువెంట సంకల్పం అనే విమానం ద్వారా మదువనానికి చేరుకునే శ్రేష్టాత్మలకు మరియు నలువైపుల ఉన్న సర్వ శ్రేష్టస్నేహి, స్నేహంలో త్యాగం యొక్క భాగ్యం యొక్క శ్రేష్టసంకల్పం చేసే ఆత్మలకు, సదా ఎ. వన్ సంకల్పాన్ని ప్రత్యక్షజీవితంలో తీసుకువచ్చే బాబాకి సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు దేశ విదేశాలలోని ప్రతి ఒక బిడ్డకు పేరుపేరున విశేషతా సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రతీ గుణం, శక్తి యొక్క అనుభవంలో లీనం అవ్వటం అంటే అదృష్టవంతులుగా అవ్వటం ... 17-11-94

ఈరోజు ప్రేమ సాగరుడైన బాప్‌దాదా తన యొక్క ప్రేమ స్వరూప పిల్లలను కలుసు కుంటున్నారు. బాబాకి పిల్లలకంటే ఎక్కువ ప్రేమ ఉంది మరియు పిల్లలకు బాబా కంటే ఎక్కువ ప్రేమ ఉంది. ఈ ప్రేమ యొక్క బంధన పిల్లలని కూడా ఆకర్షించి తీసుకువస్తుంది మరియు బాబాని కూడా ఆకర్షించి తీసుకువస్తుంది. ఈ పరమాత్మ ప్రేమ ఎంత సుఖదాయకమైనదో పిల్లలకి తెలుసు. ఒక్క సెకను అయినా ఈ ప్రేమలో లీనమైతే అనేక దుఃఖాలను మరచిపోతారు; సుఖం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. ఇలాంటి అనుభవం ఉంది కదా? బాప్‌దాదా చూస్తున్నారు - ప్రాపంచిక లెక్కతో ఎంత సాధారణ ఆత్మలు కానీ భాగ్యం ఎంత శ్రేష్టమైనది! అని. కల్పమంతటిలో ఎటువంటి ధర్మాత్మ అయినా, మహాన్ ఆత్మ అయినా కానీ ఈవిధమైన శ్రేష్టభాగ్యం ఎవరికి లభించలేదు మరియు లభించదు. అతి సాధారణమైన వారు కానీ అతి శ్రేష్టభాగ్యవాన్ ఆత్మలు. బాప్‌దాదాకి సాధారణ ఆత్మలే ఇష్టం, ఎందుకు? స్వయం బాబా కూడా సాధారణ తనువులోకి వస్తారు. ఏ రాజా తనువులో లేక రాణీ తనువులోకి రావటం లేదు; ఏ ధర్మాత్మ, మహాన్ ఆత్మ తనువులోకి రావటంలేదు. స్వయం కూడా సాధారణ తనువులోనే వస్తున్నారు

Created by Universal Document Converter

మీరు పరివర్తన చేసుకోవాలి. అర్థమైందా? అంతే, ఇదే బదులు. ఇదైతే చేయగలరు కదా? స్నేహం కోసం ఇది కూడా చేయలేరా! పైపై స్నేహం కాదు కదా! స్నేహం కోసం త్యాగం చేయడానికి తయారేనా? బాబా ఏ ఆజ్ఞ ఇచ్చినా తయారేనా? స్నేహం అందరికీ వందశాతం ఉందా లేదా శాతం ఉందా? మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోవడానికి తయారేనా? స్నేహం దృష్టిలో ఇది త్యాగమా లేదా భాగ్యమా? భక్తులైతే తల తీసి ఇచ్చేయడానికి తయారుగా ఉన్నారు కానీ మీరు రావణుని తల తీసి ఇవ్వడానికి తయారేనా? శరీరం యొక్క తల తీసేయకండి, రావణుని తల తీసేయండి. ఐదు తలలను తీసేస్తారా లేక ఒకటి - రెండు ఉంచుతారా? బలహీనత యొక్క తలను ఏదైనా ఉంచుతారా? ఐదు కాదు కానీ మూర్ఖత్వ అనే ఆరవ తల చూపిస్తారు కదా! దానిని ఉంచుతారా? మంచిది.

మనస్సు అనే విమానం ద్వారా ఎగిరే నలువైపుల ఉన్న మధువననివాసీ అవ్యక్తరూపధారి ఆత్మలకు మరియు వెనువెంట సంకల్పం అనే విమానం ద్వారా మదువనానికి చేరుకునే శ్రేష్ఠాత్మలకు మరియు నలువైపుల ఉన్న సర్వ శ్రేష్ఠస్నేహి, స్నేహంలో త్యాగం యొక్క భాగ్యం యొక్క శ్రేష్ఠసంకల్పం చేసే ఆత్మలకు, సదా ఎ. వన్ సంకల్పాన్ని ప్రత్యక్షజీవితంలో తీసుకువచ్చే బాబాకి సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు దేశ విదేశాలలోని ప్రతి ఒక బిడ్డకు పేరుపేరున విశేషతా సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రతీ గుణం, శక్తి యొక్క అనుభవంలో లీనం అవ్వటం అంటే అదృష్టవంతులుగా అవ్వటం ... 17-11-94

ఈరోజు ప్రేమ సాగరుడైన బాప్‌దాదా తన యొక్క ప్రేమ స్వరూప పిల్లలను కలుసు కుంటున్నారు. బాబాకి పిల్లలకంటే ఎక్కువ ప్రేమ ఉంది మరియు పిల్లలకు బాబా కంటే ఎక్కువ ప్రేమ ఉంది. ఈ ప్రేమ యొక్క బంధన పిల్లలని కూడా ఆకర్షించి తీసుకువస్తుంది మరియు బాబాని కూడా ఆకర్షించి తీసుకువస్తుంది. ఈ పరమాత్మ ప్రేమ ఎంత సుఖదాయకమైనదో పిల్లలకి తెలుసు. ఒక్క సెకను అయినా ఈ ప్రేమలో లీనమైతే అనేక దుఃఖాలను మరచిపోతారు; సుఖం యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. ఇలాంటి అనుభవం ఉంది కదా? బాప్‌దాదా చూస్తున్నారు - ప్రాపంచిక లెక్కతో ఎంత సాధారణ ఆత్మలు కానీ భాగ్యం ఎంత శ్రేష్ఠమైనది! అని. కల్పమంతటిలో ఎటువంటి ధర్మాత్మ అయినా, మహాన్ ఆత్మ అయినా కానీ ఈవిధమైన శ్రేష్ఠభాగ్యం ఎవరికి లభించలేదు మరియు లభించదు. అతి సాధారణమైన వారు కానీ అతి శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మలు. బాప్‌దాదాకి సాధారణ ఆత్మలే ఇష్టం, ఎందుకు? స్వయం బాబా కూడా సాధారణ తనువులోకి వస్తారు. ఏ రాజా తనువులో లేక రాణీ తనువులోకి రావటం లేదు; ఏ ధర్మాత్మ, మహాన్ ఆత్మ తనువులోకి రావటంలేదు. స్వయం కూడా సాధారణ తనువులోనే వస్తున్నారు

Created by Universal Document Converter

మరియు పిల్లలు కూడా సాధారణమైన వారే వస్తున్నారు. ఈనాటి కోటీశ్వరులు కూడా సాధారణమైనవారు. సాధారణ పిల్లలలో భావన ఉంటుంది మరియు బాబాకి కూడా భావన కలిగినవారే కావాలి, దేహాభిమానం గల వారు కాదు. ఎంత గొప్ప వారిగా ఉంటారో అంతగా వారిలో భావన ఉండదు; అభిమానం ఉంటుంది. బాబా భావనకి ఫలం ఇవ్వాలి. భావన ఎవరిలో ఉంటుంది? సాధారణ ఆత్మలలో ఉంటుంది, ప్రసిద్ధమైన వారికి భావన ఉండదు, సమయం ఉండదు. కనుక ఎంత సాధారణమైన వారు మరియు భావనతో ఎంత శ్రేష్ఠ ఫలాన్ని పొందుతున్నారు అని బాబా చూస్తున్నారు. అందువలన డ్రామానుసారం సంగమయుగంలో సాధారణమైన వారిగా అవ్వటం కూడా భాగ్యానికి గుర్తు. ఎందుకంటే సంగమయుగంలోనే భాగ్యవిధాత భాగ్యరేఖను గీస్తున్నారు మరియు భాగ్యరేఖను గీసుకునే కలాన్ని కూడా పిల్లలకి ఇచ్చేశారు. కలం లభించింది కదా? అయితే భాగ్యరేఖ గీసుకోవటం వస్తుందా? ఎంత పెద్ద రేఖ గీసుకున్నారు? చిన్నది గీసుకోలేదు కదా! ఎంత కావాలంటే అంత భాగ్యాన్ని తయారు చేసుకోవచ్చు. పూర్తి అనుమతి ఉంది, అందరికీ అనుమతి ఉన్నది. క్రొత్త వారు అయినా, పాత వారు అయినా, 7 రోజుల కోర్సు తీసుకున్నారు, బాబాని గుర్తించారు అంటే బాబా భాగ్యం యొక్క కలాన్ని ఇచ్చేస్తారు. అందరికీ లభించిందా? ఎవరు మిగిలిపోలేదు కదా? వెనుక ఉన్న వారికి లభించిందా? మాతలకి లభించిందా? ఇదే పరమాత్మ యొక్క ప్రేమ, ప్రేమకు గుర్తు ఏమిటి? జీవితంలో ఏది అయితే కావాలో, దానిని ఎవరైనా ఎవరికైనా ఇస్తే అదే ప్రేమకు గుర్తు. అలాగే బాబా యొక్క ప్రేమకు గుర్తు – జీవితంలో ఏవైతే కావాలో ఆ అన్ని కోరికలనూ పూర్తి చేస్తున్నారు. సుఖం, శాంతి అయితే కావాలి కదా! ఏ వస్తువునైనా పరస్పరం ఇచ్చి పుచ్చుకున్నప్పుడు దాని ద్వారా సుఖం లభిస్తుంది కదా? కానీ బాబా సుఖాన్ని ఇవ్వటమే కాదు, సుఖం యొక్క భండారాగా మిమ్మల్ని తయారు చేసేస్తున్నారు. సుఖం యొక్క భండారా (ఖజానా) ఉంది కదా? స్టాకు అంతా ఉందా? లేక ఒకటి, రెండు గదులు ఉన్నాయా? భండారా ఉన్నదా? ఎలా అయితే బాబా సుఖ సాగరుడు, నది లేదా కాలువ కాదు. కనుక పిల్లలను కూడా సుఖం యొక్క భండారాకి యజమానిగా తయారు చేస్తున్నారు. ఏ సుఖం అయినా లోటుగా ఉన్నదా? ఏదైనా అప్రాప్తి ఉన్నదా? లేదా? కొంచెం శక్తి ఇవ్వు బాబా... అని మరలా అనకూడదు. అన్నీ ఇచ్చేశారు, కనుక ఇవ్వు అని అడగనవసరం లేదు. బాబా అయితే ఇచ్చేశారు. కానీ కేవలం వాటిని కార్యంలో ఉపయోగించే విధి కావాలి. ఆ విధులు కూడా బాబా ద్వారా అనేక రకాలైనవి లభించాయి. కానీ వాటిని సమయానుసారం కార్యంలో వినియోగించడం లేదు. అందువలన అవి ఉన్నా కూడా వాటి ద్వారా లాభం పొందలేకపోతున్నారు. ఎంత గొప్ప భాగ్యం మరియు ఎంత సహజంగా లభించింది! ఏదైనా శ్రమ చేశారా? ఒంటి కాలిపై నిల్చోవలసిన అవసరం లేదు కదా? ఒక్క సెకను దర్శనం కోసం క్యూలో నిల్చోలేదు కదా? విశ్రాంతిగా కూర్చున్నారు కదా? క్రింద అయినా కానీ పరుపుపై కూర్చున్నారు. హాయిగా విశ్రాంతిగా సహజంగా శ్రేష్ఠ భాగ్యాన్ని తయారు చేసుకుంటున్నారు. ఈ నషా ఉన్నది కదా? అందరూ నషాతో అంటారు కదా – భాగ్యవిధాత మా వారు అని. భాగ్యవిధాతే మీ వారిగా అయినప్పుడు భాగ్యం ఎవరికి ఇస్తారు?

భాగ్యవిధాతను మీవారిగా చేసుకున్నారు అంటే భాగ్యం యొక్క అధికారాన్ని పొందినట్లే. ఎవరికి అయితే నషా ఉంటుందో వారు సదా ఏమి అనుభవం చేసుకుంటారంటే నాకు కాకపోతే

Created by Universal Document Converter

భాగ్యం ఇంకెవరికి ఉంటుంది అని. ఎందుకంటే భాగ్యవిధాతయే నావారు. ఇంత నషా ఉన్నదా? లేక నషా ఒకసారి ఎక్కుతూ, ఒక్కొక్కసారి దిగుతూ ఉందా? సంగమయుగ సమయమే ఎంత తక్కువ? ఇంకా ఎక్కువ సమయం ఉన్నదా? ఎక్కువమంది క్రొత్తవాళ్ళు. ఎంత కొంచెం సమయం లభించింది. కానీ డ్రామాలో ఈ సంగమయుగం యొక్క విశేషత ఏమిటంటే ఎవరైనా క్రొత్తవాళ్ళు అయినా, పాతవాళ్ళు అయినా, క్రొత్తవారు కూడా ముందు నెంబరు తీసుకోవడానికి స్వర్ణిమ అవకాశం ఉన్నది. అంత ఉల్లాసం క్రొత్త వాళ్ళలో ఉన్నదా? లేక మాకంటే ముందు చాలా మంది ఉన్నారు, మేము వచ్చినదే ఇప్పుడు అని ఆలోచిస్తున్నారా? అలా ఏమీ లేదు. ఎంత ముందుకి వెళ్ళాలంటే అంత ముందుకి వెళ్ళవచ్చు, అందరికీ అవకాశం ఉన్నది. కానీ అభ్యాసంపై ధ్యాస ఉండాలి. కొంతమంది పాతవాళ్ళు సోమరిగా అయిపోతున్నారు. మీరు సోమరిగా కాకపోతే ముందుకి వెళ్ళిపోతారు. నెంబర్ తీసుకుంటారు. తీసుకోవాలి కదా? ఫస్ట్ నెంబర్ కాదు, ఫస్ట్ డివిజన్. మొదటి నెంబర్ అయితే బ్రహ్మాబాబాకి నిర్ణయం అయిపోయింది. కానీ మొదటి తరగతిలోకి ఎంతమంది కావాలంటే అంతమంది రావచ్చు. అందరూ ఏ తరగతిలోకి వస్తారు? మొదటి తరగతియేనా? అందరూ మొదటి తరగతిలోకి వచ్చేస్తే రెండవ తరగతిలోకి ఎవరు వస్తారు? ఎవరూ లేరా? మాతలు దేనిలో వస్తారు? మొదటి తరగతిలోకి వస్తారా? చాలా మంచిది. తప్పకుండా రావలసినదే అనే ఈ దృఢనిశ్చయం భాగ్యాన్ని నిశ్చితం చేస్తుంది. వస్తానో, రానో తెలియదు. కొంచెం ముందుకి వెళ్ళేసరికి మాయ వస్తుందేమో, మాయ చాలా చతురమైనది కదా!...ఇటువంటి వ్యర్థ సంకల్పాలు ఎప్పుడూ చేయకూడదు. సర్వశక్తివంతుడు తోడుగా ఉన్నప్పుడు, ఆ తోడు ముందు మాయ కాగితం పులివంటిది; అందువలన భయపడవద్దు. వస్తానో, రానో తెలీదు అనే సంకల్పాలు ఎప్పుడూ చేయరాదు. మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్ అయ్యి ప్రతీ కర్మ చేసుకుంటూ వెళ్ళండి. నాలెడ్జ్‌ఫుల్‌యే కదా? ఇప్పుడు అయితే అందరూ అవును అంటున్నారు, కానీ ఇలాగే అవినాశిగా ఉండాలి.

బాబా తోడు యొక్క అనుభవం సదా సహజంగా మరియు రక్షణగా ఉంచుతుంది. తోడుని మరచిపోతున్నారు అందువలనే కష్టం అవుతుంది. వెంటే ఉంటాము, వెంటే వెళ్తాం అని అందరు ప్రతిజ్ఞ చేసారు కదా? లేక ఒంటరిగా ఉంటారా, ఒంటరిగా వెళ్తారా? కనుక బాబా తోడు యొక్క అనుభవాన్ని పెంచుకోండి. బాబా తోడు అని తెలుసు మరియు అంగీ కరిస్తున్నారు కూడా, కానీ తేడా ఏమి వస్తుంది? తెలుసుకున్నారు మరియు అంగీకరిస్తున్నారు కూడా కానీ సమయానుసారంగా నడవటం లేదు. మాయ యొక్క ఫోర్స్ ఈ కోర్సుని మరపింపచేస్తుంది. కానీ మాయ చాలా బలమైనదా ఏమిటి? మాయ బలమైనదా లేక మీరు బలమైనవారా? లేక ఒక్కొక్కసారి మాయ బలమైనదిగా, ఒక్కొక్కసారి మీరు బలమైనవారిగా ఉంటున్నారా? మీ బలహీనతయే మాయ, మరేమీ కాదు. మీ బలహీనతయే మాయగా మీ ఎదురుగా వస్తుంది. ఎలా అయితే శరీరం యొక్క బలహీనత రోగంగా వస్తుందో అలాగే ఆత్మ యొక్క బలహీనతయే మాయ రూపంలో ఎదుర్కొంటుంది. కనుక బలహీనంగా అవ్వకండి, అప్పుడు మాయ రాదు. మీ లక్ష్యమే మాయాజీత్, జగత్‌జీత్‌గా అవ్వడం. ఈ లక్ష్యం ఉంది కదా? ఎన్నిసార్లు విజయీ అయ్యారు? లెక్కలేనన్నిసార్లు అయ్యారు, అయినా కానీ భయపడిపోతున్నారు. ఏదైనా క్రొత్త విషయం అయితే ఇది క్రొత్త విషయం కనుక నాకు తెలియదు అందువలనే భయపడ్డాను అని అనుకోవచ్చు. కానీ, ఒకవైపు మేము

Created by Universal Document Converter

అనేక సార్లు విజయీ అయ్యాము అని అంటున్నారు మరలా ఎందుకు భయపడుతున్నారు? బాబాకి ఎంత ప్రేమ ఉంటుంది అంటే ప్రతీ ఒక్క బిడ్డ శ్రేష్ఠ ఆత్మగా అయ్యి రాజ్యాధికారిగా అవ్వాలి అని అనుకుంటారు. రాజ్యాధికారిగా అవ్వాలి కదా? ప్రజాధికారిగా కాకూడదు కదా? రాజ్యాధికారి అంటే ప్రతీ కర్మేంద్రియాన్ని జయించినవారు. ఒకవేళ మీ కర్మేంద్రియాలపై మనస్సు, బుద్ధి, సంస్కారాలపై విజయీగా కాకపోతే ఇక ప్రజలపై రాజ్యం ఏమి చేస్తారు? తమపై తాము విజయం సాధించలేని వారు రాజుగా అయిపోతే సత్యయుగం కూడా కలియుగం అయిపోతుంది. అందువలన మనస్సు, బుద్ధి, సంస్కారాలు అదుపులో ఉన్నాయా అని పరిశీలించుకోండి. మనస్సు మిమ్మల్ని నడిపిస్తుందా లేక మీరు మనస్సుని నడిపించేవారా? ఈరోజు నా మనస్సు ఏకాగ్రం కావటంలేదు, భ్రమిస్తూ ఉంది అని ఫిర్యాదు చేసినట్లయితే అది మనస్సును జయించినట్లు అయ్యిందా? ఈరోజు మనస్సు ఉదాశీనంగా ఉంది, ఈరోజు మనస్సు ఇతర ఆకర్షణలోకి వెళ్ళిపోతుంది... ఇవి విజయీల సంకల్పాలేనా? స్వయంపై విజయం పొందలేనివారు విశ్వంపై విజయం ఎలా పొందుతారు? అందువలన కర్మేంద్రియాలను, మనస్సును ఎంతవరకూ జయించాను అని పరిశీలించుకోండి. ఒకవేళ మొదటి తరగతిలోకి రావాలంటే ఈ లక్షణాలతో లక్ష్యాన్ని పొందగలరు.

బాప్‌దాదా చూసారు – పిల్లలు ఉత్సాహ ఉల్లాసాలలో కూడా ఉంటున్నారు. జ్ఞాని జీవితం మంచిగా అనిపిస్తుంది. జ్ఞానం వినటం మరియు వినిపించటంలో కూడా మంచిగా ముందుకు వెళ్తున్నారు. కానీ నడుస్తూ, నడుస్తూ బలహీనత వచ్చేస్తుంది. దానికి కారణం ఏమిటి? విశేష కారణం ఏమిటంటే – ఏదైతే చెప్తున్నారో లేక వింటున్నారో, ఆ ఒక్కొక్క గుణం లేక శక్తి యొక్క, జ్ఞానం యొక్క పాయింట్స్ యొక్క అనుభవం తక్కువగా ఉంది. మొత్తం రోజంతటిలో స్వయానికి లేదా ఇతరులకి ఎన్నిసార్లు చెప్తున్నారు – నేను ఆత్మను, మీరు ఆత్మ, శాంతి స్వరూపులు, సుఖ స్వరూపులు... ఇలా ఎన్నోసార్లు స్వయం అనుకుంటున్నారు మరియు ఇతరులకు చెప్తున్నారు. కానీ నడుస్తూ, తిరుగుతూ ఆత్మిక అనుభూతి, జ్ఞాన స్వరూపం, ప్రేమ స్వరూపం, శాంతి స్వరూపం యొక్క అనుభూతి తక్కువగా అవుతుంది. వినటం మరియు చెప్పటం ఎక్కువగా ఉంది. అనుభూతి తక్కువగా ఉంది. అన్నింటికంటే గొప్ప అధికారం – అనుభవం, అనుభవంలో లీనం అయిపోండి. శాంతి స్వరూపులు అని చెప్తున్నప్పుడు, ఆ స్వరూపంలో స్వయం మరియు ఇతరులు కూడా శాంతిని అనుభవం చేసుకోవాలి. ఇలా అనుభవం యొక్క అధికారం తక్కువగా ఉంది. ఒక్కొక్క గుణం గురించి వర్ణిస్తున్నారు, శక్తుల గురించి వర్ణన చేస్తున్నారు. కానీ ఆ శక్తి లేదా గుణం సమయానికి అనుభవంలోకి రావాలి.సహనశక్తిని ధారణ చేయాలి, సహనశీలత మంచిది అని కొంతమంది అంటూంటారు కూడా కానీ అనుభూతి ఉండదు. అనుభూతి లోపంగా ఉన్న కారణంగా ఎంత కావాలనుకుంటున్నారో అంత పొందలేకపోతున్నారు. ఎంత పురుషార్థం ఉండాలో అంత ఉందా? అంటే అందరినీ అడిగితే కొద్దిమందే ఉంది అని అంటారు. ఎంత లభిస్తుందో అంత జీవితంలో లేదా కర్మలో అనుభవం అవ్వాలి. కేవలం ఆలోచనలో మాత్రమే అనుభవం అవ్వటం కాదు కానీ నడవడికలో, కర్మలో, శక్తులు మరియు గుణాలు స్వయానికి మరియు ఇతరులకు కూడా అనుభవం అవ్వాలి. జ్ఞాన స్వరూపం అని అంటూ ఉంటారు. కదా? స్వరూపులే కదా? అయితే ఆ స్వరూపం కనిపించాలి కదా? స్వరూపం అనేది సదా ఉంటుంది. అప్పుడప్పుడు

Created by Universal Document Converter

ఉండదు. అజ్ఞాన కాలం యొక్క జీవితంలో కూడా చూడండి. ఎవరికైనా క్రోధం అనేది స్వరూపంగా ఉంటే ఏ విషయం జరిగినా ఆ స్వరూపం కనిపించేస్తుంది, దాగదు. అది చిన్న విషయం అయినా, పెద్ద విషయం అయినా కానీ ఎవరికి ఏ స్వరూపం ఉంటుందో అది కనిపించేస్తుంది. స్వయానికి కూడా అనుభవం అవుతుంది మరియు ఇతరులకూ అనుభవం అవుతుంది. వీళ్ళు ఎప్పుడూ కోపంగానే ఉంటారు. వీళ్ళ సంస్కారమే కోపం అని అంటారు కదా! అంటే సంస్కారం అనేది కనిపిస్తుంది కదా! అలాగే ఈ జ్ఞాన స్వరూపం, సుఖస్వరూపం, శాంతి స్వరూపం అనుభవం అవ్వాలి. అనుభవీమూర్తులుగా అవ్వటమే శ్రేష్ఠ పురుషార్థానికి గుర్తు. అందువలన అనుభవాన్ని పెంచుకోండి. ఏది అన్నారో అది అనుభవం చేసుకోవాలి. ఒకవేళ అనుభవం అవటంలేదు అంటే దానికి కారణం ఏమిటంటే సమయానుసారంగా ఏదైతే విధి లభిస్తుందో ఆ విధిపై ధ్యాస తక్కువగా ఉంటుంది. వాటిని రివైజ్ చేయడంలేదు. ఎంతెంత జ్ఞానాన్ని, గుణాలను, శక్తులను రివైజ్ చేస్తూ ఉంటారో, అంతంత సహజంగా అనుభవం అవుతుంది. రివైజ్ చేయడంలేదు  అందువలన అనుభవం కూడా తక్కువగా ఉంటుంది. వినటం అయితే చాలా మంచిగా విన్నారు. కానీ నడుస్తూ, తిరుగుతూ వాటిని రివైజ్ చేసుకోవాలి. బయట ప్రపంచం వాళ్ళు అంటారు కదా! కర్మయే యోగం అని.  కర్మ మరియు యోగం వేరు అని అంగీకరించరు. కర్మయే యోగం అని భావిస్తున్నారు. కర్మతో యోగం జోడించడాన్నే కర్మయోగం అని భావిస్తారు. కానీ కర్మ మరియు యోగం రెండింటి సమానత ఉండాలి. కర్మలో బిజీగా ఉండటం యోగం కాదు. కర్మ చేస్తూ యోగాన్ని అనుభవం చేసుకోవాలి. కర్మలో బిజీ అయిపోతే కర్మయే శ్రేష్టం అవుతుంది కానీ యోగం వేరు అయిపోతుంది. నడుస్తూ నడుస్తూ ఈ సోమరితనమే వచ్చేస్తుంది. కనుక కర్మలో యోగం యొక్క అనుభవం అవ్వాలి. వారినే కర్మయోగి అంటారు. ముఖ్యవిషయం - అనుభవీ స్వరూపంగా అవ్వండి. ఒక్కొక్కగుణం యొక్క అనుభవంలో లీనం అవ్వండి, శక్తి స్వరూపంగా అవ్వండి. మీ స్వరూపం ద్వారా శక్తులు కనిపించాలి. ఇప్పుడు కూడా చూడండి. ఒకవేళ ఎవరిలోనైనా ఏ శక్తి అయినా విశేషంగా ఉంటే దాని గురించి ఏమి అంటారు. వీరు చాలా సహనశీల స్వరూపులు, వీరిలో ఇముడ్చుకునే శక్తి చాలా కనిపిస్తుంది. కొందరిలో కనిపిస్తుంది, కొందరిలో కనిపించదు. ఒకొక్కసారి కనిపిస్తుంది, ఒక్కొక్కసారి కనిపించడం లేదు అంటే ధ్యాస తక్కువగా ఉన్నట్లే కదా? అందువలన ప్రతీ శక్తి, ప్రతీ గుణం, ప్రతీ జ్ఞానం యొక్క పాయింట్‌ని మీ స్వరూపంలో అనుభవం అవ్వాలి. ఇది ఎప్పుడు జరుగుతుంది అంటే ముందు స్వయానికి అనుభవం అయినప్పుడు. స్వయం అనుభవీగా అయితే దాని ద్వారా స్వతహాగా ఇతరులకు అనుభవం అవుతుంది. అలా ఉన్నారా? స్వరూపంలో కనిపిస్తుందా? ఒక్కొక్కసారి కనిపిస్తుందా లేక సదా కనిపిస్తుందా? అనుభవం చేసుకుంటే ఎంత సంతోషం అనిపిస్తుంది. ఒక్క సెకను అయినా గానీ ఏదైనా గుణం లేక శక్తి అనుభవం అయితే ఎంతగానో సంతోషం పెరుగుతుంది కదా? అయితే సదా అనుభవీ స్వరూపం అయిపోతే ఎలా కనిపిస్తారు? సదా అదృష్టవంతులుగా కనిపిస్తారు. సదా ముఖంలో సంతోషం యొక్క మెరుపు, అదృష్టం యొక్క మెరుపు అనుభవం అవుతుంది. అందువలన అనుభవాన్ని పెంచండి. విధి అయితే స్పష్టంగా ఉంది కదా? మంచిది. అందరూ అదృష్టవంతులే విశేషమైన సంతోషాన్ని జరుపుకోవటానికి వచ్చారు, అందరికీ సంతోషం లభించిందా? అందరూ విశ్రాంతిగా ఉన్నారు కదా? మనస్సు విశ్రాంతిగా ఉంటే తనువుకు కూడా విశ్రాంతి లభిస్తుంది. స్థానాన్ని ఎంత మార్చినా

Created by Universal Document Converter

గానీ అది తక్కువ అవ్వాల్సిందే. ఇది నిర్ణయించబడి ఉన్నది దానిని ఏమి చేస్తారు. మంచిది, రిహార్సల్స్ జరుగుతున్నాయి. ఎక్కడ ఎలా కూర్చోబెడితే అలా కూర్చుంటాం, ఎక్కడ పడుకోబెడితే అక్కడ పడుకుంటాం అనే ప్రతిజ్ఞ యొక్క రిహార్సల్ ( ప్రయత్నం) జరుగుతున్నాయి. పట్టాపై పడుకోవడం బావుందా? పట్టారాజుగా అయిపోయారు కదా? శాస్త్రాలలో కూడా పట్టపురాణీ, పట్టపురాజుగా మహిమ చాలా గొప్పగా ఉన్నది. మీరు అయితే చాలా సహజంగా అయిపోయారు. ఏదైనా కష్టం ఉన్నదా? బాప్‌దాదా మరియు నిమిత్త ఆత్మలు ఇదే ఆలోచిస్తున్నారు – అందరూ విశ్రాంతిగా ఉండాలి అని. కానీ ఇంత ఎక్కువ సంఖ్యలో కూడా విశ్రాంతిగా ఉంటున్నారంటే సంతోషకరమైన విషయం. ఎక్కడ ఉన్నా కానీ అక్కడ సంతోషంగా ఉన్నారు కదా? ఏ కష్టం లేదా? మరికొంతమందిని పిలువమంటారా? ఎవరు రావాలి అనుకుంటున్నారో వాళ్ళంతా వచ్చేయండి అని సూచన వెళ్ళింది అనుకోండి. అప్పుడు ఏమి చేయాల్సి వస్తుంది అఖండ తపస్సు చేయాల్సివస్తుంది. సంతోషం యొక్క భోజనం తినాలి మరియు అఖండ యోగం చేయాలి. అప్పుడు అందరూ రావచ్చు కదా! చేస్తారా? అలసిపోరు కదా? ఆకలి అనిపించదా? ఏడు రోజులు తినకుండా ఉంటారా? ఏడురోజులు భోజనం ఉండదు. బాప్‌దాదా ఇలాగే హఠంగా ఉంచాలి అని అనుకోవడం లేదు. సహజయోగులు కదా!

పరమాత్మ మిలనం యొక్క భాగ్యం తక్కువైనది కాదు. పరమాత్మ కలయిక యొక్క శ్రేష్ఠభాగ్యం కోట్లలో కొద్దిమంది ఆత్మలకే లభిస్తుంది. మంచిది. మీకు అయితే లభించింది కదా?భక్తులు జడ చిత్రాలతో కలుసుకుంటారు. కానీ ఇక్కడ చైతన్యంలో తండ్రి పిల్లలతో కలుసుకుంటున్నారు మరియు ఆత్మిక సంభాషణ కూడా చేస్తున్నారు. అయితే ఈ భాగ్యం తక్కువైనదా? అయినా కానీ మీరందరూ అదృష్టవంతులు, సమయం యొక్క వేగం మారిపోతూ ఉంది. ఇప్పుడు అయితే విశ్రాంతిగా కూర్చుని వింటున్నారు. ఇంకా ముందుకు వెళ్ళేకొలదీ వృద్ధి అవుతుంది. అప్పుడు ఇది కూడా మారిపోతుంది కదా? అందువలన మీరందరూ కూడా అదృష్టవంతులు. బాగా ఆలస్యం యొక్క సమయంలో రాలేదు. కొంచెం ఆలస్యం యొక్క సమయానికి వచ్చేసారు. అందరూ సంతోషమే కదా? అందరికంటే ఎక్కువ సంతోషం ఎవరికి ఉంది?మంచిది, ఎవరికి అయినా తక్కువ సంతోషం ఉందా?తక్కువ సంతోషం ఉన్నవాళ్ళు చేతులు ఎత్తండి.

**నలువైపులా ఉన్న సర్వశ్రేష్ఠ భాగ్యవిధాత యొక్క భాగ్యవాన్ ఆత్మలకు సదా మన్‌జీత్, జగత్‌జీత్ యొక్క నిశ్చయం మరియు నషాలో ఉండేవారికి సదా ప్రతి గుణం మరియు శక్తి, జ్ఞానం యొక్క అనుభవీ ఆత్మలకు, సదా బాబాని తోడు ఉంచుకునే కంబైండ్ స్వరూప ఆత్మలకు, సదా శ్రేష్ఠ భాగ్య రేఖని సహజంగా శ్రేష్ఠంగా తయారు చేసుకునే ఆత్మలకి, అతీ సమీప మరియు శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# పరమాత్మ పాలన మరియు పరివర్తనా శక్తి యొక్క ప్రత్యక్ష స్వరూపం - సహజయోగి జీవితం ... 26-11-94

ఈరోజు బాప్‌దాదా ప్రతీ ఒక్క బిడ్డ మస్తకంలో విశేషంగా మూడు శ్రేష్ఠ భాగ్యరేఖలను చూస్తున్నారు. పిల్లలందరి భాగ్యం అయితే సదా సర్వ శ్రేష్ఠమైనదే కానీ ఈరోజు విశేషంగా మూడు రేఖలు మెరుస్తున్నాయి. 1.పరమాత్మ పాలన యొక్క భాగ్య రేఖ 2.బేహద్ ఉన్న తోన్నత చదువు యొక్క భాగ్యరేఖ 3. శ్రేష్ఠమతం యొక్క భాగ్యరేఖ. లౌకికంలో అయినా, అలౌకికంలో అయినా ప్రతి ఒక్కరికీ జీవితంలో ఈ మూడు ప్రాప్తులుంటాయి. పాలన లభిస్తుంది, చదువు లభిస్తుంది మరియు మతం కూడా లభిస్తుంది. ఈ మూడింటి ద్వారానే ప్రతీ ఆత్మ తన వర్తమానం మరియు భవిష్యత్తుని తయారు చేసుకోవడానికి నిమిత్తం అవుతుంది. శ్రేష్ఠ ఆత్మలైన మీ అందరికీ ఎవరి పాలన లభిస్తూ ఉంది? ప్రతీ సెకనూ పరమాత్మ పాలనలో పాలింప బడుతున్నారు. పరమాత్మ ఎలా అయితే ఉన్నతోన్నతుడో అలాగే పరమాత్మ పాలన కూడా ఎంతో శ్రేష్ఠమైనది! ఈ పరమాత్మ పాలనకి ఎవరు పాత్రులు అయ్యారు మరియు ఎంతమంది అయ్యారు? విశ్వంలోని ఆత్మలందరూ కూడా తండ్రీ! అంటారు కానీ పాలన మరియు చదువుకి పాత్రులు అవ్వరు. కొద్దిమంది ఆత్మలైన మీరే ఈ భాగ్యానికి పాత్రులు అవుతున్నారు. కల్పమంతటిలో ఈ కొంచెం సమయమే పరమాత్మ పాలన లభిస్తుంది. దైవీ పాలన, మానవ పాలన అయితే అనేక జన్మలు లభిస్తాయి కానీ ఈ శ్రేష్ఠ పాలన ఇప్పుడు లేకున్నా మరెప్పుడు దొరకదు. ఇటువంటి శ్రేష్ఠ భాగ్యం యొక్క శ్రేష్ఠరేఖ సదా మీ మస్తకంలో మెరుస్తున్నట్లు అనుభవం చేసుకుంటున్నారా? లేక అప్పుడప్పుడు చేసుకుంటున్నారా? ఏదైనా ప్రాప్తిని సదా కావాలనుకుంటారా లేక అప్పుడప్పుడు కావాలనుకుంటారా? అయితే ప్రాప్తి కొరకు పురుషార్థం కూడా సదా ఉండాలా లేక అప్పుడప్పుడు ఉండాలా? మరియు సదా తీవ్రంగా ఉండాలా లేక ఒకసారి సాధారణంగా, మరోసారి తీవ్రంగా ఉండాలా? ఇప్పుడు ప్రత్యక్షంలో ఏమి ఉంది? కోరిక మరియు ప్రత్యక్షంలోకి తీసుకురావటంలో తేడా వచ్చేస్తుంది కదా! ఆలోచించడం అయితే చాలా ఆలోచిస్తున్నారు కానీ స్మృతిలో తక్కువ ఉంచుకుంటున్నారు. ఆలోచనాస్వరూపంగా అవ్వాలా లేక స్మృతి స్వరూపంగా అవ్వాలా? స్మృతి స్వరూపంగా అయ్యేవారే కదా! అయితే ఒక విషయాన్ని స్మృతిలో ఉంచుకోండి - అమృతవేళ మిమ్మల్ని మేల్కొలిపేవారు ఎవరు? బాబా ప్రేమ మేల్కొల్పుతుంది కదా! రోజుని ఎంత శ్రేష్ఠంగా ప్రారంభిస్తున్నారు! బాబా స్వయంగా కలుసుకోవడానికి పిలుస్తున్నారు, ఆత్మిక సంభాషణ చేస్తున్నారు, శక్తులు నింపుతున్నారు. అందువలన ప్రతిరోజు యొక్క ఆది ఎంత శ్రేష్ఠమైనది! బాబాపై ప్రేమతో మేల్కొంటున్నారా? లేక అప్పుడప్పుడు కష్టంగా మేల్కొంటున్నారా? యదార్ధంగా అయితే ప్రేమ యొక్క పాటయే మిమ్మల్ని మేల్కొల్పుతోంది. అమృతవేళ నుండి బాబా మధురమైన పిల్లలూ! ప్రియమైన పిల్లలూ! రండి! అని ఎంత స్నేహంతో పిలుస్తారు లేదా మేల్కొల్పుతారు. ఇలా ఆదియే ఇంత శ్రేష్ఠంగా ఉంటే మధ్య మరియు అంతిమం ఎలా ఉంటాయి? శ్రేష్ఠంగాఉంటాయి కదా!

బాప్‌దాదా చూస్తున్నారు - పాలన యొక్క భాగ్యం వర్తమాన సమయంలో పిల్లలకి ఎంత లభించింది? ఎంత లభించిందో అంత లాభం పొందుతున్నారా? ఇటువంటి భాగ్యానికి పాత్రులు అవుతాం అని స్వప్నంలో కూడా సంకల్పమాత్రంగా కూడా లేదు, ఆలోచించలేదు కానీ ఎంత

Created by Universal Document Converter

సహజంగా లభించింది. బాబా ప్రేమ యొక్క పాలనకి ప్రత్యక్ష స్వరూపం “సహజ యోగీ జీవితం” ఎవరిపై ప్రేమ ఉంటుందో వారి కష్టవిషయం వినలేరు. చూడలేరు. అలాగే బాబా కూడా కష్టాన్ని సహజంగా చేశారు కదా! సదా సహజం. సదా పురుషార్ధం యొక్క వేగం తీవ్రంగా ఉండాలి. ఈరోజు చాలా మంచి పురుషార్ధం ఉండి మరలా రేపు కొంచెం శాతం తక్కువగా అయిపోతే సదా సహజం అని అంటారా? సదా కష్టంగా ఎవరు తయారు చేసుకుంటున్నారు? స్వయమే తయారు చేసుకుంటున్నారు కదా! కారణం ఏమిటి? ఆలోచించే అలవాటు ఉంది కానీ స్మృతి స్వరూపం యొక్క సంస్కారం ఒకసారి ప్రత్యక్షం అవుతుంది, ఒకసారి గుప్తం అయిపోతుంది. ఎందుకంటే స్మృతి స్వరూపం నుండి సమర్ధస్వరూపంగా అవుతారు. ఆలోచించటం అనేది సమర్ధస్వరూపం కాదు. స్మృతి అనేది సమర్ధమైనది.

విస్మృతిలోకి ఎందుకు వచ్చేస్తున్నారు? అలవాటులో కష్టం అయిపోతుంది. గట్టిగా లేకపోతే కష్టం అని అనిపిస్తుంది. ఎక్కడ మనం గట్టిగా ఉంటామో అక్కడ కష్టం ఉండదు. మీ వాస్తవిక అలవాటు విస్మృతి కాదు. ఆదిలో స్మృతి స్వరూపం యొక్క ప్రాలబ్దాన్ని పొందే దేవాత్మలు. యోగం జోడించే పురుషార్ధం చేయరు కానీ స్మృతి స్వరూపం యొక్క ప్రాలబ్దాన్ని పొందుతారు. ఆదిలో కూడా స్మృతి స్వరూపం యొక్క ప్రత్యక్షజీవితం ఉంది మరియు అనాది ఆత్మ పరంధామం నుండి వచ్చినప్పుడు విశేషాత్మలైన మీ సంస్కారం స్వతహాగానే స్మృతి స్వరూపం ఉంటుంది. మరియు అంతిమంలో సంగమయుగంలో కూడా స్మృతిస్వరూపులుగా అవుతున్నారు కదా! అంటే ఆది, అనాది మరియు అంత్యం మూడు కాలాలలోనూ స్మృతి స్వరూపులు. విస్మృతి అయితే మధ్యలో వచ్చింది. ఆది, అనాది స్వరూపం సహజంగా ఉంటుందా లేక మధ్యకాలం యొక్క స్వరూపం సహజంగా ఉంటుందా? నేను ఆత్మను అని అనుకుంటున్నారు కానీ స్మృతి స్వరూపులుగా అయ్యి నడవటం, మాట్లాడటం, చూడటంలో తేడా వచ్చేస్తుంది. అందువలన పరమాత్మ పాలనకి అధికారి ఆత్మలం అనేది స్మృతిలో ఉంచుకోండి.

బాప్‌దాదా చార్ట్‌ని పరిశీలిస్తున్నారు - రేఖ ఒకసారి ఉన్నతంగా, ఒకసారి నీచంగా, ఒకసారి ఏదొక మచ్చ ఏర్పడుతుంది. ఒక్కొక్కసారి జీవితం అనే కాగితంపై మచ్చ ఏర్పడటం లేదు కానీ ఒక్కొక్కసారి మచ్చలే మచ్చలు. ఒకదాని తర్వాత రెండవది రెండవదాని తర్వాత మూడవది ఇలా మచ్చలే కనిపిస్తున్నాయి. ఎందుకు? ఒక పొరపాటు జరుగుతుంది కానీ ఆ పొరపాటు అయిపోయిన తర్వాత ఆ పొరపాటు గురించి ఆలోచిస్తున్నారు. ఎందుకు, ఏమిటి, ఎలాగ, ఈవిధంగా కాదు. ఆవిధంగా ... ఇలా ఏదొక రూపంలో విషయాన్ని వదలటం లేదు. ఆ విషయం వదిలేసి వెళ్ళిపోతుంది కానీ స్వయం మాత్రం ఆ విషయాన్ని వదలటం లేదు. ఎంత సమయం ఆలోచనా స్వరూపంగానే ఉంటూ యదార్ధస్మృతి స్వరూపంగా అవ్వరో అంత వరకు ఇలా మచ్చపై మచ్చ పడుతూనే ఉంటుంది. పరీక్షా సమయం తక్కువే కానీ వ్యర్ధం ఆలోచించే సంస్కారం కారణంగా పరీక్షా సమయం పెంచుకుంటున్నారు. సెకను పూర్తి కాగానే నిర్వికల్పస్థితి తయారైపోవాలి ఈ సంస్కారాన్ని తయారుచేసుకోండి. నిర్వికల్పంగా అవ్వటం వస్తుంది కదా! మీ శ్రేష్ట భాగ్యాన్ని స్మృతిలో తెచ్చుకుని సదా హర్షితంగా ఉండండి. మీకు లభించిన పరమాత్మ పాలనను మాటిమాటికి స్మృతిలోకి తెచ్చుకోండి. వినటం వస్తుంది, ఆలోచించటం వస్తుంది కానీ తేడా ఏమి వస్తుంది? బాప్‌దాదా పిల్లల యొక్క ఆట చూస్తూ ఉంటారు. రోజంతటిలో ఏమేమి

Created by Universal Document Converter

ఆటలు ఆడుతున్నారు అని రాత్రి పరిశీలిస్తారు కదా! మాయ అనే ఆటబొమ్మ చాలా ఆకర్షించేదిలా ఉంది. ఇక ఆ ఆటబొమ్మతో ఆడుకుంటున్నారు. మొదట అయితే చాలా ప్రేమతో మాయ ఆడిస్తుంది. ఆడిస్తూ, ఆడిస్తూ ఓడించేస్తుంది అప్పుడు తెలివిలోకి వస్తున్నారు. ఎక్కువమందిలో ఒక విశేషశక్తి లోటుగా ఉంది. ఒకసారి చాలా మంచిగా నడుస్తున్నారు. ఒకసారి నడుస్తున్నారు. ఒకసారి ఎగురుతున్నారు. ముందుకి వెళ్తున్నారు కానీ మరలా క్రిందకి ఎందుకు వచ్చేస్తున్నారు? దీనికి విశేష కారణం ఏమిటి? పరివర్తనాశక్తి బలహీనంగా ఉంది. ఇది యదార్థం కాదు అని అర్థం చేసుకుంటున్నారు కూడా కానీ పరివర్తన అవ్వటంలో లోపం ఉంది. బ్రాహ్మణ జీవితంలోకి, పరివర్తనలోకి వచ్చేశారు. లేక ఇంకా ఎవరైనా నేను బ్రాహ్మణుడుని కాదు అని అంటారా? అందరూ బి.కె. అని వ్రాస్తారు కదా? మేం బ్రాహ్మణులం అని భావిస్తున్నారు కదా? బ్రాహ్మణ జీవితంలో ఏవైతే పరీక్షలు వస్తున్నాయో వాటిలో పరివర్తనాశక్తి చాలా అవసరం. వ్యర్థసంకల్పాలు వస్తే ఇది వ్యర్థం అని అనుకుంటున్నారు కానీ వ్యర్థ సంకల్పాల యొక్క ప్రవాహం తనవైపు ఆకర్షించుకునేటంత వేగంగా ఉంటుంది. ఎలాగైతే నది లేదా సాగరం చాలా శక్తితో (ఫోర్స్) ఉంటాయి. స్వయాన్ని ఎంతగా ఆపుకోవాలని ప్రయత్నించినా కానీ ఆ ప్రవాహంలో కొట్టుకుపోతారు. ఇది సరైనది కాదు, దీని ద్వారా నష్టం అని అర్థం చేసుకుంటున్నారు కూడా, ఆలోచిస్తున్నారు కూడా అయినా కానీ ఆ ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు, ఎందువలన? దానికి కారణం ఏమిటి? పరివర్తనాశక్తి యొక్క లోపం. మొదటి విశేష పరివర్తన – స్వరూపం యొక్క పరివర్తన; నేను శరీరాన్ని కాదు, ఆత్మను – ఇదే స్వరూపం యొక్క పరివర్తన, ఇది ఆది పరివర్తన. దీనిలో కూడా పరిశీలించండి. దేహ అభిమానం యొక్క ఫోర్స్‌లో ఆత్మాభిమాని స్వరూపంలో స్థితులు అవ్వగల్గుతున్నారా లేక దానిలో కొట్టుకునిపోతున్నారా? ఒకవేళ సెకనులో పరివర్తనాశక్తి కార్యంలోకి వస్తే సమయం, సంకల్పాలు ఎంత పొదుపు అవుతాయి. వ్యర్థం నుండి సమర్థంలో జమ అవుతాయి.

మొదట పరివర్తనాశక్తి – స్వరూపం యొక్క పరివర్తన మరియు స్వభావం యొక్క పరివర్తన. పాత స్వభావం పురుషార్థి జీవితంలో మోసగిస్తుంది. నా ఈ స్వభావం యదార్థమైనది కాదు, ఈ స్వభావం ప్రతీ సమయం మోసగిస్తుంది అని అనుకుంటారు కానీ మరలా స్వభావానికి వశం అయిపోతారు. మరలా తమని రక్షించుకునేటందుకు అంటారు నా భావం ఇది కాదు. నా స్వభావమే ఇంత, నేను కావాలనుకోవటం లేదు కానీ అది నా స్వభావం అని అంటారు. బ్రాహ్మణులుగా అయిపోయారు అంటే జన్మ మారిపోయింది, సంబంధం మారిపోయింది. తల్లితండ్రి మారిపోయారు పరివారం మారిపోయింది కానీ స్వభావం మారలేదు. మరలా ఇది నా స్వభావం అని రాయల్ మాటలతో చెప్తున్నారు. అందువలన మొదట బలహీన స్వరూపం యొక్క పరివర్తన. రెండు – స్వభావం యొక్క పరివర్తన, మూడు – సంకల్పాల యొక్క పరివర్తన. సెకనులో వ్యర్థాన్ని సమర్థంలోకి పరివర్తన చేయండి. కొందరు ఆలోచిస్తున్నారు. తుఫాను, అరగంట లేదా పావుగంట నడిచింది అంతే అని కానీ ఆ అరగంట లేదా పావుగంట యొక్క బలహీనత అనేది సంస్కారాన్ని తయారుచేస్తుంది. పావుగంటలో బలహీనం చేసేస్తుంది కదా! ఎలాగైతే శరీరంలో మాటిమాటికి బలహీనత వచ్చేస్తే అది సదాకాలికంగా బలహీనంగా చేసేస్తుంది కదా! అందువలన పావుగంట అంటే తక్కువేమీ కాదు. సంగమయుగం యొక్క ఒక్కొక్క సెకను సంవత్సరాలతో సమానం. అందువలన ఈవిధంగా సోమరితనంగా అవ్వవద్దు. కొంచెం సమయమే నడిచింది కానీ

Created by Universal Document Converter

పోగొట్టుకున్నది ఎంత? అడుగు అడుగులో కోటానుకోట్లు అని అంటారు కదా అయితే పావుగంటలో ఎన్ని అడుగులు వేశారు, ఎన్ని కోట్లు పోగొట్టుకున్నారు? జమాలో అయితే లెక్క బాగా పెడతారు. అడుగులో కోట్లు సంపాదన అయ్యాయి అని కానీ పోగొట్టుకునేది కూడా లెక్క పెట్టుకోండి. సంస్కారం అనేది వద్దనుకున్నా లాగుతూ ఉంటుంది. ఏ విషయం మాటిమాటికి జరుగుతుందో అది సంస్కార రూపంలో నిండిపోతుంది. అందువలన సంకల్పాన్ని పరివర్తన చేయండి.

చేయకూడదు కానీ అయిపోయింది ఏమి చెయ్యను? అని ఆలోచించటం కాదు. ఆలోచించండి మరియు చేసి చూపించండి. జరిగిపోయిన దానికి బిందువు పెట్టండి అని అంటారు. ఒకరికొకరు జ్ఞానం ఇచ్చుకుంటారు కదా! ఎవరైనా వచ్చి మాట్లాడుతుంటే ఆ అలాగే బిందువు పెట్టేయండి అంటున్నారు. కానీ స్వయం బిందువు పెడుతున్నారా? బిందువు పెట్టడానికి ఏ శక్తి కావాలి? పరివర్తనా శక్తి. పరివర్తనా శక్తి గలవారు సదా నిర్మలంగా మరియు నిర్మాణంగా ఉంటారు. ఇంతకు ముందు కూడా బాప్‌దాదా చెప్పారు - మలుచుకునేవారే సత్యమైన బంగారం. సత్యమైన బంగారానికి గుర్తు అది మలవబడుతుంది. అందువలన పరిశీలించండి - పరివర్తనా శక్తి సమయానుసారం కార్యంలోకి వస్తుందా లేక సమయం గడిచిపోయిన తర్వాత ఆలోచిస్తూ ఉంటున్నారా? పరివర్తనాశక్తిని పెంచుకోవాలి. ఎవరిలో పరివర్తనా శక్తి ఉంటుందో వారు అందరికీ ప్రియం అనిపిస్తారు. ఆలోచనలో కూడా సహజంగా ఉంటారు. ముందు ముందు సేవలో ఉంటారు కదా? సేవలో కూడా విఘ్న రూపం ఏమిటి? నా ఆలోచన, నా ప్లాన్, నా సేవ ఇంత మంచిగా ఉన్నా కానీ నన్ను ఎందుకు అంగీకరించారు? అంటారు. అలాంటి వారిని సత్యమైన బంగారం అంటారా? నాది అనే భావం వచ్చేసింది నాది అనేది రావటం అంటే కల్తీ కలవటం. సత్యమైన బంగారంలో కల్తీ కలిస్తే సత్యంగా ఉంటుందా? దానికి విలువ ఉంటుందా? ఎంత తేడా వచ్చేస్తుంది. అందువలన సమయం మరియు వాయుమండలాన్ని పరిశీలించి స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి అది ఇప్పుడు అవసరం. పెద్ద పెద్ద విషయాలలో పరివర్తన అవ్వటం సహజమే కానీ ప్రతీ పరిస్థితిలో, ప్రతీ సంబంధ సంపర్కంలో సమయం మరియు వాయు మండలాన్ని అర్థం చేసుకుని స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి. ఇదే నెంబర్‌వన్‌గా అవ్వటం. ఫలానా వారు ఉన్నారు కదా వారు పరివర్తన అవ్వాలి కదా కేవలం నేనే అవ్వటమా? అని ఆలోచించకండి. ఎవరు చేస్తే వారు అర్జునులు దీనిలో మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకుంటే ఈ పరివర్తనయే విజయీగా అవ్వటానికి గుర్తు. అర్థమైందా?

**నలువైపుల ఉన్నటువంటి సదా స్మృతి స్వరూప ఆత్మలకు, సదా సెకనులో పరివర్తనా శక్తి ద్వారా స్వయాన్ని పరివర్తన చేసుకునే ఆత్మలకు, సదా సహజ యోగిగా అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు, సదా బాబాకి సమీపంగా మరియు సమానంగా అయ్యే ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే సర్వాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# వర్తమాన సమయం యొక్క ఆవశ్యకత – బేహద్ వైరాగ్యవృత్తి యొక్క వాయుమండలాన్ని తయారు చేయటం ... 5-12-94

ఈరోజు స్నేహ సాగరుడైన బాబా తన స్నేహంలో లీనమైన స్నేహీ పిల్లలను చూస్తున్నారు. ఈ ఈశ్వరీయ స్నేహం పిల్లలైన మీకు తప్ప మరెవరికీ లభించదు. మీ అందరికీ ఇది విశేషమైన ప్రాప్తి, ప్రాప్తి అయితే పిల్లలందరికీ లభించింది కానీ మొదటి స్థితి – ప్రాప్తించటం; తర్వాత స్థితి – ప్రాప్తి యొక్క అనుభవంలో లీనం అయిపోవటం. మొదటి విషయం ప్రాప్తి పొందటం, అందరూ నషాతో అంటారు మాకు బాబా ప్రేమ లభించింది, బాబా లభించారు అంటే ప్రేమ లభించినట్లే. అందరి నోటి నుండి నా బాబా అని వస్తుంది. మొదట స్థితి అందరికీ ప్రాప్తి లభించింది కానీ అనుభూతిలో సదా లీనమై ఉండాలి దీనిలో నెంబర్‌వారీగా ఉన్నారు. ఎవరైతే పరమాత్మ ప్రేమలో లీనమై ఉంటారో వారిని ఆ ప్రేమ నుండి ఎవరూ విడదీయలేరు. పరమాత్మ ప్రేమలో లీనం అయిపోయిన ఆత్మ యొక్క మెరుపు మరియు నషా, అనుభూతి యొక్క కిరణాలు ఎంత శక్తిశాలిగా ఉంటాయంటే ఎవరైనా సమీపం నుండే కాదు, దూరం నుండే కళ్ళు పైకెత్తి చూడలేరు. ఇటువంటి అనుభూతి సదా ఉంటే ఎప్పుడూ ఏ రకమైన శ్రమ ఉండదు. లేదా యోగం జోడిస్తూ జోడిస్తూ యుద్ధం చేయవలసిన అవసరం ఉండదు. ఇప్పుడు యోగంలో కూర్చుంటున్నారు కానీ అనుభూతిలో లీనం అవ్వటంలేని కారణంగా ఒక్కొక్కసారి యోగం, ఒక్కొక్కసారి యుద్ధం ఇలా రెండూ నడుస్తున్నాయి. “నేను బాబా వాడిని” అని మాటిమాటికి స్మృతిలోకి తీసుకురావల్సి వస్తుంది. మాటిమాటికి స్మృతిలోకి తీసుకురావటం అంటే విస్మృతి అయితేనే కదా స్మృతిలోకి తీసుకువస్తారు! అవును – కాదు, స్మృతి – విస్మృతి ఈ యుద్ధం లవలీనం యొక్క అనుభూతిని చేసుకోనివ్వదు. వర్తమాన సమయంలో పిల్లలు యుద్ధం లేదా శ్రమ ఏదైతే చేస్తున్నారో దానిలో వ్యర్థం మరియు సమర్థం యొక్క యుద్ధమే ఎక్కువగా నడుస్తుంది. కొంతమంది పిల్లలకి వ్యర్థం చూడటం స్వతహా సంస్కారంగా అయిపోయింది. కొందరికి వినేటటువంటి, కొందరికి వర్ణన చేసేటటువంటి. కొందరికి ఆలోచించేటటువంటి సహజ సంస్కారం అయిపోయింది. ఇది మేం చేస్తున్నాం అనేది కూడా వాళ్ళకి తెలియటం లేదు. ఒకవేళ ఎవరైనా సైగ చేసి చెప్తే మాయ యొక్క తెలివి కారణంగా స్వయాన్ని చాలా తెలివైనవారిగా భావిస్తున్నారు. అయిపోతే మాయ యొక్క తెలివైనవారిగా అయిపోతున్నారు లేదా సోమరిగా అయిపోతున్నారు – ఇది ఇలా నడుస్తూనే ఉంటుంది, ఇది ఇలా అవుతూనే ఉంటుంది అంటారు. మాయా తెలివితో తమని తాము తప్పులో కూడా ఒప్పుగా భావిస్తారు. ఉండేది మాయా తెలివి కానీ, అనుకుంటారు నా వంటి జ్ఞాని, యోగి, సేవాధారి ఎవరూ లేరు అని. ఎందుకంటే ఆ సమయంలో మాయ యొక్క ఛాయ మనస్సుని, బుద్ధిని వశీభూతం చేసేస్తుంది అప్పుడు యదార్ధ నిర్ణయం చేయలేకపోతున్నారు. మాయాయోగి లేదా మాయాజ్ఞానం యొక్క తెలివి ఈశ్వరీయ తెలివి నుండి దూరం చేస్తుంది. మాయా తెలివి కూడా తక్కువైనది కాదు. మాయతో యోగం జోడించే యోగులు కూడా అచంచలంగా, స్థిరంగా ఉంటారు. అందువలన తేడా తెలీదు. ఆ సమయంలో వారి మాటల యొక్క నషా కూడా ఎంత గొప్పగా ఉంటుందో అందరికి తెలుసు కదా! అందువలన బాప్‌దాదా సదా పిల్లలకి చెప్తారు – ప్రాప్తుల అనుభూతుల యొక్క సాగరంలో లీనమై ఉండండి. సాగరంలో లీనం అవడం అంటే సాగరుని

Created by Universal Document Converter

సమానంగా బేహద్‌ప్రాప్తి స్వరూపులుగా అయ్యి కర్మలోకి రావటం. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క చార్టుని పరిశీలించారు. ఎంత సమయంలో పరిశీలించగలరు? ఎంత సమయం పడుతుంది? ఏమి చూసారు? సమయం యొక్క సమీపత ప్రమాణంగా వర్తమాన వాయుమండలంలో బేహద్ వైరాగ్యం ప్రత్యక్ష స్వరూపంలో ఉండటం చాలా అవసరం. బేహద్ వైరాగ్యం గురించి వర్ణన కూడా చేస్తారు కదా! చాలా పాయింట్స్ తీస్తారు. ఉపన్యాసం కూడా చాలా బాగా చెప్తారు. అందరి దగ్గర పాయింట్స్ ఉన్నవి కదా? ఎన్ని ఉంటాయి? ఈ విషయం పై ఏడు రోజుల క్లాసు చేయగలరు కదా? పాయింట్స్ వర్ణన చేయడం మరియు ఆలోచించటంలో మెజారిటీ పాస్ అయ్యారు. ఈ చిన్న చిన్న కుమారీలకు కూడా ఉపన్యాసం తయారు చేసి ఇస్తే చెప్పేస్తారు. హాస్టలు వాళ్ళు చేస్తారు కదా?

యదార్ధ వైరాగ్యవృత్తి యొక్క సహజ అర్థం – ఆత్మల యొక్క సంపర్కంలోకి వచ్చినా, సాధనాల యొక్క సంబంధంలోకి వచ్చినా, సేవా అవకాశం యొక్క భాగ్యం లభించినా, సర్వ సంబంధసంపర్కాలలో ఎంత అతీతమో అంత ప్రియంగా ఉండాలి, రెండింటి బాలన్స్ (సమానత) ఉండాలి. కానీ జరిగేది ఏమిటి? ఒక్కొక్కసారి అతీతం యొక్క శాతం పెరిగిపోతుంది. ఒక్కొక్కసారి అతి ప్రియం యొక్క శాతం పెరిగిపోతుంది. ప్రియం అంటే నిమిత్త భావం, నిర్మాణ భావం ఉండాలి. కానీ దీనికి బదులు. "నాది" అనే భావం వచ్చేస్తుంది. ఇది నా పని, ఈ స్థానం నాది, ఈ సర్వ సాధనాలు నా భాగ్యానుసారం లభించాయి, ఇంత శ్రమతో నేను ఈ సాధనాలను, స్థానాన్ని లేదా సేవని లేదా సేవా సహయోగులను (విద్యార్థులను) తయారుచేశాను. కనుక ఇవి నావి, నా శ్రమకు ఏ విలువా లేదా? ఇలా నిమిత్త భావం మరియు నాది అనే భావం రెండింటికి తేడా ఉన్నదా? లేక రెండూ ఒకటేనా? ఈ నాది అనేది రాయల్ (సూక్ష్మ) రూపంగా పెరిగిపోయింది. ఈ నాది అనే సూక్ష్మ భావం యొక్క సూక్ష్మ భాష, సూక్ష్మ సంకల్పాలను ఆత్మిక సంభాషణలో కూడా బాప్‌దాదా చాలా వింటున్నారు. చాలా ప్రేమతో బాబా లేదా నిమిత్త ఆత్మలు ఒప్పుకోవడానికి లేదా వారిని ఒప్పించడానికి వస్తున్నారు – బాబా ఈ విషయంలో నీవే నాకు సహాయం చేయాలి. బాబా నీవు ఏమి అనుకుంటున్నావు, ఇది నా పని కాదా, నా భాధ్యత కాదా? నా అధికారం నాకే లభించాలి కదా...ఇలా బాబాకి కూడా జ్ఞానం చెప్పే తెలివి చూపిస్తున్నారు. అయితే బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. మేము నిమిత్తులం, ఏది, ఎలా లభించినా, ఎక్కడ కూర్చోబెడితే, ఏది తినిపిస్తే, ఏది చేయిస్తే అది చేస్తాము అని అందరి యొక్క మొట్టమొదటి ప్రతిజ్ఞ కదా! ప్రతిజ్ఞ చేసారు కదా? లేక కేవలం ఆహారపానీయాల విషయంలోనే చేసారా? ఈ నాది అనే భావంపై వైరాగ్యమే బేహద్ వైరాగ్యం. నాది అనే భావం కొత్త కొత్త రకాలుగా బయటికి వస్తుంది. వర్తమాన సమయంలో మాయ క్రొత్త క్రొత్త రకాలుగా నాది అనే భావం యొక్క ఛాయను వేస్తుంది. అందువలన సమయం యొక్క సమీపత ప్రత్యక్షరూపంలో రావటంలేదు. జ్ఞానులు మరియు అజ్ఞానులు ఇద్దరికీ తెలుసు మరియు అంటున్నారు కూడా ప్రపంచం యొక్క పరిస్థితులు చాలా ఖరాబుగా ఉన్నవి, ఈ ప్రపంచం ఎంతవరకూ నడుస్తుంది, ఎలా నడుస్తుంది అని, అయినా కానీ ప్రపంచం నడుస్తూ ఉన్నది. సమయం యొక్క సమీపతకు పునాది – బేహద్ వైరాగ్యవృత్తి. బాప్‌దాదా పరిశీలించారు – బేహద్ వైరాగ్యవృత్తికి బదులు క్రొత్త క్రొత్త రకాల చిన్న చిన్న తగుల్పాటు యొక్క విస్తారం చాలా ఎక్కువగా ఉన్నది. ఈ విస్తారం సారాన్ని దాచి వేసింది. అర్థమయ్యిందా? ఇప్పుడు ఏమి చెయ్యాలి?

Created by Universal Document Converter

ఈ తగుల్పాటు చాలా రుచిగా అనిపిస్తుంది. ఒకటి రెండు సార్లు రుచి చూసారంటే అది ఆకర్షిస్తూ ఉంటుంది. సేవ చేస్తున్నారు, చాలా మంచిది కానీ మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – నిమిత్త భావం ఉన్నదా? లేక తగుల్పాటు యొక్క భావం ఉన్నదా? బాబా – బాబా అని అనడానికి బదులు నాది –నాది అనేది రావటంలేదు కదా? అనుకోవటం నీది అని. కానీ అయ్యేది నాది అని. అయితే ఇప్పుడు ఏమి చేస్తారు? నాది –నాది అనేది ఇష్టమా?

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – ఒక పెద్ద పొరపాటు చేస్తున్నారు లేదా నడుస్తూ, నడుస్తూ పొరపాటు జరిగిపోతుంది, చేయాలి అనుకోవటం లేదు కానీ అయిపోతుంది, అది ఏమిటి? ఇతరులకు న్యాయమూర్తి అవుతున్నారు, స్వయానికి మాత్రం న్యాయవాది అవుతున్నారు. అవ్వాల్సింది స్వయానికి న్యాయమూర్తిగా, కానీ ఇతరులకు న్యాయమూర్తి అవుతున్నారు. వీరు ఇది చేయకూడదు, వీరు మారాలి అని ఇతరుల గురించి అంటున్నారు కానీ స్వయం గురించి అయితే ఈ విషయం పూర్తిగా సరిఅయినది, నేను ఏది అంటున్నానో అదే సత్యం, వీరు ఇలా ఉన్నారు, వారు అలా ఉన్నారు అని అంటున్నారు. న్యాయవాదులు ఏమి చేస్తారు? అసత్యాన్ని సత్యంగా; సత్యాన్ని అసత్యంగా రుజువు చేస్తారు కదా! న్యాయవాదులు ఇచ్చేటువంటి రుజువులు మరెవరూ ఇవ్వలేరు. కానీ స్వయానికి న్యాయమూర్తిగా కావాలి, ఇదే పొరపాటు జరుగుతుంది. ఇతరులను రిమార్కు చేయటం (అవగుణాలను గుర్తించటం) చాలా సహజం. కానీ స్వయాన్ని మార్చుకోవాలి. దాని కొరకు స్లోగన్ "స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన" కనుక ముందు స్వయం మారాలి. విన్నారా ఏమి చార్టు చూసారో! బాప్‌దాదా కూడా మాయ యొక్క ఆటను చూసి మాయ ఎంత చతురమైనదో అని నవ్వుకుంటూ ఉంటారు. మాస్టర్ శక్తివాన్ ఆత్మలను కూడా తనవారిగా చేసేసుకుంటుంది. అందువలన ఇప్పుడు ఏమి కావాలి? బేహద్ వైరాగ్యవృత్తి యొక్క వాయుమండలాన్ని తయారుచేయండి. ఎలా అయితే సేవ యొక్క వాయుమండలాన్ని; కార్యక్రమాన్ని తయారుచేసుకుంటారు కదా! అలాగే ఈ వైరాగ్యవృత్తి అనేది బుద్ధిలో వరకే కాదు, మనస్సు వరకు చేరుకోవాలి. అవ్వాలి మరియు చేయాలి అని అందరి బుద్ధిలో ఉంది కానీ మనస్సులో ఈ అల ఉత్పన్నం అవ్వటం అవసరం. అర్ధమైందా? అందరూ బాగా అర్ధం చేసుకున్నారా? పాండవులు, శక్తులు బాగా అర్ధం చేసుకున్నారు కదా? ఇప్పుడు అర్ధం చేసుకుని మరలా లేచి వెళ్ళిన తరువాత ఇది ఎలా అవుతుంది? ఇది చేయడం చాలా కష్టం అని ఆలోచిస్తారా? వినటం–మాట్లాడటం సహజం కానీ చేయడం కష్టం అని అనరు కదా? లేక ఇదే పరిస్థితి బావున్నదా?

స్నేహంతో మీరందరూ వచ్చారు మరియు బాప్‌దాదా కూడా వచ్చారు. స్నేహంలో ఎంత శక్తి ఉందో చూడండి! స్నేహం అవ్యక్తుడిని వ్యక్తంలోకి తీసుకువచ్చింది, మీ అందరినీ మధువనానికి తీసుకువచ్చింది, అందరూ మంచిగా స్నేహంలో చేరుకున్నారు కదా? ఏది తీసుకొచ్చింది? రైలు తీసుకొచ్చిందా? స్నేహం తీసుకొచ్చిందా? ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ శ్రమ, శ్రమగా అనిపించదు, కష్టం కూడా కష్టం అనిపించదు. ఈ మూడడుగుల స్థలానికి బదులు రెండడుగుల స్థలమే లభించినా కానీ ఏమనిపిస్తుంది? సత్యయుగి పాన్పుకంటే శ్రేష్టం అనిపిస్తుంది కదా? కష్టం అనిపించటం లేదు కదా? అందరూ విశ్రాంతిగా ఉన్నారా లేక కష్టంగా ఉన్నారా? ఏమి చేయము, ఉండాల్సిందే కదా అని అనరు కదా? మాతలు చెప్పండి కష్టంతో నిదురపోవటం లేదు కదా? భక్తి మార్గంలో కేవలం అడుగు పెట్టడానికి ఎంత శ్రమ చేస్తారు. కానీ ఇక్కడైతే పడుకోవటానికి

Created by Universal Document Converter

రెండడుగులు లభించాయి కదా. మూడు కాదు కానీ రెండడుగుల స్థలం లభించింది కదా! రెండడుగులు అందరికీ లభించింది కదా? లేదా? మీరయితే అడిగారు, ప్రభూ నీ చరణాలలో చోటు ఇవ్వు అని, బాబా చరణాలకు బదులు, పట్టారాణిగా తయారుచేసారు. ఎక్కడైనా అయినా కానీ మధువనంలోని స్థలమే కదా? ఎక్కడ నిద్రపోతున్నా గానీ మధువనంలోనే కదా? ఇంకా బాబాకి సమీపంగా వచ్చేటటువంటి అధికారం లభిస్తుంది. ఇది కలలో కూడా లేదు కదా? అందరూ సంతోషంగా ఉన్నారా? చాలా సంతోషంగా ఉన్నారా లేక సంతోషంగా ఉన్నారా? (చాలా సంతోషం) అయితే రెండు అడుగుల స్థలం బదులు ఒక అడుగు స్థలం లభించినా గాని రాజీ అవుతారా? మంచిది. కూర్చునే నిద్రపోతారా? కొంతమందికి కూర్చుంటే నిద్రబాగా వస్తుంది, పడుకుంటే నిద్ర రాదు. యోగంలో కూర్చోగానే నిద్ర ప్రారంభం అవుతుంది. అయిదురోజులు అఖండ తపస్సు చెయ్యాల్సి వస్తే తయారేనా? అందరూ తయారేనా? భోజనం దొరకపోయినా కూడా పర్వాలేదా? వ్రతం పెట్టుకుంటారా? మంచిది. అయిదురోజులు తినరు. అయితే ఇప్పుడు భోజనం తయారుచేయకండి. అంగీకారమే కాదా? అలా అనకూడదు అని అనుకుంటున్నారా? అక్కడ తినని పదార్థాలు కూడా మధువనంలో మీకు ఇక్కడ లభిస్తాయి. కానీ ఎవరెడీగా ఉండాలి. లభించినా చాలా మంచిది. లభించకపోయినా చాలా మంచిది. ఎందుకంటే అందరికీ అమృతవేళ దిల్‌కుష్‌మిఠాయి లభిస్తుంది. అందరూ తింటున్నారు కదా! మరియు మొత్తం రోజంతా సంతోషం యొక్క భోజనం లభిస్తుంది. అప్పుడు నడవగలరు కదా? మంచిది ఇది కూడా ట్రైల్ వేస్తారు. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి సర్వశ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలకు సదా సర్వప్రాప్తుల యొక్క అనుభూతులలో సదా లీనమయ్యే శ్రేష్ఠ ఆత్మలకు, సదా పరిశీలనాశక్తిని, నిర్ణయశక్తిని తీవ్రం చేసుకునే సమీప ఆత్మలకు, సదా సేవలో సమర్థంగా అయ్యి సమర్థంగా చేసే నిమిత్త ఆత్మలకు, సదా అతీతం మరియు అతిప్రియం యొక్క సమానతను ఉంచుకునేవారికి ఆశీర్వాదాలకు పాత్రులు అయిన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సమయం - సంకల్పం - మాట ద్వారా సంపాదనను జమ చేసుకునేటందుకు ఆధారం మూడు బిందువులు పెట్టడం ... 14-12-94

ఈరోజు బాప్‌దాదా ఏ సభలోకి వచ్చారు? ఈ సభ అంతా ఏ ఆత్మలది? బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతీ ఒక్కరూ ఉన్నతోన్నతులు, ధనవంతులు. ప్రపంచం వాళ్ళు అంటారు - ఈ ప్రపంచంలోని ధనవంతులు అని, కానీ మీరందరు అయితే కల్పమంతటిలోనే ధనవంతులు. ఈ సమయంలో జమ చేసుకున్న ఖజానాయే మొత్తం కల్పం అంతా మన వెంట వస్తుంది. ఈ జన్మలో నేను ధనవంతంగా ఉన్నాను, ఇక ముందు అనేక జన్మలలో కూడా అందరి కంటే ధనవంతంగా ఉంటాను అని ఆలోచించే వారు మొత్తం కల్పంలో ఎవరూ ఉండరు. వచ్చే ఇంకొక జన్మకు కూడా గ్యారంటీ ఉండదు. కానీ మీరు నిశ్చయం మరియు నషాతో అంటున్నారు - మా యొక్క ఈ ఖజానా అనేక జన్మలకి వస్తుంది. గ్యారంటీ ఉంది కదా! లేక కేవలం ఒక జన్మయే ఉంటుందా! ఇటువంటి ధనవంతులని కల్పమంతటిలో ఎవరైనా చూశారా? లేక విన్నారా?

Created by Universal Document Converter

రెండడుగులు లభించాయి కదా. మూడు కాదు కానీ రెండడుగుల స్థలం లభించింది కదా! రెండడుగులు అందరికీ లభించింది కదా? లేదా? మీరయితే అడిగారు, ప్రభూ నీ చరణాలలో చోటు ఇవ్వు అని, బాబా చరణాలకు బదులు, పట్టారాణిగా తయారుచేసారు. ఎక్కడైనా అయినా కానీ మధువనంలోని స్థలమే కదా? ఎక్కడ నిద్రపోతున్నా గానీ మధువనంలోనే కదా? ఇంకా బాబాకి సమీపంగా వచ్చేటటువంటి అధికారం లభిస్తుంది. ఇది కలలో కూడా లేదు కదా? అందరూ సంతోషంగా ఉన్నారా? చాలా సంతోషంగా ఉన్నారా లేక సంతోషంగా ఉన్నారా? (చాలా సంతోషం) అయితే రెండు అడుగుల స్థలం బదులు ఒక అడుగు స్థలం లభించినా గాని రాజీ అవుతారా? మంచిది. కూర్చునే నిద్రపోతారా? కొంతమందికి కూర్చుంటే నిద్రబాగా వస్తుంది, పడుకుంటే నిద్ర రాదు. యోగంలో కూర్చోగానే నిద్ర ప్రారంభం అవుతుంది. అయిదురోజులు అఖండ తపస్సు చెయ్యాల్సి వస్తే తయారేనా? అందరూ తయారేనా? భోజనం దొరకపోయినా కూడా పర్వాలేదా? వ్రతం పెట్టుకుంటారా? మంచిది. అయిదురోజులు తినరు. అయితే ఇప్పుడు భోజనం తయారుచేయకండి. అంగీకారమే కాదా? అలా అనకూడదు అని అనుకుంటున్నారా? అక్కడ తినని పదార్థాలు కూడా మధువనంలో మీకు ఇక్కడ లభిస్తాయి. కానీ ఎవరెడీగా ఉండాలి. లభించినా చాలా మంచిది. లభించకపోయినా చాలా మంచిది. ఎందుకంటే అందరికీ అమృతవేళ దిల్‌కుష్‌మిఠాయి లభిస్తుంది. అందరూ తింటున్నారు కదా! మరియు మొత్తం రోజంతా సంతోషం యొక్క భోజనం లభిస్తుంది. అప్పుడు నడవగలరు కదా? మంచిది ఇది కూడా ట్రైల్ వేస్తారు. మంచిది.

**నలువైపుల ఉన్నటువంటి సర్వశ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలకు సదా సర్వప్రాప్తుల యొక్క అనుభూతులలో సదా లీనమయ్యే శ్రేష్ట ఆత్మలకు, సదా పరిశీలనాశక్తిని, నిర్ణయశక్తిని తీవ్రం చేసుకునే సమీప ఆత్మలకు, సదా సేవలో సమర్థంగా అయ్యి సమర్థంగా చేసే నిమిత్త ఆత్మలకు, సదా అతీతం మరియు అతిప్రియం యొక్క సమానతను ఉంచుకునేవారికి ఆశీర్వాదాలకు పాత్రులు అయిన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సమయం - సంకల్పం - మాట ద్వారా సంపాదనను జమ చేసుకునేటందుకు ఆధారం మూడు బిందువులు పెట్టడం ... 14-12-94

ఈరోజు బాప్‌దాదా ఏ సభలోకి వచ్చారు? ఈ సభ అంతా ఏ ఆత్మలది? బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతీ ఒక్కరూ ఉన్నతోన్నతులు, ధనవంతులు. ప్రపంచం వాళ్ళు అంటారు - ఈ ప్రపంచంలోని ధనవంతులు అని, కానీ మీరందరు అయితే కల్పమంతటిలోనే ధనవంతులు. ఈ సమయంలో జమ చేసుకున్న ఖజానాయే మొత్తం కల్పం అంతా మన వెంట వస్తుంది. ఈ జన్మలో నేను ధనవంతంగా ఉన్నాను, ఇక ముందు అనేక జన్మలలో కూడా అందరి కంటే ధనవంతంగా ఉంటాను అని ఆలోచించే వారు మొత్తం కల్పంలో ఎవరూ ఉండరు. వచ్చే ఇంకొక జన్మకు కూడా గ్యారంటీ ఉండదు. కానీ మీరు నిశ్చయం మరియు నషాతో అంటున్నారు - మా యొక్క ఈ ఖజానా అనేక జన్మలకి వస్తుంది. గ్యారంటీ ఉంది కదా! లేక కేవలం ఒక జన్మయే ఉంటుందా! ఇటువంటి ధనవంతులని కల్పమంతటిలో ఎవరినైనా చూశారా? లేక విన్నారా?

Created by Universal Document Converter

కాబట్టి ఈరోజు బాప్‌దాదా తన యొక్క చక్రవర్తులకు చక్రవర్తి, రాజులకు రాజా అయినటువంటి పిల్లలను చూస్తున్నారు. ఒకొక్క రోజులో ఎంత సంపాదన జమ చేసుకుంటున్నారు? లెక్క తీయండి. జమఖాతా ఎంత తీవ్రవేగంతో పెరుగుతుంది. పెరుగుతుంది కదా? మరియు పెంచుకునే సాధనం కూడా ఎంత సహజమైనది! ఏదైనా శ్రమ ఉన్నాదా? లేదు. మీ సంపాదన లేదా జమాఖాతా పెంచుకునేటందుకు అన్నింటికంటే సహజ సాధనం – బిందువు పెట్టుకుంటూ వెళ్ళండి మరియు పెంచుకుంటూ వెళ్ళండి. మీరు కూడా బిందువు, బాబా కూడా బిందువు, డ్రామాలో జరిగిపోయిన విషయాలను బిందువు పెట్టాలి. కనుక సంపాదనకి ఆధారం – బిందువు పెట్టడం అంతే మరేమీ లేదు. కేవలం బిందువు పెట్టడమే. ఏమిటి? ఎందుకు? ఎలా? ఈ ప్రశ్నార్ధకాలు, ఆశ్చర్యార్ధకాల అవసరం లేదు; ఎందుకంటే మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్ అయిపోయారు. ఎలా అనే మాట ఇలా అనేదానిలోకి మారిపోయింది. ఎలా? అని కాదు, ఇలా అని అనాలి. మారిపోయిందా? లేక ఇప్పుడు కూడా ఎలా? ఎలా? అని అంటున్నారా? “ఏమో తెలియదు” అనే మాట సంకల్పంలో కూడా మారిపోయింది. త్రికాలదర్శి అయినవారు ఏమో తెలియదు అనేది స్వప్నంలో కూడా ఆలోచించరు. కనుక ఇక నోటితో మాట్లాడవలసిన అవసరమే ఉండదు. సంగమయుగంలో మొత్తం ఆట అంతా మూడు బిందువుల పైనే ఉన్నది. అన్నింటికంటే సహజమైనది ఏమిటి? బిందువు కదా? లేక ప్రశ్నార్ధకం సహజమా? బిందువు సహజం కదా? బిందువు పెట్టడంలో ఎంత సమయం పడుతుంది? సెకను కంటే తక్కువ సమయం పడుతుంది, మరి బిందువు పెట్టడం వస్తుందా? లేక కలం జారిపోతుందా? ఒక్కొక్కసారి కలం జారిపోయి బిందువు బదులు పెద్దరేఖ గీసేస్తుంది. బిందువు పెట్టడం ద్వారా ఒక్క సెకనులో మీకు ఎన్ని ఖజానాలు జమ అవుతాయి. ఖజానాల జాబితా అయితే తెలుసు కదా? ఖజానాల యొక్క జాబితా తెలుసు కదా? లేక మరచిపోతున్నారా? ఒకవేళ బిందువుకి బదులు ఏ గుర్తు అయినా పెడితే లేదా పడిపోతే; పెట్టాలి అని అనుకోవడం లేదు కానీ పడుతున్నాయి అంటే ఆలోచించండి – జ్ఞాన ఖజానా పోయింది, శక్తుల ఖజానా పోయింది, గుణాల ఖజానా పోయింది. సంకల్ప ఖజానా పోయింది, శారీరకశక్తి ఖజానా పోయింది. శ్వాస సఫలం అవటానికి బదులు అసఫలం అయిపోయింది, సంకల్పం పోయింది, సమయం పోయింది. ఎన్ని పోయాయి! పెద్ద జాబితా అయ్యింది కదా? అందువలన ఒకటి రెండు సెకనులే కదా పోయాయి అని ఆలోచించకండి. కానీ ఆ ఒక్క సెకనులో పోగొట్టుకున్నది ఎంత? ఆ ఒక్క సెకనులో ఎంత బరువుగా అయిపోయారు? ప్రతీ సమయం మీ జమఖాతాను పెంచుకుంటూ వెళ్ళండి. సంపాదించుకున్నది ఎంత? మరియు పోగొట్టుకున్నది ఎంత? ఈ అన్ని ఖజానాలలో ఎన్ని ఖజానాలు పోగొట్టుకున్నారు? బాప్‌దాదా కూడా పిల్లల యొక్క జమాఖాతాను పరిశీలిస్తూ ఉంటారు – చూసి నవ్వుకుంటూ ఉంటారు. నవ్వుకుంటున్నారు అంటే ఏమి చూసి ఉంటారు? నవ్వుకుంటున్నారు. అంటే ఏవిషయం చూసి ఉంటారు? తెలిసినదే. అమృతవేళ కలయిక కూడా జరుపుకుంటున్నారు, ఆత్మిక సంభాషణ కూడా చేస్తున్నారు. ప్రతిజ్ఞలు కూడా చాలా పెద్దవి చేస్తున్నారు. ఇది చేస్తాం, అది చేస్తాం అంటూ చాలా మంచి మంచి విషయాలు చెపుతున్నారు. కానీ నడుస్తూ నడుస్తూ మొత్తం రోజంతటిలో ఏదో ఒక ఖజానాని పోగొట్టుకొంటున్నారు. మరలా ఏమి ఆధారం తయారు చేసుకుంటున్నారు? బాప్‌దాదాకి కూడా మంచి మంచి విషయాలను విన్పించటం ప్రారంభిస్తున్నారు. ఒకవేళ వ్యర్ధ సంకల్పాలు వచ్చాయి అంటే జమా అయినట్లా లేక పోగొట్టుకున్నట్లా?

Created by Universal Document Converter

మరలా ఏ మాటలు మాట్లాడుతున్నారు? కేవలం సంకల్పంలోకి వచ్చింది అంటే అది అయితే సరేపోతుంది. బాబాకి కూడా ధైర్యం ఇస్తున్నారు పురుషార్థులం కదా! సంపూర్ణం కాలేదు కదా! అయిపో తుంది! అయితే బాప్‌దాదా కూడా అంటున్నారు – అయిపోతుంది, అయిపోతుంది అనే పాట రోజంతటిలో ఎక్కువగా వింటున్నారు. కానీ ఇది కూడా ఎంతవరకు? అంతిమంలో సంపూర్ణం అవ్వాలా లేక చాలా కాలం యొక్క అభ్యాసంతో చాలాకాలం యొక్క వారసత్వం పొందాలా? వారసత్వం అవినాశిగా, సంపూర్ణంగా పొందాలి అనుకుంటున్నారా? లేక సగం అయినా పర్వాలేదా? సగం వద్దు కదా? పోనీ పురుషార్థం సగం చేస్తారా? పురుషార్థం చేసే సమయంలో చేస్తాం, చూస్తాం, అవుతాం, చేసేస్తాం, అదే అయిపోతుంది ... అని ఆలోచిస్తున్నారు. కానీ ప్రాప్తి సమయంలో ఇలా అంటారా? అనరు కదా? దానిలో అయితే సంపూర్ణ ప్రాప్తి కావాలి, సంపూర్ణ వారసత్వం కావాలి. అందరూ లక్ష్మీ నారాయణులు అంటేనే చేతులు ఎత్తుతారు. లక్ష్మీనారాయణులు కూడా ఎనిమిది మందే సింహాసనాధికారులు అని తెలిసినా కానీ దేనికి చేయి ఎత్తుతారు? లక్ష్మీనారాయణుల్లోనే కదా? లక్ష్మీనారాయణులు అంటే నంబర్‌వన్ పాస్‌విత్‌ఆనర్ అవటం. బాప్‌దాదా పిల్లల యొక్క ధైర్యాన్ని చూసి కూడా సంతోషిస్తున్నారు. సీతారాములు అంటే ఎవరూ చేతులు ఎత్తటం లేదు. ధైర్యం చాలా బావుంది. ధైర్యం ఉన్న వాళ్ళకి సహాయం కూడా లభిస్తుంది. పురుషార్థం యొక్క సమయంలో కూడా ఎలాంటి సంకల్పం బాబా ముందు చేస్తున్నారో వాటిని మాట మరియు కర్మలోకి తీసుకురండి. బాప్‌దాదా చూసారు – కొంతమంది పిల్లలు సమయం యొక్క ఖజానాకి ఎంత గొప్పతనం ఇవ్వాలో అంత ఇవ్వటం లేదు. ఒకరోజు యొక్క చార్ట్ పరిశీలించినా గానీ ఎక్కువమంది యొక్క సమయం వ్యర్థ ఖాతాలో కనిపిస్తుంది. దీనికి కారణం ద్వాపరయుగం నుండి వ్యర్థం వినేటటువంటి, చూసేటటువంటి మరియు ఆలోచించేటటువంటి అలవాటు అయిపోయింది కనుక అది వద్దు అని అనుకున్నా గానీ ఆకర్షితం చేసేస్తుంది. ఈ కారణంగా సమయం యొక్క ఖజానా వ్యర్థ ఖాతాలోకి వెళ్ళిపోతుంది. ఒక్క సెకండుకు కూడా ఎంత గొప్పతనం ఉందో ఇంతకు ముందు కూడా చెప్పాను కదా! రెండవ విషయం – ఎక్కువమంది వ్యర్థమాటల్లో కూడా సమయాన్ని వ్యర్థం చేస్తున్నారు.

ఒక గంట యొక్క చార్ట్ పరిశీలించండి – ఏ మాటలు అయితే మాట్లాడేమో ఆ ప్రతీ ఒక్క మాటలో ఆత్మిక భావం మరియు శుభభావన ఉన్నదా? ఎందుకంటే మాట ద్వారా భావం మరియు భావన రెండూ అనుభవం అవుతాయి. ఒకవేళ ప్రతీ మాటలో శుభభావన, శ్రేష్టభావన లేకపోతే వాటిలో తప్పక మాయాభావనలు ఉన్నట్లే. అవి చాలా అనేకం ఉంటాయి. తెలుసు కదా? ఈర్ష్య, అసహ్యం, ద్వేషం... ఈ భావనలు ఏదొక శాతంలో నిండి ఉంటున్నాయి. బాప్‌దాదా ఒక్కొక్కసారి మాటల యొక్క టేపురికార్డరు వింటున్నారు. ప్రతీ ఒక్కరి టేపు స్వతహాగానే నిండిపోతుంది. మరియు ఏ ఘడియలోనైనా ఎవరిది వినాలనుకున్నా వినగలరు. ఒక్కొక్కసారి బాబా ఏమి వింటున్నారు? ప్రతీ మాటలో సారం ఉండటం లేదు. ఒక్కొక్కసారి అంటున్నారు నా భావన, నా భావం చెడుగా లేదు కానీ అలా వచ్చేసింది లేదా అలా మాట్లాడేశాను అని కానీ ఏ మాటలో ఆత్మిక భావం మరియు శుభభావన ఉండదో అది ఏ ఖాతాలో జమా అవుతుంది? వ్యర్థంలోనా లేక సమర్థంలోనా? వ్యర్థంలోకే వెళ్తుంది కదా! అప్పుడు సంపాదన యొక్క ఖాతా ఎక్కువగా ఉంటుందా లేక పోగొట్టుకునే ఖాతా ఎక్కువగా ఉంటుందా? ఇలా అయితే పోగొట్టుకున్నట్లే కదా? అందువలన

Created by Universal Document Converter

మాటలలో కూడా పోగొట్టుకునే ఖాతా ఎక్కువగా ఉంటుంది. మాటని కూడా పరిశీలించండి. అలా మాట్లాడేశాను - ఆ భాషని మార్చండి. సమర్ధమాటలు అంటే - ఆ మాటలలో ఏ ఆత్మకి అయినా ప్రాప్తి యొక్క భావం లేదా సారం ఉండాలి. ఒకవేళ సారం లేదు అంటే జమాఖాతా లేనట్లే కదా? బాప్‌దాదా చూశారు - ఒక్కరోజులో ఎంత జమా చేసుకోగలరో అంత జమ చేసుకోవటం లేదు. అయితే ఏం చేయాలి? లక్ష్మీ నారాయణులుగా అవ్వవల్సిందే కదా, పక్కాయే కదా? లేక అలా అవ్వకపోయినా పర్వాలేదా? మొదటి జన్మ నుండి శ్రేష్ట ప్రాలబ్ధం పొందాలా లేక రెండు, మూడు జన్మల నుండి ప్రారంభిస్తారా? కాదు కదా! మొదటి జన్మలోకి రాకుండా రెండవ, మూడవ జన్మలోకి రావటం ఇష్టమేనా? ఇష్టం కాదు కదా? మరి అంతగా జమా ఖాతా ఉందా? జమా ఖాతా ఉందా? జమా ఖాతా తక్కువగా ఉంటే ఏ ప్రాలబ్ధం పొందుతారు? ఎంత జమ చేసుకున్నారో అంతే తింటారు కదా! ఈరోజు బాప్‌దాదా అందరి యొక్క జమా ఖాతాని చూశారు. ఇతరులకి సమయం యొక్క గొప్పతనం గురించి చాలా మంచిగా చెప్తున్నారు, సంగమయుగం యొక్క మహిమ ఎంత బాగా చేస్తారు? చేస్తారు కదా! అయితే స్వయం కూడా సదా సమయం యొక్క గొప్పతనాన్ని ఎదురుగా ఉంచుకోండి. సమయానికి ముందు మీ శ్రేష్ట భాగ్యం ఆధారంగా ప్రాప్తుల యొక్క ఖాతాని పూర్తిగా జమా చేసుకోండి. సంగమయుగం యొక్క సమయం యొక్క విశేషత మూడు రూపాల యొక్క ప్రాప్తి - 1. వారసత్వ రూపంలో 2. చదువుని సంపాదనకి ఆధారం అని అంటారు. చదువు యొక్క ప్రాప్తి ఆధారంగా 3. వరదాన రూపంలో. వారసత్వం, సంపాదన మరయు వరదానం కూడా. ప్రాప్తి చాలా పెద్దది మరియు గొప్పది, దానిని సంభాళించుకునేవారిగా అవ్వండి. వారసత్వం కూడా బేహద్, సంపాదన కూడా బేహద్ మరియు వరదానాలు కూడా బేహద్. రోజూ భగవంతుని వరదానం లభిస్తుంది అని ఎప్పుడైనా ఆలోచించారా? ఇన్ని వరదానాలు ఎవరికీ ఎప్పుడూ లభించవు. కానీ మీరు అయితే అవి మా అధికారం అని అంటున్నారు. వారసత్వంపై మరియు చదువుపై మరియు వరదానంపై ఎంత గొప్ప అధికారం. చిన్న విషయం కాదు చాలా గొప్ప విషయం. ఎందుకంటే మూడు సంబంధాల ద్వారా మూడింటిపై హక్కు పొందారు కదా? అందరూ గర్వంతో చెప్తారు కదా - బాబా నావాడు అని లేక నావాడు కాదు నీ వాడు అని అంటారా? అధికారం ఉంది కదా? మన కోసం బాబా చదివించడానికి వస్తున్నారు అని భావిస్తున్నారు కదా! అంటే చదువుపై అధికారం ఉన్నట్లే కదా! మరియు వరదాత వద్ద ఉన్న వరదానాలు ఉన్నవే ఎవరి కోసం? అంటే ఏమంటారు? నాకోసమే అంటారు కదా? ప్రతీ ఒక్కరూ అనుకుంటారు నా కోసమే వరదాత బాబా ఉన్నారు అని అంటే మూడింటిపై అధికారం ఉంది. చెప్పటంలో అయితే చాలా సాధారణం కదా? అందువలనే ప్రపంచంలోని వారు అనుకుంటారు - ఇది ఏమిటి మరియు వీరు చెప్పేది ఏమిటి? అని. అందువలన అధికారాన్ని సదా స్మృతిలో ఉంచుకుని అడుగు వేయండి. ప్రత్యక్షరూపంలో ఉంచుకోండి గుప్త రూపంలో కాదు. మేము అయితే బ్రహ్మాకుమారులమే, బాబా వాళ్ళమే కదా అనుకోవటం కాదు. ప్రత్యక్షరూపంలో మనసు, బుద్ధి, కర్మలో ఉంచుకోండి. మనసులో సంకల్పం రావాలి నేను ఇలాంటి వాడిని అని, బుద్ధిలో స్మృతి స్వరూపంగా ఉండాలి మరియు కర్మలో అధికారం యొక్క నిశ్చయం మరియు నషాతో ప్రతీ కర్మ చేయాలి. అమృతవేళ ప్రత్యక్షరూపంలో ఉండి రోజంతటిలో గుప్తం అయిపోకూడదు. సదా ప్రత్యక్షంగా ఉండాలి. ఇప్పుడు ఏం చేయాలి? జమాఖాతాను

Created by Universal Document Converter

పెంచండి. తీవ్రవేగంతో పెంచాలి, డీలాగా, నెమ్మదిగా చేయకూడదు. ఎందుకంటే సమయం మాస్టర్ రచయితలు అయిన మీ కోసం ఆగి ఉంది. ఇప్పుడు అయినా కానీ ఆజ్ఞ చేయగానే ప్రకృతి చేయలేదా? ఒకవేళ పంచతత్వాలు అలజడి చేయడం ప్రారంభించాయి అంటే ఏది జరగకుండా ఉంటుంది, జరగడానికి ఎంత సమయం పడుతుంది? అందువలన సమయం, ప్రకృతి మరియు మాయ వీడ్కోలు తీసుకోవటానికి ఎదురు చూస్తున్నాయి. మీరు సంపూర్ణతను ఆహ్వానించండి, అప్పుడు అవి వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోతాయి. మాయ కూడా చూస్తుంది ఇప్పుడు వీరు ఇంకా తయారు కాలేదు అని అవకాశం తీసుకుంటుంది. ప్రకృతిని ఆజ్ఞాపిస్తారా? పురుషులు తయారు అయితే ప్రకృతి తయారు అయిపోతుంది. ఆజ్ఞాపిస్తారా? లేక జ్ఞాన సరోవరం తయారు అయిన తరువాత చేద్దామా? ఎవరెడీయేనా? లేక రెడీ కానీ ఎవరెడీ కాదా? శక్తులు ఎవరెడీయేనా? సంపూర్ణం అయిపోయారా? కొంచెమే తయారైతే ఎవరెడీ అనరు కదా? ఆలోచించండి లేదా పరిశీలించండి - ఈ ఘడియలో మహా వినాశనం అయిపోతే జ్ఞానమనే దర్పణంలో నేను ఏవిధంగా అవుతాను అని మీ చిత్రాన్ని చూసుకోండి. దర్పణం అయితే అందరి వద్ద ఉంది కదా? పగిలిపోలేదు కదా? స్పష్టంగా ఉంది కదా? అయితే మీ అదృష్ట చిత్రాన్ని చూసుకోండి. అదృష్ట చిత్రాన్ని చూడండి. బాబాకి అయితే ఎంత సమయం పడుతుంది! బ్రహ్మ గురించి మహిమ ఉన్నది కదా - బ్రహ్మ తన సంకల్పం ద్వారా సృష్టి రచించాడు అని, అలాగే సంకల్పం ద్వారా వినాశనం అవ్వదా? బాబాకి తెలుసు రాజధాని తయారవుతుంది, ఆ రాజధానిలో బ్రహ్మ ఒక్కరే ఏమి చేస్తారు? బాబాతో పాటు ఉండేవాళ్ళు కావాలి కదా? అందువలన బ్రహ్మబాబా కూడా తన తోటి వాళ్ళ కోసం ఆగి ఉన్నారు. బాబా పిల్లలని అడుగుతున్నారు - పిల్లలు అయితే బాబాని చాలా ప్రశ్నలు అడిగారు. ఇప్పుడు బాబా పిల్లల్ని ప్రశ్నిస్తున్నారు. తారీఖు నిర్ణయించండి అని. అన్ని పనులకు తారీఖు నిర్ణయించుకుంటారు కదా! అలాగే దీనికి కూడా తారీఖు నిర్ణయించండి. దీనికి కూడా ముహూర్తం పెట్టాలి కదా? జ్ఞాన సరోవరం యొక్క తారీఖు నిర్ణయించబడి ఉంది. హాస్పిటల్ యొక్క తారీఖు నిర్ణయించబడింది. అలాగే దీనికి తారీఖు ఏమిటి? ఇది ఎవరు చేయాలి? ఎవరు చేయాలి? బాబా అయితే చేయరు కదా? బాబా కూడా పిల్లలైన మీ చేతికే ఇచ్చారు. ఏ పని అయినా మీరే చేస్తారా? లేక అన్నీ బాబాయే చేయాలా? కార్యక్రమం తయారు చేస్తారు కదా? తారీకు నిర్ణయించే ప్రోగ్రామ్ తయారు చేయాలి. మంచిది.

(క్రొత్త పిల్లలను చూస్తూ) మీ అందరికీ ఎంత ప్రేమ ఉంది? ఎవరైతే క్రొత్తవాళ్ళు వచ్చారో మీరంటే అందరికీ ఎంత ప్రేమ ఉంటుందో చూడండి? మొదటి అవకాశం మీకే ఇస్తారు. అందరూ సంతోషమే కదా? మంచిది. ఎన్ని అడుగుల స్థలం లభించింది? రెండు అడుగులా లేక మూడు అడుగులా? రెండు అడుగులు. మూడు అడుగులు కూడా దొరకలేదు. రెండు అడుగులలోనే రాజీ అయిపోయారు కదా? కష్టం ఏమీలేదు కదా? తినటానికి, త్రాగటానికి, అన్నీ మంచిగా లభిస్తున్నాయి కదా? గొప్పగా లభిస్తున్నాయి కదా? మేళాలో ఇంత పాలన ఎవరికీ జరుగదు. చూసారు కదా మేళాలు? అక్కడ ఇలాంటి బ్రహ్మభోజనం, పరమాత్మ ప్రేమ లభిస్తాయా? ఇటువంటి పరమాత్మ, పరివారం లభిస్తారా? అక్కడ లభిస్తారా? చలి వేస్తుందా? వాతావరణం కూడా మిఠాయి తినిపిస్తుంది. అలాగే చలి కూడా వాతావరణం యొక్క మిఠాయి. మిఠాయిని తినాలి కదా! అందరికీ శాలువాలు కానుకగా లభిస్తాయి కదా? ఏ మేళాలో అయినా ఇలాంటి బహుమతి లభిస్తుందా?

Created by Universal Document Converter

లభిస్తుందా? లేక ఖాళీగా వస్తారా? మంచిది క్రొత్తవాళ్ళ ఆశ తీరిపోయింది. మధువనం చూసేశారు కదా? మొదట స్వప్నంలో ఉండేది. ఇప్పుడు సాకారం అయిపోయింది. ఎంతగా స్థానాన్ని పెంచినా తక్కువ అవవలసిందే, ఎందుకు? ఆలోచించండి, ఇప్పుడు ఇంకా తొమ్మిది లక్షల మంది వచ్చారా? అంటే మొదటి జన్మ యొక్క సంఖ్యే ఇంకా తయారు కాలేదు, అది అయితే జరగాలి కదా? ఎన్ని ఇళ్ళు తయారు చేస్తారు? ఎన్ని జ్ఞాన సరోవరాలు తయారు చేస్తారు? అందరూ అంటారు, సంఖ్య పెంచండి, సంఖ్య పెంచండి అని, ఎంతగా సంఖ్య పెంచినా, తరువాత సంవత్సరం ఇంకా అంత సంఖ్య అయిపోతారు. అప్పుడు ఏమి చేస్తారు? ఎంత లభిస్తే అంతలో రాజీ అయిపోండి. మేళా కూడా చేయాలి కదా? ఇంత పెద్ద మేళా ఇష్టమేనా? పది వేల మంది నిద్రపోతారు. పెద్ద గుంపు అయిపోదా? మాకు అవకాశం దొరకటం లేదు అని అనుకుంటారు దాని కోసం వేచి ఉండే ఘడియలు కూడా చాలా ప్రియంగా ఉంటాయి. ఒక సంవత్సరం తరువాత వెళ్ళాలి అని వేచి చూస్తారు కదా? అలా వేచి చూడటంలో పురుషార్థం ఎంత బాగా నడుస్తుంది? ఇక్కడ మిలనం అయిపోయి వెళ్ళిపోతే చూసేశాం కదా అని భావిస్తారు. అప్పుడు ఏమవుతుంది? సోమరితనం వచ్చేస్తుంది. వచ్చేస్తుందా? రాదా? ఇంకా ముందుకి వెళతారా? డ్రామాలో ఏవి అయితే విధులు తయారైనవో అవి చాలా లాభాన్ని ఇచ్చేవి. ఒక సంవత్సరంలో పక్కా అయిపోతారు కదా? లేకపోతే పచ్చిపచ్చిగా వచ్చేస్తే తిరిగి యుద్ధం చేయాల్సి వస్తుంది.

ప్రతీ సంవత్సరం మీ మధువనంలో అంతర్జాతీయ మేళాలు ఎన్ని జరుగుతున్నాయి? ఇప్పుడు జరిగే ఈ మేళా కూడా ఏమిటి? అంతర్జాతీయ మేళాయే కదా? దేశ విదేశాలనుండి అన్ని వైపుల వాళ్ళు ఉన్నారు కదా? బయటి ప్రపంచం వాళ్ళు అయితే అయిదు సంవత్సరాలకి ఒక అంతర్జాతీయ మేళా చేస్తే చాలా చేశాం అనుకుంటారు కానీ మదువనంలో ఎన్ని జరుగుతాయి? తెలుసా మీకు? అంతర్జాతీయ మేళా అయిపోయింది. అందరూ సంతోషం. మజా వస్తుంది కదా? కానీ మీ గ్రూప్ వచ్చినప్పుడు రావాలి. ఇప్పుడు వచ్చే పదివేల మందికి టెంట్ అయినా లభిస్తుంది కదా? చివరిలో అయితే ఈ సాధనాలు అన్నీ సమాప్తం అయిపోతాయి. ఆబూలో ఉన్న పర్వతాలన్నింటినీ నిద్రపోయే స్థానాలుగా తయారు చేసుకున్నట్లయితే ఎంతమంది ఉండవచ్చు!

**నలువైపుల ఉన్న ఉన్నత మరియు దనవంత ఆత్మలకు, ప్రతి ఖజానాతో సంపన్న యజమాని ఆత్మలకు, సదా స్వయాన్ని ఎవరెడీగా తయారు చేసుకునే తీవ్ర పురుషార్థి ఆత్మలకు, సదా సమయం, సంకల్పం, మాట ద్వారా శ్రేష్ఠ సంపాదన యొక్క ఖాతాను జమ చేసుకునే అతి సమీప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

## మీ యొక్క మూడు స్వరూపాలను స్మృతిలో ఉంచుకోండి – 1. సంగమయుగి బ్రాహ్మణులు 2. బ్రాహ్మణుల నుండి ఫరిస్తా 3. ఫరిస్తా నుండి దేవత ... 23-12-94

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క మూడు రూపాలను చూస్తున్నారు. అన్నింటికంటే శ్రేష్టస్వరూపం బ్రాహ్మణులు మరియు బ్రాహ్మణుల నుండి ఫరిస్తా మరియు ఫరిస్తా నుండి దేవత. బ్రాహ్మణ స్వరూపం, ఫరిస్తా స్వరూపం మరియు దేవతా స్వరూపం. బ్రాహ్మణ స్వరూపం యొక్క విశేషత – సర్వశక్తుల సంపన్న స్వరూపం ఎందుకంటే బ్రాహ్మణులు అంటే మాయాజీత్. సర్వశక్తి సంపన్నంగా అవ్వటమే మాయజీత్‌గా అవ్వటం. మొదటి స్వరూపం – బ్రాహ్మణ స్వరూపం. స్వయాన్ని చూసుకోండి – బ్రాహ్మణ స్వరూపం యొక్క విశేషత ఏదైతే వినిపించారో ఆ శక్తులన్నీ ధారణ అయ్యాయా? సర్వశక్తులూ ఉన్నాయా? లేక కొన్ని కొన్ని శక్తులే ఉన్నాయా? ఒకవేళ ఒక శక్తి బలహీనంగా లేదా తక్కువగా ఉన్నా కానీ మాటిమాటికి బ్రాహ్మణ స్వరూపానికి బదులు క్షత్రియులుగా అంటే యుద్ధం చేసేవారిగా అయిపోతారు. క్షత్రియుల కర్తవ్యం – యుద్ధం చేయటం. బ్రాహ్మణుల కర్తవ్యం – సదా మరియు సహజంగా మాయాజీత్‌గా అవ్వటం. బ్రాహ్మణులు అంటే విజయీలు. సదా సర్వశక్తులు అనే సర్వ శస్త్రాలతో సంపన్నులు. మరియు క్షత్రియులు అంటే ఒకసారి విజయీ మరియు ఒకసారి ఓడిపోయేవారు. ఎందుకంటే శక్తులు లభిస్తున్నా కానీ వాటిని ధారణ చేయటంలేదు అందువలనే సమయం మరియు పరిస్థితి ప్రమాణంగా విజయీగా కాలేకపోతున్నారు. బ్రాహ్మణస్వరూపం అంటే సదా కిరీటధారులు, తిలకధారులు మరియు సింహాసనాధికారులు. విశ్వకళ్యాణం యొక్క బాధ్యతా కిరీటధారులు, సదా మరియు స్వతహా తిలకధారులు మరియు సదా బాబా యొక్క హృదయసింహాసనాధికారులు. క్షత్రియులు ఏకీరసంగా, అచంచలంగా, అఢోల్‌గా ఉండరు కనుక అప్పుడప్పుడు అచంచలంగా, అప్పుడప్పుడు అలజడితో మరియు అప్పుడప్పుడు బాబా నుండి శక్తిని అడిగే రాయల్‌బికారిగా ఉంటారు. బ్రాహ్మణులు అంటే సదా అలౌకిక మజా యొక్క జీవితంలో ఉండేవారు. సదా ఆత్మిక ముఖం మరియు చిత్రం కలిగి ఉంటారు. క్షత్రియులు అంటే అప్పుడప్పుడు ఒకవిధంగా, అప్పుడప్పుడు ఒకవిధంగా ఉంటారు. నేనెవరు? అని మిమ్మల్ని మీరు అడగండి. ఒక్కొక్కసారి బ్రాహ్మణులు, ఒక్కొక్కసారి క్షత్రియులా? లేక సదా బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతలతో సంపన్నంగా ఉన్నారా? లక్ష్యం బ్రాహ్మణ జీవితం కానీ ఒకసారి బ్రాహ్మణులు, ఒక్కొక్కసారి క్షత్రియులు – అలాంటి లక్షణాలు లేవు కదా! లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉన్నాయా లేక తేడా ఉందా? మాట మరియు కర్మ సమానంగా ఉన్నాయా లేక తేడా ఉందా? అందరూ బ్రహ్మాకుమారీ, కుమారులుగా పిలవబడుతున్నారు కదా! లేక క్షత్రియులు అని పిలుచుకుంటున్నారా? లేదు కదా! చంద్రవంశీయులు అని అనిపించుకోవటానికే ఇష్టం ఉండదు. ఎవరైనా మిమ్మల్ని చంద్రవంశీయులు అంటే ఇష్టమేనా? కాదా? మరి అయితే కర్మ విషయంలో? ఏ సమయంలో యుద్ధంలో ఉంటున్నారో అప్పుడు మీ ఫోటో తీస్కోండి. ఫోటో తీయించుకోవాలి అనే అభిరుచి బాగా ఉంటుంది కదా? నడుస్తూ, తిరుగుతూ ఫోటో తీసుకోవటం వస్తుందా; ఇతరులకి తీయటం వస్తుందా? నేనెవరు? అని మీ

Created by Universal Document Converter

ఫోటో మీరు తీసుకోండి. ఒకవేళ ఎవరి ఫోటో అయినా బాగా రాకపోతే ఏం చేస్తారు? దాచుకుంటారా? ఇష్టపడరు కదా? రోజంతటిలో ఎన్నిసార్లు సమయం అనుసరించి బ్రాహ్మణులకి బదులు క్షత్రియులుగా అవుతున్నారో పరిశీలించుకోండి మరియు పరివర్తన చేయండి. కేవలం పరిశీలించుకోవటమే కాదు. పరివర్తన కోసం పరిశీలిస్తారు. అయితే అందరి దగ్గర పరివర్తనాశక్తి ఉందా? లేక కొంతమంది దగ్గర లేదా? అందరి దగ్గర ఉంది కదా చాలా మంచిది. లేదు అనేవారు లేరు కదా? దీనిలో అందరూ ఉంది అన్నారు కదా! సంతోషం, ఇప్పుడు సమయానికి కార్యంలో ఉపయోగించటం వస్తుందా లేక ఒక్కొక్కసారి రావటం లేదా? ఎందుకంటే శక్తి ఉంటే సమయానికి ఉపయోగపడాలి. శస్త్రాలు నా దగ్గర చాలా ఉన్నాయి కానీ శత్రువు వచ్చినప్పుడు పనికి రాకపోతే వారిని శక్తిశాలి అంటారా? నా దగ్గర శక్తి ఉంది అని కేవలం ఇలా పరిశీలించుకోకండి. కానీ కర్మలో సమయం అనుసరించి ఏ శక్తి కావాలో ఆ శక్తి కార్యంలో ఉపయోగించడం వస్తుందా? అని పరిశీలించుకోండి. శత్రువు యుద్ధం చేసేసిన తర్వాత శక్తి జ్ఞాపకం వస్తుందా? బ్రాహ్మణజీవితం యొక్క విశేషతలు పరిశీలించుకోండి. ఎందుకంటే బ్రాహ్మణుల నుండి ఫరిస్తా అవుతారే కానీ క్షత్రియుల నుండి ఫరిస్తా కాదు. బ్రాహ్మణుల నుండే ఫరిస్తాగా అవుతారు.

రెండవ స్వరూపం - ఫరిస్తా, అందరూ ఫరిస్తాగా అవ్వాలి కదా? లేక ఫరిస్తాగా అవ్వటం కష్టమా? ఫరిస్తా అవ్వటం కష్టమా లేక సహజమా? లేక అప్పుడప్పుడు కష్టంగా, అప్పుడప్పుడు సహజంగా ఉంటుందా? ఫరిస్తా స్వరూపం యొక్క విశేషత అందరికీ తెలుసు, ఫరిస్తా అంటే డబల్‌లైట్. తెలుసుకదా? డబల్‌లైట్‌గా ఉన్నారా? అప్పుడప్పుడు బరువు ఎత్తాలనిపించినప్పుడు ఎత్తుతున్నారా? ఎత్తాలి అని అనుకోకపోయినా మాయ తలపై బరువు పెడుతుందా? మాయ తన కృత్రిమ, అల్పకాలిక శక్తిని ఈవిధంగా చూపిస్తుంది. బరువు ఎత్తాలనుకోకపోయినా ఎత్తేస్తాము. ఎందుకంటే బలహీనంగా ఉన్న కారణంగా, బలహీనులు పరాధీనం అవుతారు అదేవిధంగా మాయ కూడా ఆధీనం చేసుకుంటుంది. అధికారిస్థితి మర్చిపోతారు, ఆధీనం అయిపోతారు. మరియు ఆ సమయంలో ఏ భాష ఉంటుంది? అనుకోవటం లేదు కానీ అయిపోతుంది తెలియటం లేదు..... ప్రతి విషయంలో తెలియదు, తెలియదు అంటారు. అధికారి అంటే సదా స్వతంత్రం మరియు ఆధీనం అంటే పరవశం, పరవశం అయినవారు ఎప్పుడూ ఆనంద జీవితంలో ఉండలేరు. బ్రాహ్మణులు అంటే ఆనంద జీవితం. ఒకొక్క సమయంలో మజాకి బదులు అయోమయం అయిపోతున్నారు ఇది ఏమిటి, ఇది ఎలాగ, ఇది ఎందుకు, ఇలాగే అవ్వాలా, అవుతుంది... ఇవన్నీ మజా కాదు, అయోమయ జీవితం. ఒకవేళ ఏ సమయంలో అయినా మజా తక్కువ అనుభవం అవుతుంది అంటే నేనెవరు? అనే మొదటి పాఠాన్ని జ్ఞాపకం చేస్కోండి.కేవలం నేను ఆత్మను అని కాదు, నేను ఎలాంటి ఆత్మను అని? ఎటువంటి ఆత్మను? అనే దానికి ఎన్ని జవాబులు వస్తాయి? పెద్ద జాబితా అవుతుంది కదా! నేనెవరు? అనే దానికి పెద్ద జాబితా ఉందా? రోజూ మురళీలో నేనెవరు అనే దానికి భిన్న భిన్న పాఠాలు చదువుకుంటారు, వింటూంటారు.

ఫరిస్తా అంటే డబల్ లైట్. లైట్ అంటే తేలికతనం. తేలికతనం అంటే కేవలం పరిస్థితుల సమయంలో తేలికగా ఉండటం కాదు. కానీ రోజంతటిలో స్వభావ, సంస్కారాలలో, సంబంధ సంపర్కాలలో తేలికగా ఉంటున్నారా? అంతా బాగానే ఉంది కానీ స్వభావ సంస్కారాలలో తేలికతనం లేకపోతే ఫరిస్తా అంటారా? తేలికతనానికి గుర్తు తేలికైన వస్తువు అందరికీ ప్రియం అనిపిస్తుంది.

Created by Universal Document Converter

ఏదైనా భారీగా ఉన్న వస్తువు ఇస్తే ఇష్టపడతారా? తేలికైన వస్తువు అయితే ఇష్టపడతారు కదా? ఎవరైతే స్వభావ సంస్కారాలలో, సంబంధ సంపర్కాలలో తేలికగా ఉంటారో వారు సర్వులకి ప్రియంగా మరియు అతీతంగా ఉంటారు. ఎందుకంటే బ్రాహ్మణ స్వభావం ఉండాలి, వేరే స్వభావం కాదు. బ్రాహ్మణులు అంటే అందరి మనస్సుకి ఇష్టమైన వారు స్వభావ సంస్కారాలు, సంబంధ సంపర్కాలలో ఉండేవారు. ఇంతకు ముందు కూడా చెప్పాను – ఎక్కువలో ఎక్కువ 95% మనసుకి ప్రియంగా ఉండాలి ఈ ఫలితం తప్పకుండా ఉండాలి. 5% ఇప్పుడు కూడా అవకాశం ఇస్తున్నాను. అంతిమం వరకు కాదు ఇప్పుడు ఇస్తున్నాను. కానీ 95% అందరి మనసుకి ఇష్టమైన వారిగా అంటే అందరితో తేలికగా ఉండాలి. ఆ తేలికతనం మాటలో, కర్మలో మరియు వృత్తిలో అనుభవం అవ్వాలి. నేను అయితే తేలికగానే ఉన్నాను కానీ ఇతరులు నన్ను అర్థం చేసుకోవటం లేదు. అని భావించకండి. ఇతరులు మమ్మల్ని గ్రహించటంలేదు అని చాలామంది ఇదే మాట అంటున్నారు. ఒకవేళ వాళ్ళు గుర్తించకపోతే మీరు మీ ఆత్మికశక్తితో వారికి గుర్తింపు ఇవ్వండి. మీ కర్మ, వృత్తి వారిని పరివర్తన చేయాలి.దీనిలో కేవలం పరివర్తన చేయటంలో సహనశక్తి అవసరం. మరియు ఫరిస్తాల గుర్తు ఏమిటి? ఫరిస్తా అటే పాత దేహం మరియు పాత ప్రపంచం యొక్క బంధన ఉండదు అని అంటారు కదా! ఇది అందరికీ జ్ఞాపకం ఉంది కదా? ఫరిస్తా అంటే ఏమిటి అని అడిగితే అందరూ గట్టిగా చెప్తారు. బంధన ఉండదు అని పాత దేహం, దేహసంబంధీకులు, దైహిక ప్రపంచం, పాత ప్రపంచం నుండి అతీతం అయిపోయారా? ఇంకా వారు ఉన్నారా? పాత దేహంతో తగుల్పాటు ఉందా? దేహసంబంధీకులతో అతీతం అయిపోయారు కదా లేక లేదా? చిన్నాన్న, పెదనాన్న, మేనమామ వీరందరితో అతీతం అయిపోయారా లేక వారు ఇంకా ఉన్నారా? అతీతంగా మరియు అతిప్రియంగా అయ్యారా? ప్రియంగా ఉంటున్నారు కానీ అతీతంగా అయ్యి ప్రియంగా అవుతున్నారా? కేవలం ప్రియంగా అవుతున్నారు కానీ అతీతం అయ్యి ప్రియంగా అవ్వటంలేదు. ఇదే పొరపాటు జరుగుతుంది. అయితే అతీతంగా లేక ప్రియంగా అవ్వటం సహజంగా అనిపిస్తుంది. కానీ ఈ దేహసంబంధీకుల నుండి అంటే పెదనాన్న, చిన్నాన్న, మావయ్యలతో అతీతం అవ్వటం సహజం. సహజమేనా లేక కొద్దికొద్దిగా స్వప్నంలో, సంకల్పంలో వస్తున్నారా? బ్రాహ్మణ పరివారంలో ఏదైనా పరిస్థితి వచ్చినప్పుడు చిన్నాన్న, పెదనాన్న, మావయ్య జ్ఞాపకం వస్తున్నారా? బాప్‌దాదా చూస్తున్నారు – కొందరికి పరిస్థితుల సమయంలో బ్రాహ్మణ పరివారానికి బదులు లౌకిక సంబంధాలు త్వరగా స్మృతిలోకి వస్తున్నాయి. వేరు చేసిన వాటిని పరిస్థితి మరలా తోడుగా అనుభవం చేయిస్తుంది. మరజీవగా అయిపోయారు. గత జన్మ యొక్క సంబంధీకులు అంటే చిన్నాన్న, పెదనాన్న, తల్లి, తండ్రి స్మృతి ఉంటుందా? మీకు వారితో ఏమైనా సంబంధం ఉందా? కలలో అయినా కానీ వస్తున్నారా? సంబంధం మారిపోయింది, జన్మ మారిపోయింది. ఫరిస్తా అంటే పాత వాటితో బంధన ఉండదు. ఇదే పరిభాష చెప్తారు? అయితే మరలా సమయానికి ఎక్కడి నుండి వస్తున్నారు? తెగిపోయిన సంబంధం మరలా కలిసిపోతుందా? చనిపోయినవారు మరలా బ్రతుకుతున్నారా? ఫరిస్తా అంటే పాత బంధనాలు ఉండవు, అన్నీ క్రొత్తవి ఉంటాయి. బాప్‌దాదా చూశారు – ఫరిస్తాగా అవ్వటంలో ఏదైతే విఘ్నం వస్తుందో దానికి కారణం, మొదటి మెట్టు దేహ భ్రాంతి వదలాలి మరియు రెండవ మెట్టు సూక్ష్మ దేహాభిమానాన్ని వదలాలి. దేహభ్రాంతి మరియు దేహ అభిమానం. దేహ భ్రాంతి సాధారణమైనది కానీ ఎంతగా

Created by Universal Document Converter

జ్ఞానీ ఆత్మలుగా, యోగీ ఆత్మలుగా అవుతుంటారో అంతగా దేహాభిమానం విఘ్నం వేస్తుంది. అభిమానం అనేది అనేక రకాలుగా వస్తుంది, తమ బుద్ధి యొక్క అభిమానం, తమ శ్రేష్ఠ సంస్కారాల అభిమానం, తమ మంచి స్వభావం యొక్క అభిమానం. తమ విశేషతల అభిమానం, తమలో ఉన్న ఏదో ఒక విశేష కళ యొక్క అభిమానం, తమ సేవా సఫలత అభిమానం. ఈ సూక్ష్మ అభిమానం దేహభ్రాంతి కంటే చాలా లోతైనది.అభిమానానికి ద్వారం ఏమిటో మీకు తెలుసు కదా? నేను మరియు నాది అనే భావం. ఇవే అభిమానానికి ద్వారాలు. అందువలన ఫరిస్తా అంటే కేవలం దేహభ్రాంతికి, దేహ ఆకర్షణకి, స్థూల సంబంధాలకి అతీతం అని కాదు కానీ ఫరిస్తా అంటే దేహం యొక్క సూక్ష్మ అభిమానం యొక్క బంధనతో కూడా అతీతం. అభిమానం ఉన్న వారి గుర్తు – ఎక్కడ అభిమానం ఉంటుందో అక్కడ అవమానం కూడా త్వరగా అనుభవం చేసుకుంటారు ఎందుకంటే నేను మరియు నాది అనే ద్వారాలు తెరిచి ఉంటాయి. ఫరిస్తా యొక్క యదార్ధ స్వరూపం – దేహభ్రాంతి మరియు దేహసంబంధాలు, దేహ అభిమానంతో అతీతం. ఒకవేళ మీలో ఏదొక గుణం ఉంది లేదా శక్తి ఉంది కానీ అది ఇచ్చిన దాతను ఎందుకు మర్చిపోతున్నారు? రెండవవిషయం దీని నుండి సహజంగా అతీతం అయ్యే మార్గం లేదా విధి చాలా సహజం మరియు ఒకే మాట. ఆ ఒక్క మాటలో ఎంత శక్తి ఉందంటే దేహాభిమానం మరియు దేహభ్రాంతి సదాకాలికంగా సమాప్తి అయిపోతాయి. ఆ ఒక్క మాట ఏమిటి? చేసిచేయించే బాబా చేయిస్తున్నారు. చేసిచేయించేవారు బాబా అనే మాట దేహభ్రాంతిని మరియు అభిమానాన్ని కూడా తొలగిస్తుంది. అయితే ఈ ఒక్క మాట జ్ఞాపకం ఉంచుకోవటం సహజమా లేక కష్టమా? అన్ని పాయింట్స్ మర్చిపోండి అలాగని కావాలని మరిచిపోవటం కాదు; ఒకవేళ మర్చిపోయినా కానీ ఒక మాట అయితే జ్ఞాపకం ఉంచుకోగలరు కదా? ఇది సహజమే కదా? చేసిచేయించేవారు బాబా అనుకోండి, అప్పుడు చూడండి – ఫరిస్తా జీవితం యొక్క అనుభవం ఎంత సహజంగా అవుతుందో! బ్రహ్మాబాబా ఫరిస్తాగా అయ్యారు. ఏ ఆధారంగా? సదా చేసి చేయించే బాబా స్మృతిలో సమర్ధంగా అయ్యి ఫరిస్తాగా అయ్యారు. తండ్రిని  అనుసరించాలి కదా? లేక మాయని అనుసరిస్తున్నారా? తండ్రిని అనుసరించాలి. ఒకొక్కసారి మాయ కూడా తల్లిగా తండ్రిగా అవుతుంది. చాలా మంచి పాలన మరియు ప్రాప్తి చేయిస్తుంది. కానీ అదంతా మోసపుప్రాప్తి, మొదట ప్రాప్తి తర్వాత మోసం. పరిశీలనాశక్తి అయితే ఉంది కదా? మాయా లేక బాబాయా అని సమయం అనుసరించి పరిశీలించాలి. మోసపోయిన తర్వాత పరిశీలించటం తెలివైనవారి పనికాదు. మోసపోయి అయితే అందరూ అర్ధం చేసుకుంటారు కానీ జ్ఞానీ ఆత్మలు ముందే పరిశీలించి స్వయాన్ని రక్షించుకుంటారు. ఫరిస్తా అని ఎవరిని అంటారో అర్ధమైందా?

మూడవ స్వరూపం – ఫరిస్తా నుండి దేవత. దేవతగా ఇప్పుడు అవ్వాలా లేక భవిష్యత్తులో అవుతారా? ఇప్పుడే అవ్వాలి. మంచిది దేవత అంటే సర్వగుణాలతో అలంకరింపబడినవారు. ఈ దివ్యగుణాలు సంగమయుగం యొక్క దేవతాజీవితానికి శృంగారం. ఈ సమయంలో దివ్యగుణాలతో అలంకరించబడి ఉంటే భవిష్యత్తులో స్థూల అలంకరణతో అలంకరించబడి ఉంటారు. దేవత అంటే దివ్యగుణాలతో అలంకరించబడి ఉండేవారు, దేవత అంటే ఇచ్చేవారు, తీసుకునేవారు కాదు. అయితే మాస్టర్ దాతలుగా ఉన్నారా? లేక ఒక్కొక్కసారి తీసుకునేవారిగా, ఒక్కొక్కసారి ఇచ్చేవారిగా ఉంటున్నారా? అందువలన పరిశీలించుకోండి దివ్యగుణాల యొక్క అలంకరణ

Created by Universal Document Converter

సదా ఉంటుందా లేక ఒకసారి ఒక అలంకరణ ఇంకొకసారి ఇంకొక అలంకరణ మర్చిపోతున్నారా? సంపూర్ణ సర్వ గుణ సంపన్నులు – ఇదే దేవతా జీవితానికి గుర్తు. ఈ గుణాలే నగలు. చూస్కోండి బ్రాహ్మణ స్వరూపం యొక్క సర్వశక్తులు, ఫరిస్తా స్వరూపం యొక్క డబల్‌లైట్ స్థితి మరియు దేవతా స్వరూపం యొక్క దాత స్థితి మరియు దివ్య గుణాల సంపన్నంగా అయ్యారా? మూడు స్వరూపాలు అనుభవం చేసుకుంటున్నారా? ఎలాగయితే బాబాతో మూడు సంబంధాలూ ఉంటాయి – తండ్రి, టీచర్ మరియు సద్గురువు సదా జ్ఞాపకం ఉంటాయి కదా! అలాగే మీ యొక్క ఈ మూడు స్వరూపాలను సదా స్మృతిలో ఉంచుకోండి. ఏమి చేయాలో అర్ధమయ్యిందా. దేవతగా అయ్యేది మీరే కదా! ఇంకా వచ్చే వాళ్ళు ఎవరైనానా? మీరే అవ్వాలి కదా? ఈరోజు బ్రాహ్మణులు, రేపు ఫరిస్తా, ఎల్లుండ దేవత. మీ యొక్క ఫరిస్తా స్వరూపాన్ని జ్ఞానమనే దర్పణంతో చూసుకోండి. ఫరిస్తా సదా ఎగురుతూ ఉంటుంది మరియు సందేశం ఇస్తూ ఉంటుంది. ఎప్పుడైనా చూడండి – ఫరిస్తా వస్తుంది, సందేశం ఇస్తుంది మరియు ఎగిరిపోతుంది. అయితే ఆ పరిస్తా ఎవరు? మీరే కదా? మంచిది. మీరేనని పక్కాయేనా. ఇతరులు కాదు కదా! నషాతో చెప్పండి – మేమే అయ్యాము. మేమే అవుతాము. మరియు మేమే ఉంటాము పక్కాయేనా? అటువంటి వారినే నిశ్చయబుద్ధి విజయీ అంటారు. విజయీలేనా లేక క్షత్రియులా? విజయీలు, క్షత్రియులు కాదు. క్షత్రియులుగా ఎవరొకరు అవుతారు కదా? క్షత్రియులుగా వేరేవారు అవుతారు. కానీ మీరు బ్రాహ్మణులు. నడుస్తూ, నడుస్తూ ఎప్పుడు క్షత్రియులుగా కాకూడదు. ఒకవేళ మాటిమాటికి క్షత్రియులుగా అవుతూ ఉంటే, యుద్ధం చేస్తుంటే యుద్ధ సంస్కారాన్ని కూడా తీసుకుని వెళ్ళేవాళ్ళు ఎక్కడికి వెళతారు? చంద్రవంశంలోనికా లేక సూర్యవంశంలోనికా? చంద్రవంశం ఇష్టం కాదు కదా! లేక ఒక్కొక్కసారి అయినా కానీ పర్వాలేదా! అందరూ ఎవరు? బ్రాహ్మణులేనా? పక్కా బ్రాహ్మణులేనా లేక కొంచెం కొంచెం పచ్చిగా ఉన్నారా? శక్తులు పక్కాయేనా? పాండవులు పక్కాయేనా? మంచిది. ఇక ఇప్పుడు మీ దగ్గర్నుండి ఎలాంటి ఉత్తరాలు రాకూడదు. పక్కా అయితే సదా సంతోషకరమైన వార్తలతో కూడిన ఉత్తరం రావాలి. మాయ వచ్చేసింది, ఇది అయిపోయింది. ఏం అయిపోయింది, ఎలా అయిపోయింది, అసలు ఇవి సంకల్పంలో కూడా ఉండకూడదు. బాబా అయితే అంటున్నారు స్వప్నంలో కూడా రాకూడదు. స్వప్నంలో కూడా ఏమిటి? ఎందుకు అనేవి ఉండకూడదు. అలా పక్కాయేనా? మొదట అయితే అవును అనేశారు. శక్తులు మహాపక్కాయేనా? లేక కొంచెం కొంచెం పచ్చిగా ఉన్నారా? పాండవులు పక్కా అయితే మేం మహా పక్కా అని చెప్పండి. ఎందుకంటే శక్తులను నిమిత్తంగా చేశారు. మరి నిమిత్తం అయినవారే పచ్చిగా ఉంటే ఇతరుల పరిస్థితి ఏమిటి? పాండవులు వెన్నెముకలాంటివారు. వెన్నెముకగా అవ్వటం మంచిగా అనిపిస్తుందా? లేక ఎదుర్కోవటం మంచిగా అనిపిస్తుందా?

**నలువైపుల ఉన్న బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా, ఫరిస్తా నుండి దేవతగా ఇలా మూడు** స్వరూపాలను స్మృతిలో ఉంచుకునే స్మృతి స్వరూప ఆత్మలకు, సదా చేసి చేయించేవారు బాబా అనే విధితో స్వయాన్ని డబల్ లైట్‌గా చేసుకునే శ్రేష్టాత్మలకు, సదా దేవత అనగా దాతగా అయ్యి ఇచ్చే వారికి, సర్వ ఖజానాలతో సంపన్న ఆత్మలకు, సదా వరదానాన్ని కర్మలోకి తీసుకువచ్చే కర్మయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# కొత్త సంవత్సరాన్ని శుభభావన, గుణ స్వరూప సంవత్సరంగా జరుపుకోండి ... 31-12-94

ఈరోజు నవయుగ రచయిత బాప్‌దాదా తన నవయుగ రాజ్యాధికారి పిల్లలను చూస్తున్నారు. క్రొత్త సంవత్సరాన్ని చూసి మీ యొక్క కొత్తయుగం జ్ఞాపకం వస్తుందా? నవయుగం ముందు నవ సంవత్సరం గొప్పేమీ కాదు. ఆ నవయుగంలో ప్రతీ వస్తువు. ప్రతీ వ్యక్తి, ప్రకృతి అన్నీ కొత్తవిగా ఉంటాయి. క్రొత్త సంవత్సరం ప్రారంభం అయితే పాత వస్తువులు లేదా వ్యక్తి యొక్క పాత స్వభావ, సంస్కారాలు, నడవడిక అన్నీ కొన్ని కొత్తవిగా, కొన్ని పాతవిగా ఉంటాయి. కానీ మీ నవయుగంలో పాత వాటి నామారూపాలు ఉండవు. వ్యక్తులు కూడా క్రొత్తవారు అంటే సతోప్రదానంగా ఉంటారు మరియు ప్రకృతి కూడా సతో ప్రదానంగా అంటే క్రొత్తదిగా ఉంటుంది. ప్రకృతిలో కూడా ఈనాటి వలె పాతతనం ఉండదు. అందువలన క్రొత్త సంవత్సర శుభాకాంక్షలతో పాటు క్రొత్తయుగం యొక్క శుభాకాంక్షలు. ఈరోజు విశేషంగా క్రొత్త సంవత్సరం జరుపుకోవటానికి ఉత్సాహ ఉల్లాసాలతో సంతోషంతో వచ్చేశారు. అందువలన బాప్‌దాదా కూడా హృదయంతో హృదయపూర్వక ఆశీర్వాదాలతో డబల్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. నవయుగం మరియు నవ సంవత్సరానికి రెండింటి శుభాకాంక్షలు ఇస్తున్నారు. అయితే మీ అందరికీ డబల్ స్మృతి ఉందా లేక సింగిల్ స్మృతి ఉందా? మీ యొక్క నవయుగం కళ్ళ ముందు బుద్ధిలో స్పష్టంగా ఉంది కదా! రేపటి నుండి క్రొత్త సంవత్సరం ప్రారంభం అని అంటారు కదా అలాగే రేపు క్రొత్త యుగం రానున్నది అన్నంత స్పష్టంగా ఉందా? నషా ఉందా? మీరందరూ ఆ నవయుగం యొక్క రాజ్యాధికారులు కదా? మంచిది. అందరూ రాజులు, అయితే ప్రజలను తయారు చేసుకున్నారా? మీరందరు రాజులే కానీ రాజ్యం ఎవరిపై చేస్తారు? మీ పైనా? బాప్‌దాదా నవయుగం మరియు నవ సంవత్సరం రెండింటినీ చూస్తున్నారు. రెండూ రేపటి విషయాలే. అది కూడా రేపు మరియు ఇది కూడా రేపటి విషయం. నవయుగం వస్తుంది కదా! పక్కా కదా? లేక ఎల్లుండ, అవతల ఎల్లుండ వస్తుందా? రేపు అంటే అంత సమీపంగా ఉంది అని. మీ నవయుగం యొక్క దుస్తులు అంటే శరీరం ఎదురుగా కనిపిస్తుందా? మేము వెళ్ళి అలా అవుతాం అని ఎదురుగా కనిపిస్తుంది కదా! పాత దుస్తులు విడిచి క్రొత్త దుస్తులు ధరిస్తారు. ఆ దుస్తులు బావున్నాయా! మెరుస్తున్నాయి కదా! సుందరంగా ఉన్నాయి కదా! ఇప్పుడు అయితే ప్రతీ వ్యక్తిలో ఏదొక లోపం ఉంటుంది. కొందరి ముక్కు వంకరగా ఉంటుంది. కొందరి కళ్ళు వంకరగా, కొందరి పెదవులు ఇంకొకలా ఉంటాయి. కానీ నవయుగంలో ఎలా ఉంటారు? అందరూ నెంబర్‌వన్‌గా ఉంటారు. ప్రతీ కర్మేంద్రియం సరైన తీరులో ఉంటుంది. అటువంటి దుస్తులు ఎదురుగా కనిపిస్తున్నాయా? మేకుకి తగిలించి ఉన్నాయి. కేవలం మీరు ధరించవలసి ఉంది. చూస్తున్నారు కదా? మీ దుస్తులు మంచిగా ఉన్నాయా? ఇష్టమేనా?

బాప్‌దాదా ప్రతీ ఒక్కరినీ చూసినప్పుడు ఏమి చూస్తారు? ప్రతీ ఒక్కరి మస్తకంలో మెరిసే మణిని చూస్తారు. 1. ప్రతి ఒక్కరి మెరిసే మణిని అంటే శ్రేష్ఠ ఆత్మని చూస్తారు. 2. వెనువెంట ప్రతి ఒక్కరి భాగ్యం యొక్క శ్రేష్ఠరేఖ చూస్తారు. ప్రతీ ఒక్కరి భాగ్యం ఎంత గొప్పది! అందరి భాగ్యం శ్రేష్ఠమైనది కదా! లేక ఎవరిది అయినా మధ్యమంగా ఉందా? మధ్యమంగా ఉన్నవారు

Created by Universal Document Converter

లేరు కదా! అందరూ శ్రేష్టమైనవారేనా? అందరూ మొదటి నెంబరేనా? రెండు, మూడు నెంబర్లుగా ఇక ముందు వచ్చేవారు అవుతారా? మంచిది. బయట ప్రపంచం వాళ్ళు అంటారు – మీ నోట్లో గులాబీ అని. కానీ బాప్‌దాదా అంటున్నారు – మీ నోట్లో గులాబ్‌జామ్ అని. కేవలం గులాబీ ఉంటే ఏదో మంచిగా అనిపిస్తుంది కానీ గులాబ్‌జామ్ అయితే అందరికీ చాలా మంచిగా అనిపిస్తుంది కదా! గులాబ్‌జామ్ లేదా మిఠాయి తినడానికే బాప్‌దాదా ప్రతీ గురువారం భోగ్ పెట్టారు. భోగ్ చేసి మీరు తింటారు మరియు బాప్‌దాదా కూడా తినిపిస్తారు. ఇంటిలో ఒంటరిగా ఉంటే తయారు చేసుకోవచ్చు లేదా చేసుకోకపోవచ్చు. కానీ గురువారం అయితే మధురమైనది లభిస్తుంది కదా! ఎప్పుడైనా కానీ చూడండి సంతోషకరమైన ఉత్సవం జరిగితే అందరి నోటిని మధురం చేస్తారు. నోటిని తీపి చేయటం అంటే మధుర ముఖంతో ఉండటం. నోటిని అయితే అందరూ మధురంగా చేస్తారు కానీ మీరందరి నోరు మధురం మరియు ముఖం కూడా మధురం కదా లేక కొద్దికొద్దిగా కఠినంగా కూడా ఉంటారా? ఏదైనా ఒక రేఖ అయినా కఠినంగా ఉంటే ఈ సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటంతో పాటూ ఆ కఠినత్వానికి కూడా వీడ్కోలు ఇచ్చేయాలి. వీడ్కోలు ఇవ్వటం వస్తుందా లేక దగ్గర ఉంచుకోవటం మంచిగా అనిపిస్తుందా? లేక వీడ్కోలు ఇచ్చేసి మరలా పిలిచేస్తారా? మరలా అంటారు మాయ వదలటం లేదు, మేము వదిలేయాలనుకుంటున్నాము, మేము వదిలేశాం కానీ మాయ వచ్చింది అని అనరు కదా! వెళ్ళిన తర్వాత ఇటువంటి ఉత్తరాలు వ్రాస్తారా? వీడ్కోలు అంటే సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేయాలి. వీడ్కోలు అంటే మరలా రానివ్వకూడదు లేక ఒక్కొక్కసారి వచ్చినా పర్వాలేదా? అలా కాదు కదా? ఎందుకంటే కొందరికి పాత సంస్కారాలు చాలా మంచిగా అనిపిస్తాయి. ఈరోజు అంటారు రేపటి నుండి అలా అవ్వదు అని. మరలా ఎల్లుండి పరవశం అయిపోతారు. వీడ్కోలు ఇచ్చినట్లా? దానిని వీడ్కోలు అని అనరు కదా? అందువలన వీడ్కోలు ఇవ్వటం కూడా నేర్చుకోండి. పాత సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటం సాధారణ విషయం, కానీ మీరందరూ మాయకి అంశ వంశ సహితంగా వీడ్కోలు ఇవ్వాలి. అంశమాత్రంగా కూడా ఉండకూడదు. కొంతమంది పిల్లలు అంటున్నారు 75% పరివర్తన వచ్చింది ఇంకా వస్తుంది. కానీ మాయ అంశం నుండి వంశాన్ని చాలా త్వరగా ఉత్పన్నం చేస్తుంది. 25% అయినా కానీ ఉంటే 25% నుండి 50% నికి చాలా త్వరగా చేరిపోతుంది. అందువలన అంశసహితంగా సమాప్తం చేయాలి. క్రొత్త సంవత్సరం ఏమి చేయాలో ఆలోచిస్తున్నారు. కదా? అందువలన బాప్‌దాదా విన్పిస్తున్నారు – పాత సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటంతో పాటూ మాయ యొక్క అంశానికి కూడా వీడ్కోలు ఇవ్వాలి. వీడ్కోలు తర్వాత ఇంకా ఏమి చేస్తారు? శుభాకాంక్షలు ఇస్తారు కదా! రేపు అందరూ పరస్పరం కలుసుకున్నప్పుడు ఏం చేస్తారు? క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు, స్వాగతం చెప్తారు కదా! అందువలన వీడ్కోలు ఇవ్వండి మరియు స్వయానికి మరియు ఇతరులకి కూడా సదా ఫరిస్తా స్వరూపం యొక్క శుభాకాంక్షలు ఇవ్వండి. మీరందరూ ఫరిస్తాలే. పై నుండి క్రిందకి వచ్చారు. మీ పని మీరు చేశారు మరలా ఎగిరిపోయారు. ఫరిస్తా ఏమి చేస్తుంది? ఇదే చేస్తుంది కదా! ఎగిరే కళకు గుర్తుగా రెక్కలు చూపించారు. అంతే కానీ కృత్రిమమైన రెక్కలు కాదు. కానీ ఫరిస్తాలకు చూపించే రెక్కల యొక్క అర్ధం – ఫరిస్తా అంటే ఎగిరే కళ. అందువలన ఫరిస్తా స్వరూపం యొక్క శుభాకాంక్షలు స్వయానికి మరియు ఇతరులకి కూడా ఇవ్వండి సదా ఫరిస్తా స్వరూపం యొక్క స్మృతిలో ఉండండి మరియు ఇతరులని కూడా అ

Created by Universal Document Converter

స్వరూపంతోనే చూడండి. ఫలానా, ఫలానా వారు అని కాదు. ఫరిస్తాలు, ఈ ఫరిస్తా సందేశం ఇవ్వటానికి నిమిత్తం అర్థమైందా? ఏమి శుభాకాంక్షలు ఇస్తారు? ఫరిస్తా స్వరూపం యొక్క శుభాకాంక్షలను అందరికీ ఇవ్వండి. ఎవరు ఎలా ఉన్నా కానీ దృష్టితో సృష్టి మార్చగలరు. దృష్టితో సృష్టి మారగలిగినప్పుడు బ్రాహ్మణులు మారలేరా? మీ దృష్టి, స్మృతి ప్రతి ఆత్మను మార్చగలదు. మారగలరు కదా! లేక మారలేరా?

బాప్‌దాదాకి అప్పుడప్పుడు పిల్లలను చూసి నవ్వు వస్తుంది, మీ గురించి మీకు కూడా నవ్వు వస్తుందా? మేము విశ్వకళ్యాణకారులం, విశ్వపరివర్తకులం అని అంటున్నారు. అందరూ విశ్వపరివర్తకులేనా లేక కొందరేనా? మేము విశ్వకళ్యాణకారులం, విశ్వ పరివర్తకులం అని భావించేవారు చేతులు ఎత్తండి. ఆలోచించుకుని ఎత్తండి, మామూలుగా ఎత్తకండి. మీరందరూ విశ్వపరివర్తకులేనా? పక్కాగా ఉంచుకోవాలి చేయి ఎత్తేశారు. టి.వీలో మీ చేతులన్నీ కనబడుతున్నాయి. అందరి చేతులూ టి.వీలో వచ్చేశాయి. మీ అందరి స్మృతి చిహ్నం ఉండిపోయింది. అటువంటి విశ్వపరివర్తకులు వచ్చి ఇది నా ద్వారా మారటం లేదు అని అంటే ఆ సమయంలో ఎవరు మీరు? ఒక్కొక్కసారి ఆత్మిక సంభాషణలో స్వయం గురించి అంటున్నారు - ఇది చేయకూడదు అని అనుకుంటున్నాము కానీ చేసేస్తున్నాం.... అని. అయితే విశ్వ పరివర్తకులు అయిన వారు స్వయం గురించి నేను అనుకుంటున్నాను కానీ చేయలేకపోతున్నాను అని అంటుంటే వారి బిరుదు ఏమిటి? అటువంటి వారిని విశ్వపరివర్తకులు అని అనాలి లేక బలహీనులు అని అనాలా? ఏం చేయము, ఎలా చేయము. ఎప్పుడు అవుతుందో తెలియదు, ఇలా పాట పాడుతున్నారు. ఈ పాటను బాప్‌దాదా వింటున్నారు. విశ్వ పరివర్తకులు, విశ్వకళ్యాణకారులు అయితే ఏ ఆత్మనైనా మార్చలేరా? స్వయాన్ని మార్చుకోలేరా? ఒకవేళ స్వపరివర్తకులుగానే కాకపోతే విశ్వపరివర్తకులుగా ఎలా అవుతారు?

అందువలన బాప్‌దాదా అంటున్నారు - ఈ సంవత్సరం విశేషంగా స్వయంతో దృఢ ప్రతిజ్ఞ చేయండి. ఏ ప్రతిజ్ఞ చేస్తారు? ఏదైనా నవీనత తీసుకువస్తారా? లేక క్రొత్త సంవత్సరాన్ని చూసి సంతోషిస్తూ ఉంటారా? నవీనత తీసుకురావాలి కదా! ప్రతిజ్ఞ అంటే ఏ ప్రతిజ్ఞ అయితే చేస్తారో దానిని శరీరం వదిలేసినా కానీ ప్రతిజ్ఞ వదలకూడదు. దానిని ప్రతిజ్ఞ అంటారు. ప్రతిజ్ఞ చేయటానికి అంత ధైర్యం ఉందా? చెప్పండి? చేస్తారా? భయపడరు కదా? అయితే ఇదే ప్రతిజ్ఞ స్వయంతో చేయండి - ఎప్పుడు కూడా ఎవరి బలహీనత లేదా లోపం చూడను, వినను, మాట్లాడను అని. చేయగలరా? వినను, మాట్లాడను, చూడను అప్పుడు ఈ సంవత్సరం ఏవిధంగా అవుతుంది? శుభభావన గుణస్వరూప సంవత్సరంగా అయిపోతుంది. ప్రతీ సంవత్సరానికి ఒక్కొక్క పేరు పెడతారు కదా! ఎప్పుడైతే ఈ ప్రతిజ్ఞ అందరూ చేస్తారో అప్పుడు ఈ సంవత్సరం శుభభావన గుణస్వరూప సంవత్సరం అవుతుంది. అంగీకారమేనా? అక్కడికి వెళ్ళిపోయిన తర్వాత మరలా మారిపోకూడదు. తర్వాత అంటారు - మధువనంలో వాయుమండలం బావుంటుంది కదా! కానీ ఇక్కడ వాయుమండలం యొక్క సాంగత్యం ఉంటుంది కదా అని. పరివర్తకులు ఎవరి సాంగత్యంలోకి రారు, ఎవరి ప్రభావంలోకి రారు. ఒకవేళ పరివర్తకులే ప్రభావంలోకి వచ్చేస్తే పరివర్తన ఏం చేస్తారు? అందువలన ఈ సంవత్సరాన్ని గుణమూర్తి మరియు శుభభావన సంవత్సరంగా జరుపుకోండి. ఎవరి అశుభ విషయాన్ని అయినా కానీ మీకు మీరు శుభం చేసుకుని తీసుకోండి.

Created by Universal Document Converter

అశుభాన్ని చూస్తూ కూడా మీరు శుభదృష్టితో చూడండి. ప్రకృతిని మార్చగలుగుతున్నప్పుడు మనుష్యాత్మలను మార్చలేరా? దానిలో కూడా బ్రాహ్మణాత్మలను మార్చలేరా? అప్పుడు ఏమవుతుంది? అందరి పట్ల శుభభావన ఉంటే కారణం అనే మాట సమాప్తి అయిపోయి నివారణ అనే మాటే కనిపిస్తుంది. దీని కారణంగా ఇది అయ్యింది, దీని కారణంగా అది అయ్యింది..... అని అనకూడదు. కారణాన్ని నివారణలోకి పరివర్తన చేయండి. ధైర్యం ఉందా? మంచిది. బాప్‌దాదా పిల్లల టీ.వి చూసినప్పుడు చాలా మజా వస్తుంది. బాబా కలియుగీ టి.వి. చూడరు, బ్రాహ్మణుల టీ.వి. చూస్తారు. అలాగని మీరు కూడా టీ.వి. పెట్టుకుని కూర్చోకండి. పిల్లల ఆటలు చూస్తే చాలా మజా వస్తుంది కదా! మిక్కీమౌస్ ఆట ఆడతారు కదా! కొంచెం సమయం కుక్కగా, పులిగా అయిపోతుంది. అలాగే మీరు కూడా క్రోధం వచ్చిన సమయంలో ఎవరు? ఎవరితోనైనా చర్చిస్తున్నప్పుడు, వారిపై యుద్ధం చేయటానికి వెళ్తారు కదా, ఋజువు చేస్తూ ఉంటారు ఆ సమయంలో ఎవరు? మిక్కీమౌస్‌గా అవుతారు కదా! ఈ సంవత్సరం మిక్కీమౌస్‌గా కాకూడదు. ఎలా అవ్వాలి? ఫరిస్తా అవ్వాలి. మిక్కీమౌస్ ఆట చాలా ఆడారు. ఈ సంవత్సరం ఇలా శక్తిశాలిగా జరుపుకోవాలి. ఎందుకంటే సమయం సమీపంగా రావల్సిందే మరియు తీసుకురావల్సిందే. డ్రామానుసారం రావల్సిందే కానీ తీసుకువచ్చేవారు ఎవరు? మీరే కదా!

రెండవ విశేషత–ఈ సంవత్సరం ఏమి చేస్తారు? క్రొత్త సంవత్సరంలో 1. శుభాకాంక్షలు ఇస్తారు మరియు ఇంకా ఏం చేస్తారు? (కానుక ఇస్తారు) కానుక అందరికీ ఇస్తారా లేక కొంతమందికే ఇస్తారా? ఈ క్రొత్త సంవత్సరంలో సదా ప్రతీ ఒక్కరికీ ఎవరు సంబంధ సంపర్కాలలోకి వచ్చినా వారు బ్రాహ్మణ పరివారం అయినా లేక ఇతరాత్మలు అయినా కానీ ఎవరు. ఎప్పుడు వచ్చినా కానీ మధురవాక్కు అనే బహుమతి ఇవ్వండి. స్నేహంతో కూడిన మాట యొక్క బహుమతి ఇవ్వండి మరియు సదా ఏదొక గుణం లేదా శక్తి యొక్క బహుమతి ఇవ్వండి, ఈ బహుమతిని సెకనులో ఇవ్వగలరు. సమయం దొరకలేదు అని అనలేరు కదా! ఇచ్చేవారికి సమయం లేదు, తీసుకునేవారికి సమయం లేదు అనడానికి లేదు. మీ యొక్క శ్రేష్ఠభావన యొక్క వృత్తి. శ్రేష్ఠకామన యొక్క వృత్తి, ఉంటే ఒక్క సెకను యొక్క సంకల్పంతో, దృష్టితో, మీ హృదయపూర్వక చిరునవ్వుతో సెకనులో కూడా ఎవరికి అయినా కానీ ఎంతో కొంత ఇవ్వగలరు. ఎవరు వచ్చినా వారికి బహుమతి ఇవ్వాలి. ఖాళీ చేతులతో వెళ్ళిపోకూడదు. అన్ని బహుమతులు మీ దగ్గర ఉన్నాయా? రెండు రోజులు ఇచ్చేసరికి అయిపోతాయా? స్టాకు ఉందా? అందరికీ స్టాకు నిండుగా ఉందా? కొంతమంది స్టాకు కొంచెం తక్కువగా ఉందా? తక్కువ అవ్వలేదు కదా! ఎవరి దగ్గర తక్కువ ఉన్నాయో వారు చేతులెత్తండి. నింపేస్తారు కదా! వెనుక వాళ్ళు చేతులెత్తారు. వారు ఎక్కడి వారు? ఏ జోన్ వారు? భారతదేశీయులా లేక విదేశీయులా? అర్థం అవ్వటం లేదా? భాష కూడా అర్థం కాదు. అయినా పర్వాలేదు. భావన అయితే ఉంది కదా! భాష లేదు కానీ భావన ఉంది. ఎవరి దగ్గర లోటు ఉందో వారు చిటీ వ్రాసి జానకిదాదీకి ఇవ్వండి. ఆమె సమాప్తి చేస్తారు. లోటు ఉండకూడదు కదా! దాత యొక్క పిల్లలు లోటుగా ఉంటే బావుండదు కదా! అందువలన నిండుగా అయ్యి వెళ్ళాలి, లోటుగా వెళ్ళకండి. సంవత్సరంతో పాటూ లోపాలకు కూడా వీడ్కోలు ఇచ్చివెళ్ళాలి. ఏం చేయాలి? కేవలం రేపు ఒక్కరోజే బహుమతి ఇవ్వటం కాదు. సంవత్సరం అంతా అందరికీ బహుమతులు పంచి పెట్టుకుంటూ వెళ్ళండి. బహుమతి లేకుండా ఎవరూ వెళ్ళకూడదు. అప్పుడు ఎంత బాగా

Created by Universal Document Converter

అనిపిస్తుంది? ఎవరైనా వచ్చినప్పుడు ప్రేమతో చిన్న బహుమతి ఇస్తే ఎంత సంతోషపడతారు. వస్తువుని చూడరు. కానీ బహుమతి ఇవ్వటం అంటే స్నేహ స్వరూపాన్ని చూస్తారు. బహుమతి ఇవ్వటంతో ఎవరూ ధనవంతులుగా కాలేరు. స్నేహంతో ధనవంతులుగా అవుతారు. స్నేహం ఇవ్వాలి మరియు స్నేహం తీసుకోవాలి. ఒకవేళ ఎవరైనా మీకు స్నేహం ఇవ్వకపోయినా వారి నుండి మీరు తీసుకోండి. తీసుకోవటం వస్తుంది కదా? లేక ఎలా తీసుకోవాలి అని సిగ్గు పడతారా? ఇది తీసుకోవటం ఏమీ పర్వాలేదు. వారు మీ పై క్రోధం చూపిస్తే మీరు స్నేహరూపంలో తీసుకోవాలి. పరివర్తకులు కదా! మీరు చేతులెత్తారు గుర్తు ఉంది కదా! విశ్వ పరివర్తకులు కదా! విశ్వపరివర్తకులు అయిన వారు నెగిటివ్‌ని (వ్యతిరేకం), పాజిటివ్‌గా (సరిగా) మార్చుకోలేరా? మార్చలేరా? అందువలన ఈ సంవత్సరం సదా స్నేహం ఇవ్వాలి మరియు స్నేహం తీసుకోవాలి. ఎవరూ ఇవ్వలేదు ఏం చెయ్యను అని అనకూడదు. వారు ఇచ్చినా, ఇవ్వకపోయినా మీరు తీస్కోండి. ఏదోకటి ఇస్తారు కదా, నెగిటివ్ అయినా, పాజిటివ్ అయినా కానీ ఏదొకటి ఇస్తారు కదా! నెగిటివ్‌ని (అశుభం) పాజిటివ్‌లోకి (శుభం) విశ్వ పరివర్తకులు అయిన మీరు పరివర్తన చేసుకోవాలి. ఈ సంవత్సరం ఏం చేయాలో అర్ధమైందా? మంచిగా అర్ధం చేసుకున్నారు కదా? కొంచెమే అర్ధమైంది, పూర్తిగా అర్ధంకాలేదు అని అంటారా? అందరూ అయ్యింది అని చేతులెత్తుతున్నారు. డబల్ విదేశీయులు ఏంచేస్తారు? బహుమతి ఇస్తారా? మంచిది. దాతగా అయిపోయారు. దాత స్థితికి శుభాకాంక్షలు. బాప్‌దాదా రోజూ పిల్లల యొక్క ఒక విషయం చూస్తారు. ఈ సంవత్సరం ఫలితం చెప్పాలి కదా! ఆ ఒక్క విషయం ఏం చూస్తారు? అదేమిటంటే నేను మరియు నాది, ఇవే అలజడి చేస్తాయి. ఒక్కొక్కసారి నాది అనేది, ఒక్కొక్కసారి నేను అనేది వచ్చేస్తుంది. మధ్యమధ్యలో అలజడి చేస్తున్నాయి. నేను అనే భావం వచ్చేస్తుంది. రావటం లేదా? ఒక్కొక్కసారి వచ్చేస్తుంది కదా! నేను అనేది వస్తుంది మరియు నాది అనేది వస్తుంది. సంవత్సరం మారుతుంది కదా అందువలన ఈ నేను, నాది అనేది కూడా పరివర్తన చేయండి.

నేను అనే మాట మాట్లాడండి కానీ వాస్తవానికి "నేను" అని దేనిని అంటారు? శరీరాన్నా లేక ఆత్మనా? నేను ఆత్మను అనా? ఆత్మే కదా. ఎప్పుడైనా కానీ నేను అనే మాట వాడినప్పుడు నేను అనే మాట యొక్క వాస్తవిక స్వరూపాన్ని లేదా అర్ధాన్ని ఎందుకు స్మృతిలో ఉంచుకోరు? రోజంతటిలో ఎన్నిసార్లు నేను అనే పదాన్ని వాడతారు? వాడవలిసి వస్తుంది కదా! నాది అనేది కూడా చాలాసార్లు వాడతారు, నేను అనేది కూడా చాలా సార్లు వాడతారు. ఎన్నిసార్లు నేను అనే పదం వాడతారో అన్నిసార్లు వాస్తవిక అర్ధంలో నేను అనేది స్మృతిలోకి తెచ్చుకుంటే ఆ నేను అనేది మోసగిస్తుందా లేదా ఎగిరింపజేస్తుందా? ఎగిరింపజేస్తుంది కదా? ఎప్పుడైనా కానీ నేను అనేది వాడినప్పుడు, నేను ఆత్మను అని ఆలోచించండి. నేను మరియు నాది అనకుండా ఉండలేరు, మాట్లాడవలసి ఉంటుంది మరియు మాట్లాడటం కూడా అలవాటు. పక్కా సంస్కారంగా అయిపోయింది నేను అనే మాట వాడినప్పుడు నేనెవరు? అని ఆలోచించండి. నేను శరీరాన్ని కానే కాదు కదా! నేను శరీరాన్ని అనుకున్నప్పుడే దేహాభిమానం వస్తుంది. శరీరం నాది అంటారు కదా! లేక నేను శరీరం అంటారా! పొరపాటుగా ఒక్కొక్కసారి నేను శరీరం అంటారా? నేను శరీరాన్ని అని పొరపాటున కూడా అనరు కదా? నేను అనే మాట స్మృతి మరియు సమర్ధతను ఇచ్చే మాట కానీ పడవేసేది కాదు. కనుక పరివర్తన చేసుకోండి. పక్కా విశ్వపరివర్తకులు కదా! పచ్చిగా లేరు కదా! నేను అనే

Created by Universal Document Converter

మాట యొక్క అర్ధాన్ని పరివర్తన చేయండి. నేను అనే మాట మాట్లాడినప్పుడు ఆ స్వరూపంలో స్థితులవ్వండి మరియు నాది అనే మాట వాడినప్పుడు అందరికంటే ముందు నావారు ఎవరు? (బాబా) బాబాయేనా లేక ఇంకా ఉన్నారా? ఎవరూ లేరా? రోజంతటిలో నాది, నాది అని చాలా తయారు చేసుకుంటున్నారు. నా స్వభావం, నా సంస్కారం, నా వస్తువులు, నా పరివారం, నా సెంటర్, నా జిజ్ఞాసువులు, నా సేవ, నా సేవ వీరెందుకు చేసారు అని అంటారు కదా! ఆట ఆడతారు కదా! కొంచెం కొంచెం అంటున్నారు కదా! అంటున్నారు. కదా! నాది అనే మాట మాట్లాడినప్పుడు నాది అనే దానికి ముందు నా వారు ఎవరు? అని జ్ఞాపకం చేసుకోండి. మొదట బాబా నా వారు అనేది జ్ఞాపకం చేసుకోండి. ఆ తరువాత మిగిలిన నాది అనే వాటిని జ్ఞాపకం చేసుకోండి. ఎక్కడ బాబా ఉంటారో అక్కడ దేహాభిమానం వస్తుందా? పడిపోయే స్థితి వస్తుందా. నేను మరియు నాది ఈ రెండు మాటలను ఆ వృత్తితో, ఆ దృష్టితో, ఆ అర్ధంతో తీస్కోండి మరియు మాట్లాడండి. నాది అనే మాట నోటి నుండి రాగానే మొదట నా బాబా అనేది జ్ఞాపకం రావాలి. అప్పుడు నిరంతర యోగిగా అయిపోతారు కదా! ఎందుకంటే ప్రతీ గంటకి నాది మరియు నేను అనే మాటలు వాడతారు. వ్యవహారంలో కూడా వాడవలసి ఉంటుంది. ఎన్నిసార్లు అయినా దీనిని రిపీట్ చేసినా. నోటితో అనినా లేదా మనసుతో ఆలోచించినా కానీ నేను మరియు నాది అనే వాటిని ఏం చేస్తారు? అర్ధాన్ని పరివర్తన చేస్తారు కదా? లేక నాది, నాది అని హద్దులో ఆలోచిస్తారా? బేహద్‌లోకి వెళ్ళాలి కదా! బేహద్ సృష్టి యొక్క పరివర్తక ఆత్మలు మరలా హద్దులోకి ఎందుకు వెళ్తున్నారు? కేవలం భారతదేశ పరివర్తకులు కాదు కదా? డబల్ విదేశీయులు, కేవలం విదేశీ పరివర్తకులు కాదు కదా! విశ్వం అంటే బేహద్. విశ్వపరివర్తకులం అనేది పక్కాగా జ్ఞాపకం ఉంది కదా! అయితే స్వతహాగానే నిరంతరయోగిగా అయిపోతారు. శ్రమ చేయవల్సిన అవసరంలేదు. ఎందుకంటే భావం మరియు భావన మారిపోతుంది. నేను ఆత్మను అని ఆలోచిస్తే ప్రతీ కర్మలో, మాటలో భావం మారిపోతుంది మరియు భావన కూడా మారిపోతుంది. భావం మరియు భావనయే మోసం కూడా చేస్తాయి మరియు సుఖాన్ని కూడా ఇస్తాయి. అయితే ఈ పరివర్తన చేస్తారా? ఏం చేయము, ఎలా చేయము అని ఉత్తరాలు రాయకూడదు. అందరి నుండి ఏ ఉత్తరాలు వస్తాయి? ఓ.కె. ఓ.కె, అని ఉత్తరాలు వస్తాయి కదా! ఇది అయ్యింది, అది అయ్యింది, ఇలా అయ్యింది అని రావు కదా! బాప్‌దాదా దగ్గర అందరి ఉత్తరాల ఫైల్ ఉంది, ఏమేమి ఉత్తరాలు వ్రాశారు అని ఒక్కొక్కసారి చూస్తారు. మనసులో ఏదైతే ఆలోచిస్తారో ఆ ఆలోచనల యొక్క అందరి కేసెట్‌లు కూడా ఉన్నాయి.

క్రొత్త సంవత్సరం అంటే క్రొత్తదనం తీసుకురావాలి. నవీనత అందరికీ ఇష్టం అనిపిస్తుంది కదా! పాత వస్తువులు షోగా ఉంచటానికి ఇష్టపడతారు కానీ ఉపయోగించడానికి కాదు. ఉపయోగించ డానికి క్రొత్తది కావాలి అని అనుకుంటారు. అలాగే ప్రతీ విషయంలో నవీనత ఉండాలి. సంకల్పం కూడా క్రొత్తగా మరియు రమణీయతతో పురుషార్ధం చేయండి. ఒక్కొక్కసారి కొంతమంది పిల్లలు ఎంత హఠంగా పురుషార్ధం చేస్తున్నారంటే అది చూసి బాప్‌దాదాకి దయవస్తుంది, చాలా యుద్ధం చేస్తున్నారు. అవసరంలేదు కానీ చేస్తున్నారు ఎందుకు? వారి బలహీనత కారణంగా, కనుక శ్రమతో పురుషార్ధం చేయకండి. మజాగా చేయండి. పురుషార్ధం కూడా మజా మజాగా చేయండి. మజా ఉంది కదా! ఏమి చేయాలి? ఏదొకటి స్మృతి అయితే ఉంటుంది. ఏదొక క్రొత్త విషయం

Created by Universal Document Converter

ఉండనే ఉంటుంది. స్మృతి లేకుండా ఒక సెకను అయినా కానీ ఉంటారా? ఏదొకటి జ్ఞాపకం ఉంటూనే ఉంటుంది. ఏదైనా విషయం కానీ, వ్యక్తి కానీ, వస్తువు కానీ ఏదొకటి జ్ఞాపకం ఉంటుంది కదా. ఏ జ్ఞాపకం లేకుండా ఉంటారా? స్మృతి అయితే చెయ్యాల్సిందే కానీ వేటిని? అర్థంతో కూడిన విషయాన్ని జ్ఞాపకం చెయ్యండి. జ్ఞాపకం చెయ్యడం ఎవరికి రాదు. జ్ఞాపకం చెయ్యటం రానివారు ఎవరైనా ఉన్నారా? అందరికీ వస్తుందా? చిన్న కుమారీలకు కూడా జ్ఞాపకం చేయడం వస్తుందా? ఘడియ ఘడియకి క్రిందకి రాకండి. చిన్న పిల్లలని కూర్చీపై కూర్చోపెడితే ఏమి అవుతుంది? క్రిందకి వచ్చేస్తారు. తుంటరిగా క్రిందకి దిగిపోయి వచ్చేస్తారు. అలాగే మనసు కూడా తుంటరిగా ఉంటుంది. ఎంతగా సీట్‌పై కూర్చోబెట్టినా క్రిందకి వచ్చేస్తుంది. మీ టైటిల్ నషా యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉన్నారా? సెట్ అవటం వస్తుంది కదా! మంచిగా వస్తుందా? విమానంలో కూడా ఎవరూ క్రిందకు పడకుండా బెల్ట్ కట్టేస్తారు. అలాగే మీ దగ్గర కూడా ఉంది కదా! దృఢ సంకల్పం అనే బెల్ట్ అందరి దగ్గర ఉంది కదా! కొంచెం అయినా అలజడి వస్తే బెల్ట్ కట్టుకోండి.

ఈ సంవత్సరం యొక్క నవీనత ఏమిటంటే ఎవరి నుండి నెగిటివ్ సమాచారం రాదు. సరేనా? అవునా, కాదా! ఇప్పటి మీ మాట టేప్‌లో నిండుతుంది. కేవలం బాబా ఒక్కరే కాదు, మీరందరు కూడా కావాలనుకుంటున్నారు – ఇప్పుడిప్పుడే ఫరిస్తాగా అయిపోవాలి అని. అనుకుంటున్నారు కదా! (అందరూ అవును అన్నారు) అవును అని అందరూ మంచిగా అంటారు. అది విని బాబా కూడా సంతోషపడిపోతారు. కానీ వ్యర్థపేపర్‌బాక్స్‌లో వేసేటువంటి ఉత్తరాలు కూడా వస్తున్నాయి. మనస్సుకి చదవాలని కూడా అనిపించని ఉత్తరాలు వస్తున్నాయి, పోస్ట్ కవరు చూస్తేనే అటువంటి సమాచారం అని తెలిసిపోతుంది. మంచి ఉత్తరాలు కూడా వస్తున్నాయి, ప్రేమతో కూడినవి కూడా వస్తున్నాయి, ఉత్సాహ ఉల్లాసాలతో నిండినవి కూడా వస్తున్నాయి, సంతోషమైనవి కూడా వస్తున్నాయి కానీ వ్యర్థమైనవి కూడా వస్తున్నాయి. వీటి ద్వారా ధనం వ్యర్థం మరియు స్వయం యొక్క మరియు ఇతరుల యొక్క సమయం కూడా వ్యర్థం అవుతుంది. మీ సేవాకేంద్రాలలో కూడా ఈవిధమైన ఉత్తరాలు వ్రాసేవారు ఉంటే వారిని పరివర్తన చేయండి. అప్పుడు ఈ సంవత్సరం ఏ సంవత్సరంగా అవుతుంది? ఆనందం యొక్క సంవత్సరం అవుతుంది. ఫరిస్తా స్వరూపంగా, ఫరిస్తా ప్రపంచంలో ఉండేవారిగా కనిపించాలి. ఎక్కడ చూసినా అక్కడ ఫరిస్తాలే ఫరిస్తాలు కనిపించాలి. కొన్ని ఫరిస్తాలు ఎగురుతూ. కొన్ని ఫరిస్తాలు సందేశాన్ని ఇస్తూ, కొన్ని ఫరిస్తాలు క్రిందికి భూమిపైకి వచ్చి కర్మేంద్రియాల ద్వారా కర్మ చేస్తున్నారు – అని కనిపించాలి. సృష్టి మారిపోవాలి. ఎక్కడ చూసినా ఫరిస్తాల ప్రపంచం కనిపించాలి. దృష్టి పరివర్తన అవ్వాలి, వృత్తి పరివర్తన అవ్వాలి. మంచిది.

సేవ ఏమి చేస్తారు? ఈ సంవత్సరంలో ఏదైనా విశేషసేవ చేస్తారా? ఏమి చేస్తారు? మేళా చేస్తారా, ప్రదర్శనీలు పెడతారా, కాన్ఫరెన్స్ చేస్తారా? ఇవైతే చేస్తూనే ఉన్నారు. కానీ ఏమి నవీనత తీసుకువస్తారు? బాప్‌దాదా యొక్క ఒక సంకల్పాన్ని ఇప్పుడు పిల్లలు పూర్తి చేయలేదు. బాప్‌దాదా మాటిమాటికి సైగ చేస్తున్నారు – వర్తమాన సమయంలో క్వాంటిటీ (సంఖ్య)ను అయితే పెంచుతున్నారు కానీ క్వాలిటీ అంటే వారసులు కావాలి. ఇంతమందిని పెంచాము అని లిస్ట్‌లోకి వస్తున్నారు, బహుమతి కూడా తీసుకున్నారు కదా! బాప్‌దాదా విన్నారు – [illegible]

Created by Universal Document Converter

తీసుకున్నారు. ఇది మంచి విషయమే. ఎందుకంటే రాజధానిలో అన్ని రకాలైన వారు కావాలి. కానీ ఇప్పుడు చాలా సమయం నుండి వారసుల క్వాలిటీ కలిగిన వారు చాలా తక్కువ మంది వస్తున్నారు. సంపర్కంలోకి వచ్చేవారు పెరుగుతున్నారు, సంఖ్య కూడా పెరుగుతుంది ఇది కూడా డ్రామానుసారం జరగవలసిందే మరియు ఇది అవసరమే కానీ ఇది మిస్ అవుతుంది. ఇప్పుడు వారసుల క్వాలిటీ ప్రత్యక్షం చేయండి. క్వాంటిటి అంటే సంఖ్యను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు కానీ వెనువెంట దీనిపై కూడా ధ్యాస పెట్టుకోండి. ఇంకొక విషయం ఏమిటంటే ఇప్పుడు జ్ఞానసరోవరం కూడా తయారవ్వాలి మరియు దీనిని విశేషంగా తయారుచేసిందే సంపర్కంలోకి వచ్చినవారిని వారసులుగా తయారుచేయడానికి. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - జ్ఞానసరోవరం సేవావృద్ధికి ఖజానా అని. ఎప్పుడైతే సేవాస్థానం తయారవుతుంది మరియు తయారవ్వవలసిందే, తయారయ్యే ఉంది కనుక సేవ కూడా చేస్తారా? లేదా కేవలం చూసి చాలా బాగా తయారయ్యింది, చాలా బాగా తయారయ్యింది అని సంతోషపడతారా? ఒక విశాలమైన ప్రోగ్రామ్ తయారుచేయండి - ఎలా అయితే ఏదైనా విశేషస్థానం తయారు చేసేటప్పుడు విశేషస్థానం యొక్క సెరమనీలో వేరు,వేరు దేశాల వారి నీటిని లేదా మట్టిని ఒకచోట వేస్తారు. మీరు నీరు లేదా మట్టి వేయటంలేదు కానీ విశ్వంలో ఒక దేశం కూడా మిగిలిపోకూడదు. అన్ని వైపుల నుండి రావాలి. దేశ,విదేశాలలో ఏవైతే రకరకాల దేశాలు ఉన్నాయో వాటి నుండి ఒక్కొక్కరు తప్పకుండా రావాలి. దీనినే ఇంటర్‌నేషనల్ అంటారు కదా! లేదా లండన్ నుండి ఇద్దరు, నలుగురు, అమెరికా నుండి ఇద్దరు, నలుగురు వస్తే ఇంటర్‌నేషనల్ అంటారా? కనుక ఇంటర్‌నేషనల్ ప్రోగ్రామ్ తయారుచేయండి. ఇప్పుడు డబల్ స్థానం అయ్యింది కదా! లేకపోతే కనుక స్థానం కావాలి, అది కావాలి, సౌకర్యాలు కావాలి అంటారా?

ఇప్పుడు జ్ఞానసరోవరం యొక్క స్థానం కూడా లభించింది. అందువలన ఈ సంవత్సరంలో దేశ,విదేశాల వారు ఇద్దరు కలిసి, ఇద్దరి సలహా ద్వారా, ఇద్దరి ప్లాన్ ద్వారా, ఇద్దరు అలాగే అనేవిధంగా, ఇద్దరి సమానత ద్వారా ప్రోగ్రామ్ తయారుచేయండి దీని ద్వారా దేశం వారు కూడా మాకు యోగ్యంగా ఉంది అనాలి, విదేశం వారు కూడా మాకు యోగ్యంగా ఉంది అనాలి. విదేశం యొక్క విధి మరియు దేశం యొక్క విధి - రెండు విధులను కలిపి ఒకరికొకరు ముందు పెట్టుకుని, దేశం విదేశాన్ని ముందు పెట్టాలి, విదేశం దేశాన్ని ముందు పెట్టాలి మరియు ఏ ఒక దేశం కూడా వంచితం కాకూడదు అటువంటి ఒక మంచి ప్రోగ్రామ్ తయారుచేయండి. విదేశం వారు చెప్పండి, జరుగుతుందా? జరగవలసిందే కదా! దేశం వారు చెప్పండి, చేయాలా? మంచిది, వీరికి అయితే (దాదీకి) సంకల్పం ఉంది. దాదీకి సంకల్పాలు చాలా వస్తాయి. సేవ యొక్క మంచి సంకల్పాలు నిద్రపోనివ్వవు. శుద్ధసంకల్పాల ద్వారా నిద్ర తక్కువ అయిన దాని యొక్క ప్రభావం కూడా పడదు. మామూలుగా అయితే నిద్ర తక్కువ అయితే బలహీనత వస్తుంది. అందరి మట్టిని తీసుకురావలసిన అవసరం లేదు కానీ అందరి సంకల్పాల యొక్క మట్టి ప్రోగు చేయాలి. ప్రపంచంవారైతే మట్టే మట్టి చేస్తారు కదా, మట్టి,మట్టిలో కలిసిపోతుంది. మరియు ఈ అందరి సంకల్పాలు అన్ని వైపుల విశ్వంలో ధ్వని వ్యాపింపచేస్తాయి. ఏ దేశమైనా ఎందుకు వంచితంగా ఉండిపోవాలి! మరియు ఏ దేశం నుండి అయినా ఒకరు వచ్చినా కానీ పేపర్‌లో వేస్తారు కదా. అప్పుడు విశ్వంలో నలువైపుల సేవ కూడా జరుగుతుంది. కానీ బాప్‌దాదా ఈ సంవత్సరం

Created by Universal Document Converter

దేశ-విదేశాల యొక్క విధి కలిసిన ప్రోగ్రామ్ కోరుకుంటున్నారు. విదేశం వారు కూడా వెనుకకి వెళ్ళిపోకూడదు, దేశం వారు కూడా వెనుకకి వెళ్ళిపోకూడదు. ఆలోచనలు కూడా కలుపుకోవాలి కదా! ఒకరికొకరు ముందు మీరు అనుకోండి అప్పుడు బాగా జరుగుతుంది కదా!

జ్ఞానసరోవరం యొక్క ప్రోగ్రామ్ ఎలా తయారుచేయాలంటే విశ్వంలో ఈవిధమైన సేవాసమాచారం ఏ స్థానం నుండి రానివిధంగా ఉండాలి. యు.ఎన్.లేదా దాని కంటే పెద్దస్థానం అయినా కానీ దాని కంటే పెద్ద స్థానంగా అవ్వాలి. దీనిలో అందరి తనువును కూడా ఉపయోగించారు, మనస్సుని కూడా ఉపయోగించారు మరియు చిన్నపిల్లల నుండి ముసలివారి వరకు అందరి ధనాన్ని కూడా ఉపయోగించారు. అంటే అందరూ సహయోగం అనే వ్రేలునిచ్చారు అదేవిధంగా సేవలో కూడా అందరి సహయోగం యొక్క వ్రేలు ఉండాలి. ప్లాన్ ఇస్తూ వెళ్ళండి కానీ ప్లాన్ తయారుచేసే సమయంలో, ప్లాన్ ఇచ్చే సమయంలో యజమాని అయ్యి ఇవ్వండి మరియు ఎక్కువమంది దేనినైతే ఫైనల్ చేస్తారో అప్పుడు పిల్లవానిగా అయిపోవాలి. పిల్లవాడు ఏం చేస్తాడు? అలాగే అంటాడు మరియు యజమాని ఏం అంటారు? ఇలా చేయండి. పిల్లవానిగా మరియు యజమానిగా అవ్వండి. ప్లాన్ ఇవ్వటం మంచిదే కానీ ఆ ప్లానే జరగాలి అని అనుకోకండి.ఏది జరిగితే అది మంచిది, తొలగించకండి, ప్లాన్ ఇవ్వండి కానీ బాలక్‌గా కూడా అవ్వండి, యజమానిగా కూడా అవ్వండి. ప్లాన్ తయారుచేసే సమయంలో యజమాని మరియు ఫైనల్ అయ్యే సమయంలో పిల్లవానిగా అవ్వాలి. బాలక్ మరియు యజమానిగా అవ్వటం వస్తుందా లేదా కేవలం యజమానిగా అవ్వటమే వస్తుందా? ఎందుకంటే అందరు తెలివైనవారిగా అయిపోయారు కదా! యజమానిగా తొందరగా అవుతున్నారు. ఇప్పుడు అర్థమైందా, క్రొత్త సంవత్సరంలో ఏమి చేయాలి? సేవ కూడా చేయాలి మరియు సేవ కంటే ముందు స్వయం పరివర్తకులుగా అవ్వాలి. రెండూ కావాలి కదా!

క్రొత్త సంవత్సరం జరుపుకున్నారు. జరుపుకోవటం అంటే తయారవ్వటం మరియు తయారుచేయటం. ఇదే జరుపుకోవటం కదా లేదా కేవలం నాట్యం చేయటమే జరుపుకోవటమా! అది కూడా చేయండి, నాట్యం చేయటం కూడా బాప్‌దాదాకి ఇష్టం అనిపిస్తుంది. కానీ మనస్సుతో నాట్యం చేయండి. బాప్‌దాదా పాటలన్నీ వింటారు మరియు నాట్యం కూడా చూస్తారు.ఏ ప్రోగ్రామ్ మిస్ చేయటంలేదు. ఎందుకు? చూడండి, మీరు ఏదైనా ప్రోగ్రామ్ చేసేటప్పుడు మొదటి పాటలో బాబాని జ్ఞాపకం చేస్తారు కదా?బాబాని జ్ఞాపకం చేస్తే బాబా రావలసే ఉంటుంది మరియు చూడవలసే ఉంటుంది. ప్రోగ్రామ్ పెడితే బాప్‌దాదాకి కూడా ఇష్టం అనిపిస్తుంది మంచిది.

**నలువైపుల ఉన్న నవయుగ రాజ్యాధికారి శ్రేష్ఠాత్మలకు, సదా స్వ పరివర్తన మరియు విశ్వపరివర్తనకు నిమిత్తమైన విశేషాత్మలకు, సదా పురుషార్థంలో నవీనత, శ్రేష్ఠత తీసుకువచ్చే సర్వస్నేహి ఆత్మలకు, సదా బాబా యొక్క పేరుని ప్రత్యక్షం చేసే సుపుత్రులకు, సదా నాది మరియు నేను యొక్క యదార్థభావం మరియు అర్థంలోకి తీసుకువచ్చే సహజయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter